

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

శనివారం 13-12-2025 పేజీలు : 21




# వైజాగ్ గుప్పెట్లో ఎకనామిక్ హబ్

- సాగర్ తీరం పొంతూ రూపంగా సాఫ్ట్ టెక్నాలజీ
- ఏఐ,డేటా సెంటర్లతో ఐటీ డెస్టినేషన్ నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా విశాఖ
- కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ తో 25 వేల మందికి ఉద్యోగాలు
- అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం
- రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ క్యాంపస్ పూర్తి
- శంఖుస్థాపనలతో బిజీబిజీగా మంత్రి లోకేష్
- భవిష్యత్తులో విశాఖ క్యాంపస్ లో లక్ష మంది ఉద్యోగులు పనిచేసే అవకాశం

⇨ కాగ్నిజెంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు






2వ పేజీలో



3వ పేజీలో

## ఘాట్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## కదలరు..వదలరు!

2 లో



- ⇨ ఏళ్ల తరబడి నగరంలోనే తిష్ట..
- ⇨ కమిషనరేట్ పరిధిలో పాతుకుపోయిన ఎస్సై లు
- ⇨ బదిలీలను అడ్డుకుంటున్న ఏసీపీ,సీఐ లు!!దానికి తోడు రాజకీయ జోక్యం..!
- ⇨ 5 ఏళ్ళు కానిస్టేబుల్ డివో మాదిరిగా స్టేషన్లో ఎస్సైలు
- ⇨ కొత్త గా వచ్చే ఎస్సై లతో తోనే మళ్ళీ మార్పు

## యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియాతో ఏయూ ఎంఓయూ



3వ పేజీలో

## సోలార్ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలి

- చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్



ఫీడర్ లెవెల్ సోలారైజేషన్ కార్యక్రమం ప్రారంభానికి ఈ నెలాఖరులోగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాలు సిద్ధం కావాలని చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ అధికారులకు ఆదేశాలు

(వార్త 3వ పేజీలో )

# వైజాగ్ గుప్పెట్లో ఎకనామిక్ హబ్..

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

ఏఐ, డేటా సెంటర్లతో విశాఖ ఐటీ డెస్టినేషన్ గా నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా తయారవుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు.విశాఖ లోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల విశాఖ ఐటీ కేంద్రంగా అవతరిస్తోందని పేర్కొన్నారు. హౌస్ కంపెనీగా ఉన్న కాగ్నిజెంట్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తోందని, చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు, కలకత్తా, పూణేలో కాగ్నిజెంట్ సంస్థ కార్యకలాపాలు ఉన్నాయని, నేడు విశాఖకూ కాగ్నిజెంట్ అడుగుపెట్టిందన్నారు. హ్యాపెనింగ్ సిటీ విశాఖకు రావాలని కాగ్నిజెంట్ ను ఆహ్వానించామని చెప్పారు.25 వేల మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణాన్ని చేపట్టనున్నారని తెలిపారు. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుందన్నారు. 2026 నాటికి మొదటి దశ నిర్మాణాన్ని కాగ్నిజెంట్ పూర్తి చేసుకోనుందని వెల్లడించారు. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కాగ్నిజెంట్ కార్యకాలపాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించిందన్నారు. త్వరలో 25 వేల మందితో పనిచేసే కేంద్రంగా కాగ్నిజెంట్ త్వరలోనే తయారు కావాలన్నారు. 34 బిలియన్ డాలర్ల పెట్టుబడితో కాగ్నిజెంట్ కార్యకలాపాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. కాగ్నిజెంట్ లో 85 శాతం మంది భారతీయులేనని చెప్పారు. ఆ సంస్థ సీఈఓ కూడా భారతీయుడే కావటం విశేషం అన్నారు. భవిష్యత్తులో విశాఖ క్యాంపస్ లో లక్ష మంది ఉద్యోగులతో పని చేయాలన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఫాస్టెస్ట్ గ్రోయింగ్ కంపెనీగా కాగ్నిజెంట్ ఎదుగుతోందన్నారు. గతంలో హైదరాబాద్ లో నాటి టీడీపీ ప్రభుత్వం రూపొందించిన ఎకో సిస్టంతో ఐటీ నిపుణులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారన్నారు. 3 దశాబ్దాల క్రితం చేసిన విజన్ తోనే దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారని వెల్లడించారు.

### కాగ్నిజెంట్ తోపాటు 8 సంస్థలకు భూమి పూజ..

కాగ్నిజెంట్ తోపాటు 8 సంస్థలకు ఇవాళ భూమి పూజ చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.గూగుల్ కూడా త్వరలోనే డేటా సెంటర్ ను ఏర్పాటు చేయబోతోందన్నారు. ఇప్పటికే విశాఖలో 150 టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో నైపుణ్యం సాధించిన యువత ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడ్డారన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 20 శాతం జీవన వ్యయం కూడా తక్కువని వెల్లడించారు. ప్రపంచంలోనే బెస్ట్ అండ్ మోస్ట్ లివబుల్ సిటీగా విశాఖను తీర్చిదిద్దుతామని అన్నారు. దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షిత నగరం కూడా విశాఖే అని చెప్పారు. 2032కి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ ఎకనామిక్ రీజియన్ తయారవుతుందన్నారు. ఎకరా భూమి 99 పైసలకే ఐటీ కంపెనీలకు ఇవ్వటం ఓ గేమ్ ఛేంజర్ అని స్పష్టం చేసారు.ఇటీవలే భాగస్వామ్య సదస్సులో 613 ఎంఓయూల ద్వారా రూ. 13.50 లక్షల కోట్ల పెట్టుబడులువచ్చాయన్నారు. అలాగే ఎస్ఐపీబీల ద్వారా మరో రూ.8.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆమోదించామని తెలిపారు.నేషనల్ క్యాంటం మిషన్ ను అందిపుచ్చుకుని ఏపీలోని అమరావతిలో క్యాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.కాగ్నిజెంట్ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని కూడా విశాఖలో పెట్టాలని కోరుతున్నానని వెల్లడించారు. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ జోన్లు ప్రపంచస్థాయి ఉత్పత్తులు తయారు చేస్తున్నాయన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలను ఇచ్చేందుకు ఎస్క్రో ఖాతాను పెడుతున్నామన్నారు. ఈ తరహాలో ఆలోచించే ప్రభుత్వాలు ఉండవన్నారు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ లకు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నామని చెప్పారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులను కూడా రూపొందిస్తున్నామన్నారు. 15 శాతం వృద్ధి రేటు సాధించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

### అంతర్జాతీయ స్థాయి దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో అడుగుపెట్టటం చారిత్రాత్మక మైలురాయి

### -మంత్రి నారా లోకేష్

అంతర్జాతీయ స్థాయి దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో అడుగుపెట్టటం చారిత్రాత్మక మైలురాయి అని మంత్రి నారా లోకేష్ అభివర్ణించారు.ప్రముఖ అంతర్జాతీయ ఐటీ సంస్థ కాగ్నిజెంట్, రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ తో పాటు విశాఖపట్నంలో మరో 7 ఐటీ సంస్థల క్యాంపస్ ల నిర్మాణాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భూమి పూజతో పాటు శిలాఫలకాలను ఆవిష్కరించారు. మధురవాడలో టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ కాపులుప్పాడలో ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు లోకేష్ శంకుస్థాపనతో పాటు శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విజన్ వాస్తవ రూపం దాలిస్తే కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు మారతాయన్నారు.2025 లో దావోస్ కలిసి కాగ్నిజెంట్ ను విశాఖకు ఆహ్వానించామని చెప్పారు. ఇప్పుడు మళ్లీ దావోస్ కు వెళ్లకముందే ఆ సంస్థ ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించిందన్నారు. నూతన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిందన్నారు.ప్రోత్సాహకంగా ఎకరా భూమిని 99 పైసలకు ఇస్తామని వారికి హామీ ఇచ్చామని, ఆ మేరకే వారికి భూమి ఇవ్వడం జరిగిందన్నారు.సీఎం చంద్రబాబుకు 11 నెలలు అంటే సుదీర్ఘ కాలం, ఆయనకు రియల్ టైమ్ లో నిర్ణయాలు జరగాలని ఆశిస్తారన్నారు.ఆయన కేబినెట్ లో మంత్రులందరం స్వేచ్ఛగా రాష్ట్ర అభివృద్ధికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.విశాఖ ఐటీ, జీసీసీ కేంద్రంగా మారుతుందన్నారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ కూడా ఈ ప్రాంత అభివృద్ధిని మారుస్తుందన్నారు.5 లక్షల ఐటీ ఉద్యోగాలు ఈ ప్రాంతానికి వచ్చేలా మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ భారత్ ను అభివృద్ధి బాటలో నడుపుతుంటే ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు పురోగతి బాట పట్టిస్తున్నారని కొనియాడారు.వారిరువురూ 25 ఏళ్ల వయస్సున్న యువకుల్లా దేశ, రాష్ట్రాభివృద్ధికి పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు ఘంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి,కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్, ఐటీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కదలరు - వదలరు..!!

- **త్వరలో నగరానికి 34 మంది ఎస్సై లకు పోస్టింగ్లు గ్రీన్ సిగ్నేల్..!**
- **ప్రస్తుతం పని చేస్తున్న రేంజ్ కు ఇవ్వాలని పలువురు వినతి**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఆయా పోలీస్ స్టేషన్లో ఎస్సైలు ఏళ్ల తరబడి పాతుకుపోయి ఉన్నారు.సుమారు వీరు ఆయా పోలీస్ స్టేషన్లో పనిచేసే కాలం రెండు సంవత్సరాల అయినప్పటికీ కూడా ఐదు సంవత్సరాల వరకు అక్కడే తిష్ట వేసుకుని కూర్చుంటున్నారు. తాము కుర్చీల కదలకుండా అక్కడే ఉండడానికి ఏసీపీ, సీఐ ల సైతం బదిలీ కాకుండా కాపాడుతునట్లు నేడు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దీనికి తోడు రాజకీయ నేతలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ బదిలీ కాకుండా చూసుకుంటున్నారనే బహిరంగంగా ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత నగరంలో ఫోర్త్ టౌన్,ఆరిలోవ,స్పెషల్ వింగ్స్, కొన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ఐలు ఏళ్ల తరబడి నగరంలోనే పాతుకుపోయి ఉన్నారు. పోలీస్ స్టేషన్లో వీరు ఎక్కువ కాలం పని చేయడం వల్ల లంచాలకు అలవాటు పడిఅడ్డదారులు తొక్కుతూ అడ్డగోలుగా సంపాదిస్తున్నట్లు ఇటీవల సీపీ బదిలీలు వేటు లోనే తేటతెల్లమైంది.ప్రస్తుతం నగరంలో అవినీతి అధికారులు అనే ముద్ర వేసుకుంటున్నారు!! నిజాయితీగా పని చేసే పోలీసు అధికారులు ఇటువంటి లంచగొండి పోలీసు అధికారుల వల్ల బలవుతున్నారు. కాసులకు అలవాటు పడ్డ అధికారులు ఉన్న చోటు నుంచి కదిలేందుకు అయిష్టత చూపుతున్నారు. రెండు చేతులా సంపాదించే అవకాశం ఉన్న చోటును వదిలే ప్రసక్తి లేదని మొండికేస్తున్నారు. తమకు గల రాజకీయ పలుకుబడితో ఉన్న చోటు నుంచి బదిలీ కాకుండా చూసుకుంటున్నారు. నాలుగు రాళ్లు వెనుకేసుకునేందు అలవాటు పడ్డ పోలీస్ అధికారులు పెద్ద ఎత్తున అవినీతి,అక్రమాలకు పాల్పడుతూ పోలీస్ శాఖకు చెడ్డ పేరును తీసుకు వస్తున్నారు.ఒకే స్టేషన్ లో ఏళ్ల తరబడి ఎస్సై లు ఉండటంతో అక్కడ అవినీతి కూడా అదే స్థాయిలో పీటమేసి కూర్చుంది.కొన్ని స్టేషన్లో సీఐ లు డమ్మీ కావడంతో ఎస్సై లే షాడో సీఐ లుగా అవతారం ఎత్తిన స్టేషన్లు లేకపోలేదు. ఇప్పటికే అలాంటి పోలీస్ స్టేషన్ల పై,పోలీస్ అధికారుల పై మీడియా లో వరుస కథనాలు వచ్చాయి. దీనికి తోడు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి.వీరి వల్ల నిజాయితీగా పని చేసే అధికారులు మాత్రం బలవుతున్నారు.

### గుర్తింపు నోచుకోని నిజాయితీగల అధికారులు..

పోలీస్ శాఖలో కష్టేజ్ పనిచేస్తున్న నిజాయితీపరులను పోలీసు అధికారులకు గుర్తింపు లేదనే చెప్పాలి.కొందరు పోలీసు అధికారులు సిపి ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు మంచి పేరును తీసుకువస్తుంటే మరోపక్క అడ్డదారిలో వెళ్తున్న కొందరు ఎస్సైలు కారణంగా నిజాయితీ పరులైన అధికారులకు చెడ్డ పేరు వస్తుంది.వీరు రాజకీయ కుట్రలో ఇరుక్కుని తక్కువ కాల వ్యవదిలో బదిలీల పాలవుతున్నారు.అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పని చేయని అధికారులకు బహుమతిగా బదిలీని అందజేస్తున్నారు.తాము చెప్పినట్లు వినే వారిని ఏరి కోరి మరి తమ ప్రాంతంలో పోస్టింగ్ వేయించుకుంటున్నారు.ఇక ఈ బదిలీల వ్యవహారం మంత్రుల వరకు వెళ్లడం చెప్పుకోదగ్గ విషయం.స్థానిక ఎమ్మెల్యేలు కూడా ఈ విషయంలో తల దూరుస్తున్నారు.

### అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సైలు..

ఆయా స్టేషన్ల లో తిష్ట వేసుకూర్చున్న ఎస్ఐల పైనే పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.ఇలాంటి ఆరోపణలు మెడకు చుట్టుకున్న అధికారుల పై పోలీస్ శాఖ మెతక వైఖరిని అవలబిస్తూ వారిని కాపాడే ప్రయత్నం చేస్తోందనే విమర్శలు వస్తున్నాయి.పోలీస్ శాఖ తీరును నిరసిస్తూ ప్రజలు,విపక్ష నేతలు, ప్రజా సంఘాలు ప్రతినిధులు పోరాటం చేస్తున్నారు.అటు ప్రజా క్షేత్రం తో పాటు కోర్టు ద్వారా కూడా పోలీస్ ల తీరు పై పోరాటం కొనసాగిస్తున్నారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు ఎస్సైల పై అంత ప్రేమ ను ఎందుకు ఒలకబోస్తున్నారన్నది ప్రధాన చర్చగా మారింది. పోలీస్ కమిషనర్ ఈ విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వారి చెప్పినట్లే చేస్తున్నారని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు.అవినీతి,అక్రమాలకు పాల్పడే అధికారుల పై చర్యలు ఉండవని అంటున్నారు. ఆరోపణలు వచ్చిన అస్సలు పట్టించుకోరనే విమర్శలు వస్తున్నాయి. విశాఖలోని మొత్తం పోలీస్ శాఖలో సంపూర్ణ ప్రక్షాళన చేయాలిసిందేనని ప్రతిపక్ష పార్టీ నేతలు,ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.పోలీస్ బదిలీల్లో రాజకీయ జోక్యం తగదని చెబుతున్నారు.ఎస్సైలకు కూడా స్దాన చలనం కలిగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రస్తుతం పని చేస్తున్న ఎస్సైలను రేంజ్ కు పంపించాలి..

కొత్త వారికి పోస్టింగ్ ఇచ్చి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సైలకు రేంజ్ కి ఇస్తే వీరి ఆగడాలకు చెక్ పడుతుందని పలువురు అంటున్నారు.కొత్త గా 34 మంది ఎస్సై లు నగరంలోకి రాక తో పరిస్థితులు మారే అవకాశం ఉందని తెలుస్తుంది.వీరి పోస్టింగ్లు ఇచ్చేందుకు ఇప్పటికే పోలీసు కమిషనర్ గ్రీన్ సిగ్నేల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే ఏళ్ల తరబడి కూర్చున్న ఎస్సై లను రేంజ్ కి ఇస్తే అవినీతి తగ్గుతుందని ప్రతిపక్ష పార్టీ నేతలు,మహిళ,ప్రజా సంఘాలు, చెబుతున్నారు. కానిస్టేబుల్ కి 5 ఏళ్ళు వరకు పోస్టింగ్ ఇస్తారని,ఎస్సై కి వారి పనిబట్టి 2 ఏళ్ల వరకు ఉంటుందని,కానీ నగరంలో కానిస్టేబుల్ పోస్టింగ్ లా ఎస్సై లు కూడా 5 ఏళ్లు పూర్తి చేసేస్తున్నారని విమర్శిస్తున్నారు.ఇలా నగరంలో అనేకమంది నగరంలోనే ఉండిపోయారని విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఇప్పటికైనా పోలీసు కమిషనర్ వీరిపై సరైన దృష్టి సారించి.. ఇటువంటి అధికారులకు స్థానం చలనం కల్పించాలని కోరుతున్నారు.

# యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియాతో ఏయూ ఎంఓయూ

**– ఏయూ విద్యార్థులకు లేటరల్ ఎంట్రీలో యూ.డబ్ల్యు.ఏ లో ప్రవేశానికి అవకాశం – సంయుక్తంగా కలసి పనిచేసే అంశాలపై ఆసక్తి వ్యక్తీకరణ**

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా (యూ.డబ్ల్యు.ఏ)తో ఆంధ్రవిశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం(ఎంఓయూ) చేసుకుంది. శుక్రవారం సాయంత్రం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రాన్ ఆచార్య కె. రాంబాబు, యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా వైస్ చాన్సలర్ ఆమిత్ చెక్మలు సంతకాలు చేసి, ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా– ఏయూ కెరియర్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ ఇనీషియేటివ్ను ఆయన ప్రారంభించారు. గతంలో ఏయూలో యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా (యూ.డబ్ల్యు.ఏ) చేసుకున్న ఎంఓయూను కార్యరూపంలో చూపడంతో పాటు మరిన్ని రంగాలలో కలసి పనిచేసే విధంగా నూతన ఎంఓయూ చేసుకున్నారు. దీనిలో భాగంగా ఈ నూతన ఒప్పందం ఒక నిర్మాణాత్మక విద్యా మార్గాన్ని ఏర్పాటు చేస్తుంది. ఏయూలో రెండు సంవత్సరాలు బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (బిటెక్) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్) పూర్తి చేసిన అర్హతగల విద్యార్థులు వెస్టర్న్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయంలో (యూ.డబ్ల్యు.ఏ) బ్యాచిలర్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటర్ సైన్స్ (ఆనర్స్) యొక్క మూడవ సంవత్సరానికి నేరుగా లాటరల్ ఎంట్రీలో ప్రవేశం కల్పిస్తుంది. వెస్టర్న్ ఆస్ట్రేలియాలో 2 సంవత్సరాల విద్యను పూర్తిచేసిన అనంతరం గ్రాడ్యుయేషన్ పూర్తవుతుంది. ఈ ఒప్పందంరెండు విశ్వవిద్యాలయాలు మరియు భారతదేశం–ఆస్ట్రేలియా మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుంది. కార్యక్రమంలో భాగంగా ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియాకు చెందిన నోబెల్ బహుమతులు సాధించిన ఆచార్యులు, శాస్త్రవేత్తలను ఏయూకు ఆహ్వానిస్తామన్నారు. గ్రామీణ యువతను చైతన్యం చేస్తూ ఉన్నత విద్య దిశగా నడిపించే కార్యక్రమాలను నిర్వహిస్తున్న విధానం వివరించారు. డేటా సైన్స్ రంగంలో కలసి పనిచేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. రెండు సంస్థలకు పరస్పరం ఆసక్తి కలిగిన రంగాలలో కలసి పనిచేస్తామన్నారు. ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్సేంజ్, కెపాసిటీ బిల్డింగ్, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్థాపన తదితర అంశాలపై కలసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తంచేశారు. గతంలో చేసుకున్న ఎంఓయూను పూర్తిస్థాయిలో కార్యరూపంలో చూపుతామన్నారు. యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా వైస్ చాన్సలర్ ఆచార్య అమిత్ చక్మ మాట్లాడుతూ భారత్లో తమ వర్సిటీకి చెందిన రెండు శాఖలను ముంబాయి, చెన్నయిలో ప్రారంభిస్తున్నామన్నారు. వీటిని నాణ్యత, ప్రతిభ ఆధారంగా నిర్వహిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్– వెస్టర్న్ ఆస్ట్రేలియాల మధ్య మంచి బలమైన సంబంధాలు ఉన్నాయన్నారు. ఏయూలో పెద్దసంఖ్యలో ఉన్న విదేశీ విద్యార్థులు తనకు అమితమైన సంతోషాన్ని అందించారన్నారు. ఇది ఏయూకు ఉన్న బలమైన సంపదగా చెప్పవచ్చునన్నారు. సంయుక్తంగా ఏయూతో కోర్సులను నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అదే విధంగా ఏయూ ఆచార్యులను సైతం తాము స్వాగతిస్తామని, తమ విశ్వవిద్యాలయం విద్యార్థులను సైతం ఇండియాకు పంపుతామన్నారు. ఏయూతో తాము మరింత బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తామన్నారు. ఏయూ వీసీని తమ విశ్వవిద్యాలయాన్ని సందర్శించాలని ఆహ్వానించామని, దానికి సానుకూలంగా స్పందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, సిపిడిఈ డీన్ ఆచార్య వజీర్ మహ్మద్, అవుట్రేచ్ డీన్ ఆచార్య డి. లలిత భాస్కరి, యూ.డబ్ల్యు. ఏ ప్రో వైస్ఛాన్సలర్ (గ్లోబల్ ఎంగేజ్ మెంట్) జెన్నిఫర్ హెూవెల్, నషీద్ చౌదురి, ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్రాజెక్టులను వేగవంతం చేసి పూర్తి చేయాలి

**– చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్**



**విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఫీడర్ లెవెల్ సోలారైజేషన్ కార్యక్రమం ప్రారంభానికి ఈ నెలాఖరులోగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాలు సిద్ధం కావాలని చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఒకేసారి వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆయన శుక్రవారం విశాఖపట్నం సందర్శించారు. సీఓఈఈటి, విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం, ఫీడర్ లెవెల్ సోలారైజేషన్, ఎస్సీ, ఎస్టీ రూఫ్ టాప్ సోలార్, 'పీఎం ఈ డ్రైవ్' పథకం సహా అన్ని ఎం ఎన్ ఆర్ ఈ ప్రాజెక్టులు, ఆర్ డి ఎస్ ఎస్, వివిధ పథకాలపై ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, నెడ్ క్యాప్ ఎండి ఎం.కమలాకరబాబు, కలెక్టర్లు, ఈపీడీసీఎల్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగాచీఫ్ సెక్రటరీ విజయానంద్ మాట్లాడుతూ 'ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలనీ ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 2 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా వినియోగదారుల నుంచి సమ్మతి తీసుకున్న వారి ఇళ్లపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 400 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు. పీఎం కుసుమ్ పథకం కింద ఫీడర్ సోలరైజేషన్ లో సంస్థ పరిధిలోని 8 జిల్లాల్లో 220 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్లకు భూసేకరణను వేగవంతం చేయాలనీ పీఎం ఈ డ్రైవ్' పథకం కింద వెహికల్ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను త్వరితగతిన చేపట్టాలనీ ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్డిఎస్ఎస్) కింద జరుగుతున్న భూగర్భ విద్యుత్ కేబుల్, కవర్డ్ కండక్టర్, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర వినియోగదారులకు 24/7 త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా కోసం వ్యవసాయ ఫీడర్ల విభజన పనులను సకాలంలో పూర్తి చేయాలి' అని అధికారులను ఆదేశించారు. సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ సంస్థ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ పీఎం సూర్యఘర్ కింద ఇప్పటివరకు 35,676 గృహాలకు 114 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, నెలకు 10 మెగావాట్ల చొప్పున జరుగుతున్న ఇన్‌స్టాలేషన్లను రోజుకు 1 మెగావాట్ సామర్థ్యానికి పెంచే చర్యలు చేపట్టామని వివరించారు. సమావేశంలో అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్లు విజయ కె, ఎస్. రామసుందర రెడ్డి, స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎన్. ప్రభాకర రెడ్డి, ఈపిడిసిఎల్ డైరెక్టర్లు టి.వి. సూర్యప్రకాష్, టి. వనజ, ఎస్. హరిబాబు, సీజీఎంలు ఎల్. దైవప్రసాద్, వి. విజయలలిత, బి. అశోక్ కుమార్, పి. శ్రీనివాస్, ఎస్ఈ లు, ఈఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదో వార్డులో ఎండాడ చెరువు వద్ద
# డంపింగ్ యార్డ్ లాగా ఉన్నపారిశుద్ధ్యం



**సాగర్‌నగర్, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రతిరోజు నిత్యం రద్దీగా ఉండే ఎండా నుంచి గీతం కి వెళ్లే మార్గం మధ్యన పారిశుద్ధ్యం లోపించింది. 8వ వార్డు పరిధిలో ఎండ రోడ్లో నిచ్చు రద్దీగా ఉండే మార్గం మరియు చెరువు వద్ద స్థానికులు వాకింగ్ ట్రాక్ పక్కన బహిరంగంగా చెత్తాచెదాలతో పందులతో దుర్వాసన వెలుతురుతున్నాయి.పారిశుధ్యం ఎనిమిదో వార్డులో ఎప్పటికప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా కమిషనర్ చెపుతున్న ఇక్కడ మాత్రం పారిశుధ్యం లోపించింది స్థానికులు ద్విచక్ర వాహనదారులు ఈ దుర్వాసనను రావడం వలన అంటువ్యాధులు ప్రబలు తాయి అని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనాఎనిమిదో వార్డులో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని కమిషనర్ దృష్టి పెట్టాలని స్థానికులు చెబుతున్నారు

# ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన మేయర్



**విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం విశాఖపట్నం లో పలు కార్యక్రమాల నిమిత్తం విశాఖ విచ్చేసిన సందర్భంగా నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## సిఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన
# వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** నగర పర్యటన లో భాగంగా విశాఖ కి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం మధురవాడ ఐటీ హిల్స్ లో జరిగిన ఐటీ సంస్థల ప్రారంభోత్సవం లో పాల్గొన్న చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసారు. అలానే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని కూడా మర్యాదపూర్వకంగా కలిసారు.

# ఘాట్ రోడ్డులో ఘోర ప్రమాదం..!!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

అల్లూరి జిల్లాలో ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో దూసుకుపోయింది. చింతూరు..మారేడుమిల్లి ఘాట్ రహదారిలోని రాజుగారిమెట్ట ప్రాంతంలో ఒక ప్రైవేటు బస్సు హఠాత్తుగా అదుపు తప్పి లోయలోకి వెళ్లిపోవడం తో పెను ప్రమాదం కు దారితీసింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు సహా 38 మంది యాత్రికులు ప్రయాణిస్తున్నారు. ఈ ఘటనలో 10మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే చింతూరు పోలీసులు అక్కడికి చేరుకుని రక్షణ కార్యక్రమాలు ప్రారంభించారు. భద్రాచలం దర్శనం ముగించుకుని అన్నవరం వెళ్లే దారిలో ఈ విషాదం సంభవించినట్లు తెలిసింది. హుటాహుటిన ఏరియా ఆస్పత్రికి తరలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించారు. ఒకేసారి 10 మంది మృతి చెందడంతో విహార యాత్ర కు వచ్చిన యాత్రికుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి...**

అల్లూరి జిల్లాలో జరిగిన ఈ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లోయలో పడిన బస్సు కారణంగా యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించినట్టు అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే ఉన్నతాధికారులు ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. బాధితులకు అన్ని శాఖలు సమన్వయంతో ఉత్తమ చికిత్స అందించాలనీ ముఖ్యమంత్రి అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు.

**బాధితుల ను పరామర్శించిన హెూంమంత్రి అనిత**

అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మొదటి గా ఘటన వివరాలను పోలీసు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. విశాఖ నుండి నేరుగా చింతూరు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని ప్రమాదంలో గాయాలు పాలైన బాధితులను ఆమె పరామర్శించారు. మృతుల కుటుంబా లకు మా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన ఎక్స్ గ్రేషన్ 7 లక్షలు అందిస్తామని చెప్పారు.




## వెలగ వలస సచివాలయాన్ని సందర్శించిన ప్రత్యేకాధికారి



**తెర్లాం, డిసెంబరు 12 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని వెలగ వలస సచివాలయాన్ని మండల ప్రత్యేకాధికారి ఏ.రామారావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పనితీరు రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. సచివాలయానికి దరకాస్తుదా రుడు పనులు నిమిత్తం వచ్చినపుడు గౌరపూర్వకంగా మాట్లాడాలన్నారు. సమయ పాలన పాటించాలని విధినిర్వహణలో ఏ మాత్రం తప్పిదాలు జరిగిన క్షమించేది లేదని ఆయన హెచ్చరించారు. అలాగే తహశీల్దార్ జి.హేమంత్ కుమార్ ఉద్యోగులకు విధివిధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సచివాలయం ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# నగర పాలక సంస్థ వార్షిక బడ్జెట్ రూ.158.27




**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 12: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి 158.27 కోట్ల రూపాయలతో వార్షిక బడ్జెట్‌ను రూపొందించారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి తెలియజేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆ బడ్జెట్ ప్రతిపాదిత అంశాలకు స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు.

ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగరపాలక సంస్థగా రూపాంతరం చెందిన తర్వాత 5వ సారి 158.27 కోట్ల రూపాయలతో వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించామన్నారు. ఈ బడ్జెట్లో 69.77 కోట్ల రూపాయలతో నగర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని చెప్పారు. 7.50కోట్ల రూపాయల సాధారణ నిధులతో కొత్త రోడ్లు, 2.50 కోట్ల రూపాయల బిపిఎస్ నిధులతో వివిధ అభివృద్ధి పనులు, 12.00 కోట్ల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు, కోటి రూపాయలతో సచివాలయాల పక్కా భవనాల నిర్మాణం, 4 కోట్ల రూపాయలతో మురుగు కాలువలు, కల్వర్టు నిర్మాణాలు, కల్వర్టుల నిర్మాణానికి, 2.77 కోట్ల రూపాయలతో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను పొందుపర్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం 4.35 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు బడ్జెట్‌లో పొందుపర్చామని చెప్పారు. ఈ సమావేశంలో కమిషనర్ పల్లి నల్లనయ్య,స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌వివి రాజేశ్వరరావు, సుంకర నారాయణస్వామి, జి.వి.రంగారావు, రేగాన రూపాదేవి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత లివర్ పరీక్షలకు విశేష స్పందన

### - రోటరీ మరియు ఎన్ఆర్ఐ యాజమాన్యం



**బొబ్బిలి, డిసెంబర్12, మేజర్ న్యూస్ :** రోటరీ మరియు ఎన్ఆర్ఐ యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించిన ఉచిత లివర్ పనితీరు పరీక్షలకు విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని బొబ్బిలి మండల అభివృద్ధి అధికారి రవికుమార్, డాక్టర్ అభినయ్ ప్రారంభించారు. రోటరీ జిల్లా చైర్మన్ జెసి రాజు మాట్లాడుతూ పేదప్రజలకు ఖరీదైన వైద్య పరీక్షలు ఉచితంగా అందించేలా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. రోటరీ ఆధ్వర్యంలో కాన్సర్, కిడ్నీ, లంగ్స్, బోన్ డెన్సిటీ, గుండె సంబంధిత పరీక్షలు ఉచితంగా నిర్వహించామన్నారు. ఎన్అర్ఐ సిఈఓ సింధ్రీ శ్రీనివాసన్ మాట్లాడుతూ గతంలో 100 మందికిపైగా ఈ పరీక్షను ఉచితంగా నిర్వహించామని ఇప్పుడు 126 మందికి నిర్వహించామన్నారు. లివర్ సమస్యలు ఉన్న వారికి ప్రముఖ వైద్యులు జనరల్ మెడిసిన్ డాక్టర్ అభినయ్ నాయుడు చికిత్స, సూచనలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీహరి, అల్లాడి భాస్కరరావు, రామకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

## ఆకులకట్ట సహకార ఎన్నికల్లో టిడిపి ఏకగ్రీవ విజయం



**బాడంగి, డిసెంబర్12, మేజర్ న్యూస్ :** బాడంగి మండలం ఆకుల కట్ట గ్రామ కో-ఆపరేటివ్ సహకార ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మరొక్క సారి ఆధిపత్యాన్ని చాటుకుంది. అధ్యక్ష పదవికి గండేటి సన్యాసి, ఉపాధ్యక్ష పదవికి జామి రాములు, అలాగే 12 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉయ్యాల సత్యన్నారాయణ, మాజీ సర్పంచ్ రాయిపల్లి సింహాచలం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికలను జయప్రదం చేశారు.నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల కట్టుబడి పని చేస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.

# గ్రామీణాభివృద్ధికి పెద్దపీట




### - రామచంద్రపేటలో వాటర్ ప్లాంట్ ప్రారంభం
### - పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి

**భోగాపురం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** గ్రామీణ అభివృద్ధికి పెద్ద పీట వేసేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. శుక్రవారం భోగాపురం మండలం రామచంద్రపేట గ్రామంలో జనసేన గ్రామ యువ నాయకుడు నొడగల రాము ఆధ్వర్యంలో జీఎంఆర్ ఎల్&టి ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభిస్తూ ఆమె మాట్లాడారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, నాణ్యమైన తాగునీరు అందించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇప్పటికే రూ.30 లక్షల నిధులతో రామచంద్రపేట నుండి కొండరాజుపాలెం బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయిందని, గ్రామంలో పారిశుధ్య సమస్యను పరిష్కరించేందుకు, నూతన డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, గ్రామ యువ నాయకుడు నొడగల రాము, మట్ట అయ్యప్పరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి పల్లంట్ల జగదీష్, తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రకు సముచిత స్థానం : టీడీపీ




**చీపురుపల్లి డిసెంబర్ 12 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్రకు సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశ్యంతో విశాఖను ఆర్థిక రాజధానిగా గుర్తించి పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పీఏసీఎస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా రూ.లక్షల కోట్లతో పరిశ్రమలను ఏర్పాటు చేసి లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శంకుస్థాపనలు చేయడంతో ఉత్తరాంధ్రకు తగిన ప్రాధాన్యత కల్పించారన్నారు. విశాఖ కేంద్రంగా నెలకొల్పుతున్న పరిశ్రమల కారణంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పెట్టుబడుదారులు రాష్ట్రానికి రావడానికి భయపడ్డారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాగా త్వరలో జరగ నున్న జిల్లా సహకార సంఘాల ఎన్నికల్లో 15 పీఏసీఎస్ లను టీడీపీ కైవసం చేసుకొని సహకార బ్యాంకు ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. ఇప్పటినుండి ఎన్నికలకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని విజయాన్ని సాధించడానికి కృషి చేయాలన్నారు. గ్రామాల వారీగా రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిర్విరామ కృషి జరుపుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు చంద్రబాబు నాయుడు ఆదేశాలతో స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు రైతన్నలకు అండగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాలుగు మండలాల నాయకులు రౌతు కాము నాయుడు, రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, జనసేన నాయకులు వి శ్రీనివాసరావు, సారేపాక సురేష్, పైల బలరాం, కోట్ల మోతిలాల్ నాయుడు, తాడ్డి సన్యాసి నాయుడు, సొసైటీ వైస్ చైర్మన్, బీసీ సెల్ ప్రతినిధి దాసరి శివ ప్రసాద్, వన్నె సన్యాసి నాయుడు, తుమ్మగంటి సూరి నాయుడు పాల్గొన్నారు.

## మారేడుమిల్లి రోడ్డు ప్రమాదం దురదృష్టకరం

### - రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ శంకరావు



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 12: మేజర్ న్యూస్ :** అల్లూరి జిల్లా మారేడుమిల్లి రోడ్డు ప్రమాద ఘటన దురదృష్టకరమని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ డి వి.జి.శంకరరావు అన్నారు. ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. మంచు తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వాహనచోదకులు మితి మీరిన వేగంతో ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నందున ప్రయాణాలలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. క్షతగాత్రులకు స్థానికులు సహకరించడం వల్ల వైద్య సహాయం వీలైనంత త్వరగా అందే అవకాశం కలిగిందన్నారు.

# కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో పాల్గొనండి

**: ధర్మాన కృష్ణదాస్ పిలుపు**

**శ్రీకాకుళం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని టౌన్ హాల్ లో ఈ నెల డిసెంబర్ 15, సోమవారం నాడు 'కోటి సంతకాల ప్రజా ఉద్యమం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఉద్యమంతో పాటు బహిరంగ సభ కూడా ఏర్పాటు చేయబడింది. పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎ బహిరంగ సభ అనంతరం ఎ కోటి సంతకాల ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, శ్రేణులు పాల్గొని ప్రసంగించనున్నారు. సభానంతరం, 'కోటి సంతకాల ప్రత్యేక వాహనాన్ని' జెండా ఊపి కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపించనున్నారు. ప్రతి ఒక్క కుటుంబ సభ్యుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణ దాస్ పిలుపునిచ్చారు. ఈ




కార్యక్రమంలో టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం, రాష్ట్ర పొందర కూరాకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు , రాష్ట్ర ఐ.టి విభాగం కార్యదర్శి కిల్లి అజయ్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సతివాడ రామినాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్ణిక జీవన్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, మండల ఆర్.టి.ఐ అధ్యక్షులు దుల్ల రమణ, బడ్డ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులలో మిల్లర్ల దోపిడీ అరికట్టండి

**- ప్రభుత్వానికి సిపియం నేత సిర్ల ప్రసాద్ డిమాండ్**



**కొత్తూరు, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ధాన్యం కొనుగోలు లో మిల్లర్లు దోపిడీ బారిన పడకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం సిర్ల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం లో అధికారులకు వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా సిర్ల మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన పంట అమ్ముకొందామంటే కూటమి ప్రభుత్వం లో పడరాని పాట్లు పడుతున్న రైతులను ఆదుకొనే వారు కన్పించడం లేదని ఆయన అన్నారు.రైతుల వద్ద నుండి మిల్లర్లు అధికంగా నాలుగు కిలోల వరకు తీసుకొంటున్న దోపిడీ అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.అన్నిరకాల ధాన్యం ధాన్యం కొనుగోలు లో ప్రభుత్వం ప్రకటించిన మద్దత్తు ధర లభించేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిల్ సప్లై అధికారులు మిల్లర్లు దోపిడీ అరికట్టాలని లేనట్లైతే రైతుల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిపియం కార్యకర్తల కు సిర్ల పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మన్మధరావు, సింహాచలం, సోమేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ టౌన్ షిప్ తో పలాస రూపు రేఖలు మారు

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**




**పలాస, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ తో పలాస రూపు రేఖలు మారనున్నాయని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.పలాస సబ్ ట్రెజరీ కార్యాలయం ఆవరణలో ఎం ఐ జి లేఅవుట్-2 లాటరీను శుక్రవారం తీశారు. లేఅవుట్-1 లో రాని లబ్ధిదారులకు లేఅవుట్ 2 లో ఇచ్చిన మాట ప్రకారం జిల్లా జాయింట్ కలెక్టర్ తో సంప్రదింపులు జరిపి అవకాశం కల్పించామని అన్నారు. 240 కేటగిరీ లో 130 మందిని, 150 కేటగిరీ లో నలుగురికి ఎంపిక చేసారు. లబ్ధిదారులకు సమాచారం అందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియకు కావలసిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ. బాబూరావు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వేగులాడ దుర్గారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, కౌన్సిలర్లు గురిటి సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, సుడా పిఓ అమర్నాథ్, ఏపిఓ కృష్ణ, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు మోహన్, వెంకటేష్ తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జనరంజకం హరేకృష్ణ ధర్మ ప్రచారం




**నరసన్నపేట, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఇందిరానగర్ వేదికగా గత రెండు రోజులగా నిర్వహిస్తున్న హరే కృష్ణ ఉత్సవం శుక్రవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయకుమార్ ఆధ్వర్యంలో అరె కృష్ణ సాంగ్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారి వెంట భక్త జన సందోహం స్వామివారి రథయాత్ర ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హరేకృష్ణ నామ ప్రచారం ముమ్మరంగా సాగింది. హరేకృష్ణ ధర్మప్రచారంలో విశ్వాహిందు పరిషత్ సభ్యులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృష్ణరథ ఊరేగింపు కార్యక్రమం లో తమవంతు సహాయ సహకారాలనందిస్తూ ముందుకు సాగారు . పల్లి పేట జంక్షన్ నుండి పెద్ద పేట జంక్షన్ వరకు కొనసాగిన రథం ఊరేగింపు మళ్లీ ఇందిరానగర్ చేరుకుంది. ఈ కార్యక్రమం లో హిందూ ధర్మ ప్రచారకర్తలు టంకాల గౌతమ్, కే ఎల్ ఈ మూర్తి,టంకాల అర్జున్, మార్పు విజయ్ కుమార్, ఇంజినీర్ పొట్నూరు కృష్ణ, రామచంద్ర రావు చింతు పాపా రావు, పొట్నూరు హరిప్రసాద్, భక్తులు కృష్ణ మండలి సభ్యులు హరేకృష్ణ నామ సంకీర్తనలో పాల్గొన్నారు.




# ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటాం

**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**పోలాకి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, ప్రజల కోసం నిరంతరం అందుబాటులోనే ఉంటామని తెలియజేశారు. నియోజవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడమే కాకుండా ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు అందరూ ఐక్యతతో ముందుకు సాగుదాం



**ఆమదాలవలస, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** సమకాలీన సమాజంలో జర్నలిస్టులు ఒక వర్గంగా ప్రత్యేక ముద్రపడి సమిధులు అవుతున్నారని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ఆమదాలవలస జర్నలిస్ట్ సమావేశం ఆమదాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజాపక్షమే అని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన పాత్ర పోషిస్తున్నప్పటికీ, పాత్రికేయులపై కొంతమంది తప్పుడు ప్రచారాన్ని చేపడుతున్నారని అటువంటి తప్పుడు ప్రచారాలను ఈ సందర్భంగా వారు ఖండించారు. నేడు జర్నలిస్టు కొత్త సవాళ్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. వార్తలను సకాలంలో పాఠకులకు చేరవేయడంలో జర్నలిస్టులు పాత్ర మరింత పెరిగిందన్నారు. సమాజంలో ఉన్న సమస్యలు వెలికి తీసే వారందరూ జర్నలిస్టులే అని అభిప్రాయపడ్డారు. ఎన్ని సంవత్సరాలు గడిచిన పాత్రికేయల జీవన విధానంలో మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయులంతా ఐక్యతగా ఉంటూ సమస్యల పరిష్కారానికి నడుము కడదాం అన్నారు. పాత్రికేయిలంటే కొంతమందిలో చులకన భావన ఏర్పడిందని ఇటువంటి భావన తొలగిపోయే విధంగా మీడియా ప్రతినిధులు అందరూ ముందుకు సాగుదాం అన్నారు. పాత్రికేయుల ఆధ్వర్యంలో ఈనెల 21న ఆదివారం సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరుగుతుందని నిర్ణయించారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు జి. ప్రసాదరావు, కె.వి రమణ, శంకర్, టి.అప్పలనాయుడు, వై.శ్రీనివాసరావు, బి.అప్పలనాయుడు, జి.రమణారావు, అన్నెపు రమేష్, అన్నెపు మోహనరావు, ఎల్.దుర్గారావు, పి.వాసుదేవరావు, ఢిల్లీ, జగ్గునాయుడు, మురళి, సనపల చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఏ యూ వాలీబాల్ జట్టు ఎంపిక



**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం మహిళల వాలీబాల్ జట్టును ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్య విభాగం హెడ్ ప్రొఫెసర్ ఏ పల్లవి క్రీడాకారులను అభినందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జిమ్ లో క్రీడాకారులకు ఆచార్య పల్లవి పలు వివరాలు తెలిపారు. వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ సాధించాలని సూచించారు చెన్నై ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో మహిళల వాలీబాల్ పోటీలు ఈ నెల 15 నుంచి 19 వరకు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎల్. బి. కళాశాల పి డి డాక్టర్ లక్ష్మణ్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, గాయత్రి పి డి కిషోర్, క్రీ డాకారులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యలు పరిష్కారం చేయాలని వినతి



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** విశాఖ నగర పర్యటన నిమిత్తం విచ్చేసినటువంటి రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాలలో మత్స్యకారుల సమస్యల మీద ముఖ్యంగా వాడబలిజ కులస్తులకు సరైన న్యాయం చేయాలని వినతి చేసారు. దీనికి ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించాలని వివరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు రాష్ట్ర మత్స్యకార సంఘం నాయకులు చింతకాయల ముత్యాలు గారు, రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలు సుజాత విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మత్స్యకార నాయకులు తిత్తి సాయి బలరాం వాడ బలిజ కులస్తులకు సరైన న్యాయం అందివ్వాలి మంత్రి కొల్లు రవీంద్ర ను సాయి బలరాం వినతి చేసారు.

## విజన్ బిల్డింగ్‌పై శిక్షణా కార్యక్రమం



**ఆనందపురం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** మహిళా సంఘాల సభ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. ఆనందపురం మండల మహిళా సమాఖ్య భవనంలో ఈసీ సభ్యులకు, వోఏ లకు నిర్వహించిన నాలుగు రోజుల తెచ్చిన తరగతులు శుక్రవారంతో ముగించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ నుండి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వైదేహి, స్త్రీని సంస్థ ఏజీఎం శ్రీనుబాబు పాల్గొని, రాబోయే 5 సంవత్సరాల కాలానికి గ్రామ సమాఖ్యలు, మండల సమాఖ్యలు వ్యాపార రంగాల్లో ఎదగడానికి అవసరమైన విజన్ ప్లాన్, వ్యక్తిగత కల, కుటుంబ కల, గ్రామ కల రూపకల్పనపై శిక్షణ తరగతులు నిర్వహించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ సి .సీసీ సభ్యుడు ఆర్. కృష్ణమూర్తి నాయుడు, మండల సిసిలు అప్పలనాయుడు, జానకి, రమణమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనం గా ముగిసిన ఇంటర్ కాలేజియట్ అథ్లెటిక్స్ పోటీలు

### అథ్లెటిక్స్ పోటీలు అల్ రౌండ్ ఛాంపియన్స్ గా పురుషులు, మహిళలు విభాగంలో ప్రగతి కాలేజీ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్







**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్ కాలేజియట్ అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం సాయంత్రం ముగిసాయి. ఈ సందర్భంగా ఏయూ రెక్టార్ ప్రొఫెసర్ పి కింగ్ ముఖ్యఅతిది గా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఆల్ రౌండ్ ఛాంపియన్ గా ప్రగతి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పురుషులు,మహిళల విభాగం లో నిలిచాయి. ఈ సందర్భంగా ఏ యూ రెక్టర్ పీ. కింగ్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడలకు ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తుంద న్నారు అనంతరం విజేతలను అభినందించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయ మోహన్ మాట్లాడుతూ రెండు రోజులు పాటు పోటీలు నిర్వహించామన్నారు. దాదాపు 70 కళాశాలలు నుంచి 700 వందలు కు పైగా క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. మొదటి రోజు వి సి ఆచార్య జిపి రాజశేఖర్ ప్రారంభించారని, రెండవ రోజు రెక్టర్ బహుమతి ప్రధానం చేయడం అభినంద నీయమన్నారు. ఏయూ అథ్లెటిక్స్ ఇంటర్ కాలేజిట్ అల్ రౌండ్ ఛాంపియన్ పురుషులు, మహిళల విభాగం లో ప్రగతి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ద్వితీయ స్థానంలో స్థానంలో పురుషులు విభాగం లో అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళల విభాగంలో ద్వితీయ స్థానం విజయనగరం ఏం ఆర్ కాలేజ్ నిలిచింది. ఈ కార్యక్రమం లో ఏ యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొఫెసర్ ఏ. పల్లవి, పిడి రవి కుమార్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వై శ్రీనివాసరావు వున్నారు.

# నేడు పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశం వేవ్స్ 2025




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశం వేవ్స్ 2025 కార్యక్రమం నిర్వహణకు ఏయూ సిద్ధమైంది. శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ కార్యక్రమం జరగనుంది. మహిళా సాధికారత దీం తో ఈ సంవత్సరం ఆలుమ్నీ సమావేశం వేవ్స్-2025 ను నిర్వహిస్తున్నట్లు ఏఏఏ చైర్మన్ కె.వి.వి రావు తెలిపారు. ఈ సంవత్సరం జరుగుతున్న పూర్వవిద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళా సాధికారతకు నిలువెత్త నిదర్శనంగా నిలుస్తున్న రాజ్యసభసభ్యురాలు, రచయిత, ఇన్ఫోసిస్ ఫౌండేషన్, మూర్తి ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి సుధా మూర్తి హాజరవుతున్నారు విశ్వవిద్యాలయం వందేళ్ల వేడుకలను జరుపుకుంటున్న సమయంలో ఈ కార్యక్రమం మరింత ప్రాధాన్యతను సంతరించుకుందని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో ఏయూ ఆలుమ్ని వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ జి.ఎం రావు తదితరులు పాల్గొంటున్నారు. కార్యక్రమానికి 10 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ప్రధాన వేదికతతో పాటు ప్రాంగణం వెలుపల ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం మద్యాహ్నం ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగా రెడ్డి విగ్రహానికి ముఖ్య అతిధి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడిన ఏయూ పూర్వ విద్యార్థులను అనుసంధానించడం, విశ్వవిద్యాలయం అభివృద్ధిలో వారిని భాగస్వాములను దిశగా ప్రతీసంవత్సరం వార్షిక పూర్వవిద్యార్థుల సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ప్రతీ విభాగంలో పూర్వవిద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు.



**విద్యుత్ దీప కాంతులు...**పూర్వవిద్యార్థుల సమావేశం నేపథ్యంలో ఏయూ పరిపాలనా భవనం, ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం కార్యాలయ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పరిపాలనా భవనం కి ఇరువైపులా ముఖ్య అతిధి శ్రీ మతి సుధామూర్తి, పూర్వవిద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ జి.ఎం రావుల భారీ చిత్రపటాలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. బీచ్ రోడ్డులో కన్వెన్షన్ సెంటర్ వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. శతాబ్ది సంవత్సరంలో జరుగుతున్న పూర్వవిద్యార్థుల సమావేశం కావడంతో మరింత ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించడానికి పూర్వవిద్యార్థుల సంఘం కార్యవర్గం పనిచేస్తోంది.

## ఎనర్జీ అసిస్టెంట్లను జూనియర్ లైన్ మేన్స్‌గా మిలీనం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**ఆనందపురం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** డిస్కం ఎగ్జిక్యూటివ్ మెంబర్ సినగం పాపు నాయుడు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఈ.పి.డి.సి.ఎల్ కంపెనీ పరిధిలో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లను డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ లైన్ మేన్స్ ( జే ఎల్ ఎం ఎస్ ) గా మిలీనం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, కూటమి ప్రభుత్వం పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతు నట్లు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం డిస్కం ఎగ్జిక్యూటివ్ మెంబర్ షినగం పాపు నాయుడు తెలిపారు. ఆనందపురం మండలంలోని సెక్షన్ కార్యాలయంలో జూనియర్ లైన్ మేన్స్‌గా ఉత్తర్వులు అందుకున్న సందర్భంగా, సెక్షన్ అధికారి అప్పలనాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు నూతనంగా మిలీనమైన జేఎల్‌ఎమ్ సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. సంఘం నాయకత్వం వారి భవిష్యత్తు సేవలకు శుభాకాంక్షలు తెలియజేసింది. యూనియన్ రాష్ట్ర నాయకత్వం గత 5 సంవత్సరాలుగా ఎనర్జీ అసిస్టెంట్ల మానసిక వేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, స్పష్టమైన నివేదికలు సమర్పించి, నిరంతర చర్చలు నిర్వహించిన ఫలితంగానే ఈ చారిత్రక నిర్ణయం అమల్లోకి వచ్చిందని షినగం పాపు నాయుడు పేర్కొన్నారు. ఈ మిలీనియంతో వేలాది కుటుంబాలకు ఉపాధి భద్రత, సర్వీస్ నియమాలు, పే స్కేలు, పదోన్నతి అవకాశాలు బలోపేతం కానున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం, శ్రీ నారా లోకేష్ గారి ఇచ్చిన హామీని



నిలబెట్టుకోవడం, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారి నిబద్ధత ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సెక్షన్‌లో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు, వీరిలో సబ్ ఇంజనీర్ ఈశ్వరరావు,లైన్ ఇన్స్పెక్టర్ బి.వి.యస్. రామారావు,ఇజ్జ మధు కుమార్,లైన్మెన్ నాయుడు బాబు, అర్జున్, ఎస్. రమేష్, జి. రమణ, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.సంఘం తరపున కొత్తగా మిలీనమైన జేఎల్‌ఎమ్ లుకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఉద్యోగుల హితానికే కట్టుబడి పనిచేస్తామని షినగం పాపు నాయుడు పేర్కొన్నారు.




## గ్రామీణ రోడ్ల అభివృద్ధికి నిధులు



**నక్కపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ రూ.2,123 కోట్ల నిధులను విడుదల చేసిన నేపథ్యంలో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హోం మంత్రి వంగలపూడి అనితధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో పాయకరావుపేట నియోజకవర్గానికి రూ.18.16 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని 13 గ్రామీణ రహదారులు అభివృద్ధి కానున్నాయి. ఈ చర్యతో గ్రామీణ ప్రాంతాల కనెక్టివిటీ మెరుగై, రవాణా సౌకర్యాలు అమూల్యంగా మారనున్నాయి.

## ఎమ్మెల్యే కొణతాల సూచనలతో

**- ఎన్టీఆర్ ఆసుపత్రిలో ఈనెల 20న ఉచిత ఫిజియోథెరపీ క్యాంప్**

**- డీసీ హెచ్‌ఎస్ శ్రీనివాసరావు, డిఎంఅండ్ హెచ్‌ఓ హైమావతి**



**అనకాపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఫిజియోథెరపీకి రోజురోజుకు ప్రాధాన్యత పెరుగుతోందని డీసీహెచ్‌ఎస్ శ్రీనివాస్, డిఎంఅండ్ హెచ్‌ఓ హైమావతి పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలోని తన చాంబర్ లో శుక్రవారం ఆసుపత్రి డిసిహెచ్‌ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, తాడి శాంతి కుమారి రామకృష్ణ, గొర్లి శేఖర్, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ప్రియాంక పట్నాయక్ (ఎన్నారై) తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఉరుకుల పరుగుల జీవితంలో సరైన ఆహారం నియమాలు పాటించని అనేకమందిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని తెలిపారు. వయసుతో సంబంధం లేకుండా ఎముకలు, నరాలు, గుండె సంబంధిత వ్యాధులు బాధిస్తున్నాయని చెప్పారు. కాగా కొద్దిపాటి వ్యాయామంతో పాటు ఫిజియోథెరపీ ద్వారా ఇలాంటి సమస్యలను తేలికగా అధిగమించవచ్చని డీసీహెచ్‌ఎస్, డిఎంఅండ్ హెచ్‌ఓ తెలిపారు. ఫిజియోథెరపీకి ప్రాచీన కాలం నుంచి మంచి ఆదరణ ఉందన్నారు. సకాలంలో సేవలు అందిస్తే ఖచ్చితంగా చక్కటి ఫలితాలు వస్తాయని ఆమె పేర్కొన్నారు. మెడ, నడుము, మోకాలు, తుంటి ఎముకలు తదితర నొప్పులతో ప్రస్తుతం అనేకమంది సతమతమవుతున్నారని తెలిపారు. 40 ఏళ్ల వయసు దాటిన వారిలో 60 నుంచి 70 శాతం మందిలో మోకాళ్ళ చిప్పలు అరుగుదల కనిపిస్తోందని పేర్కొన్నారు. వీటన్నిటికీ ఫిజియోథెరపీ శాశ్వత పరిష్కారం చూపుతోందని తెలిపారు. పక్షవాతం వంటి సమస్యలకు ఫిజియోథెరపీలో చక్కటి ఫలితాలు లభిస్తున్నాయని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీమంత్రి కొణతాల రామకృష్ణ సూచనల మేరకు ఆయన విజ్ఞప్తితో ఎన్నారై ఫిజియోథెరపీ వారి సౌజన్యంతో ఈనెల 20న స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారికి నడుము, ముడుకులు, పక్షవాతంతో ఉన్నవారికి ఫిజియోథెరపీపై అవగాహన కలిగించి అవసరమైన వారి.

## చెత్త నుంచి సంపద' కేంద్రాలకు పూర్వవైభవం తీసుకురావాలి

**- వర్మీ కంపోస్టును రైతులకు విక్రయించేలా చర్యలు చేపట్టాలి**

**- సమీక్షా సమావేశంలో అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశం**



**నర్సీపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 'చెత్త నుంచి సంపద' తయారీ కేంద్రాలకు పూర్వవైభవం తీసుకురావాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. స్థానిక స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన శుక్రవారం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు, ఆదాయాన్ని సమకూర్చే ఈ కేంద్రాల పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఈ కేంద్రాల నిర్వహణపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కేంద్రాల్లో చెత్త ద్వారా తయారైన వర్మీ కంపోస్టును స్థానిక రైతులకు విక్రయించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనివల్ల పంచాయతీలకు ఆదాయం రావడంతో పాటు, రైతులకు తక్కువ ధరకే సేంద్రియ ఎరువు అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సుకల రమణమ్మ, డివిజన్ అభివృద్ధి అధికారి నాగలక్ష్మి, నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ, మున్సిపల్ కమిషనర్ జె. సురేంద్ర, తహసీల్దార్ రామారావు, డి ఎల్ డి ఓ నాగలక్ష్మి. డి ఎల్ పి ఓ మూర్తి, ఇతర మున్సిపల్, డీడీవో కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాలెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

**- బాధితులకు అండగా నిలిచిన కౌన్సిలర్ చింతకాయల పద్మావతి**

**- మృతురాలి కుటుంబానికి పరామర్శ**

**- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**





**నర్సీపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలంలోని అయ్యన్నపాలెం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బాధితులకు ఏపీ అసెంబ్లీ స్పీకర్ సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి అండగా నిలిచారు. అయ్యన్నపాలెం వద్ద రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే చింతకాయల పద్మావతి స్పందించారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆమె, అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో పరిస్థితి విషమంగా ఉన్న రేక నారాయణమ్మను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ కె.జి.హెచ్ కు తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కేజీహెచ్ వైద్య సిబ్బందితో ఫోన్లో మాట్లాడి, బాధితురాలికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే నారాయణమ్మ కుటుంబ సభ్యులతోనూ ఫోన్లో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మి కుటుంబ సభ్యులను పద్మావతి గారు ఓదార్చారు. మృతురాలి భౌతికకాయానికి సంబంధించిన పంచనామా ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి, కుటుంబ సభ్యులకు అప్పగించాలని పోలీసు అధికారులను ఆమె ఆదేశించారు. కష్టకాలంలో బాధితులకు అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు.

## పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, లక్ష జరిమానా

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో విశాఖపట్నం ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. పాయకరావుపేట మండలం, రత్నయ్యమ్మ పేటకు చెందిన నిందితుడు బత్తిన దుర్గా ప్రసాద్ అలియాస్ నాని పై మైనర్ బాలికను రేప్ చేసారనే అభియోగం పై పాయకరావుపేట పోలీస్ స్టేషన్ లో సెక్షన్ 376, 506, 448 ఐపీసీ, ఫోక్సో చట్టం 2012లోని సెక్షన్ 6.నమోదు చేసారు. దీనిపై విశాఖ న్యాయస్థానం నిందితుడు బత్తిన దుర్గా ప్రసాద్ ఉరఫ్ నానిని నేరస్థుడిగా నిర్ధారిస్తూ సెక్షన్ 376 ఐపీసీ (రేప్) కింద 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక లక్ష రూపాయలు జరిమానా. సెక్షన్ 506 (బెదిరింపు) కింద 2 సంవత్సరాల సాధారణ కారాగార శిక్ష, ఈ రెండు శిక్షలు ఏకకాలంలో అమలు చేయబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేయడంలో అప్పటి అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నర్సీపట్నం, ఇప్పటి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, వి.ఎన్. మణికంఠ చందోలు (అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) ముఖ్యపాత్ర పోషించడం జరిగిందని అన్నారు. ?పాయకరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో దర్యాప్తు అధికారులు సైంటిఫిక్ ఆధారాలను, ముఖ్యంగా ఆర్. ఎఫ్. ఎస్. ఎల్, డీ. ఎన్. ఎ. నివేదికలను సమర్పించారని, ?విచారణలో బాధితురాలు, ఆమె తల్లిదండ్రులు, వైద్యులు ఇచ్చిన సాక్ష్యాలు నేరాన్ని స్పష్టంగా నిరూపించాయని తెలిపారు. ప్రభుత్వం తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బట్టి రాజశేఖర్ వాదనలు వినిపించారని, ?గౌరవ న్యాయస్థానం బాధిత బాలికకు ఫోక్సో చట్టంలోని సెక్షన్ 33 క్లాజ్ (8) ప్రకారం పరిహారం చెల్లించడానికి కూడా ఆదేశాలు జారీ చేసేందుకు దృష్టి సారించిందని అన్నారు. "ఈ తీర్పు ఫోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడేవారికి బలమైన సందేశాన్ని పంపుతుందని, బాలికలకు రక్షణ కల్పించడంలో, నేరస్తులకు కఠిన శిక్ష పడేలా చేయడంలో జిల్లా పోలీసులు నిబద్ధతతో పనిచేస్తున్నారని, బాధిత కుటుంబానికి మేము అండగా ఉంటాము," అని అన్నారు. మైనర్ బాలికలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని ఈ కేసు పునరుద్ఘాటించిందని తెలిపారు.




## హ్యాండీక్రాఫ్ట్స్ వీక్‌ను లాంచ్ చేసిన ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్




**సీతంపేట డిసెంబర్ 12మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో డిసెంబర్ 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగుతున్న హ్యాండీక్రాఫ్ట్స్ వీక్ సందర్భంగా అందుకు సంబంధించిన పోస్టర్లను ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ హ్యాండీ క్రాఫ్ట్స్‌ను సీతంపేట ఏజెన్సీలో కూడా ప్రోత్సహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో ఎస్.వి.గణేష్, డిప్యూటీ డీఈవో గున్ను రామ్మోహన్ రావు, ఈఈ రమాదేవి, డిపిఎం రమణ, సీతంపేట ఎంపీడీవో బి.బి.మిశ్రా, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంబర గ్రామాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



**మక్కువ, డిసెంబర్ 12 , (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర శఃబర గ్రామాన్ని సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి సందర్శించారు. జనవరి నెలలో జరగనున్న జాతరను పురస్కరించుకొని ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా ఆమె శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. రాష్ట్ర గిరిజన జాతరగా శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర జరగనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లో భాగంగా ఆమె శంబర గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఆలయ అధికారులకు, కమిటీకి సభ్యులకు సూచనలు తగు సూచనలు చేశారు. ఈరోజు కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్, ఎంపీడీఓ, ఎన్.అర్జునరావు, తహశీల్దార్ కె.భరత్ కుమార్ డిఎల్‌పిఓ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోటదుర్గ అమ్మవారి హుండీ ఆదాయం రూ.8.44 లక్షలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నగర పంచాయతీలో వేంచేసి యున్న ప్రసిద్ధ శ్రీ కోటదుర్గ అమ్మవారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా ఆదాయం రూ. 8,44,301లు సమకూరిందని ఆలయ కార్యనిర్వాహణాధి కారి వివి సూర్యనారాయణ తెలిపారు. అలాగే బంగారం 5 గ్రాముల 800 మిల్లీ గ్రాములు (మిక్స్), వెండి 591 గ్రాములు (మిక్స్) వచ్చాయని ఆయన తెలిపారు. సదరు హుండీల లెక్కింపు కార్యక్రమం పాలకొండ డివిజన్ తనిఖీదారు ఎస్.రామారావు పర్యవేక్షణలో పారదర్శకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి.రమణ మూర్తి, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏపీజీవీ బ్యాంక్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు భక్తులు, సేవకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామక్రిష్ణకు శుభాకాంక్షలు తెలిపిన మధు



**గరుగుబిల్లి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన డొంకాడ రామకృష్ణకు పలు వురు అభినందనలు తెలియజేశారు. ఈమేరకు శుక్రవారం గరుగుబిల్లి శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు ఉమ్మడి విజయనగరం గ్రంథాల సంస్థ చైర్మన్‌గా నియమితులైన డొంకాడ రామ కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్‌గా నియమి తులైన డొంకాడ రామకృష్ణ స్వగ్రా మం జియ్యమ్మవలస మండలం చినకుదమ గ్రామంలో గరుగుబిల్లి శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి విజయ నగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా డొంకాడ రామకృష్ణ త్వరలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# ఎన్సిపిఎల్ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం

### పుట్టినగడ్డ రుణం తీర్చుకోవాలనే సిఎస్ఆర్ యాక్టివిటిస్ తెప్పించాం

### అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** ఎన్సిపిఎల్ వంటి పెద్ద కంపెనీ ద్వారా పార్వతీపురం మన్యం జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం మండలం పుట్టూరు గ్రామంలో ఎన్సిపిఎల్ కంపెనీవారి ఆధ్వర్యాన సిఎస్ఆర్లో భాగంగా అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విజయచంద్ర చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తరువాత అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

ఎన్సిపిఎల్ వారు పార్వతీపురం మన్యం జిల్లాకు ఆరు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అందులో నాలుగు కేవలం పార్వతీ పురం నియోజకవర్గంలో నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఏ కంపెనీకూడా పార్వతీపురం వైపు చూసేవి కాదు, అసలు సిఎస్ఆర్ యాక్టివిటీస్ జరగడమే అరుదని, ఎన్సిపిఎల్ కంపెనీ వారిని కలిసి పార్వతీపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరగా, పెద్దమనసుతో ముందుకొచ్చి వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. ఎన్సిపిఎల్ కంపెనీ వారికి ఆదాయ వనరులు లేనప్పటికీ కోట్లాది రూపాయల నిధులతో పార్వతీపురం మన్యం జిల్లాను అభివృద్ధి చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కంపెనీ మనకు అంబులెన్స్, బ్లడ్బ్యాంకు, అంగన్వాడీ భవనాలు నిర్మించి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రతీ గ్రామంలో అవసరమైన మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. మిగతా కంపెనీల వారు కూడా ఎన్సిపిఎల్ కంపెనీలా ముందుకొచ్చి మన్యం జిల్లాను అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ఈ నియోజకవర్గం గ్రామంలో జన్మించానని, ఈ ప్రాంత సమస్యలను గుర్తించి ఎన్సిపిఎల్ వారికి తెలియజేసి పుట్టిగడ్డ రుణం తీర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎన్సిపిఎల్ కంపెనీ ప్రతినిధి సి. రవికుమార్ మాట్లాడుతూ మా కంపెనీ ఆధ్వర్యాన శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ గ్రామంలో అణువిద్యుత్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే సిఎస్ఆర్ నిధులను తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సిఎస్ఆర్ నిధులతో గతేడాది జిల్లా ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు, పలు గ్రామాల్లో సోలార్ వీధిలైట్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో ఆరు అంగన్వాడీ భవనాలను నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.26లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పార్వతిపురం నియోజకవర్గంలో 4, కురుపాం నియోజవర్గంలో ఒకటి, పాలకొండ నియోజవర్గంలో ఒకటి చొప్పున నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పార్వతీపురం ప్రాంతంలో ఎన్సిపిఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో ఇటువంటి అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అణువిద్యుత్ పవర్ ప్లాంట్ అంటే ప్రతి ఒక్కరూ భయపడేవారని, అటువంటిది ఏమీ ఉండదన్నారు. దీనిపై ప్రజలు అపోహాలు వీడాలన్నారు. భవిష్యత్తో సిఎస్ఆర్ ఫండ్ ద్వారా అనేక అభివృద్ధి పనులుచేపట్టడంజరుగుతుందన్నారు. ఇటువంటి యంగ్ ఎమ్మెల్యే మీ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. స్మశాన వాటిక కావాలని, చిట్టిగెడ్డ వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మించాలని, గెడ్డ అవతల ఉన్న పొలాలకు వెళ్లేందుకు రోడ్డు వేయించాలని దళితులు, గ్రామ ప్రజలు కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎన్సిపిఎల్ కంపెనీ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమీక్ష



**పార్వతీపురం, డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) :** నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సమావేశమయ్యారు. శుక్రవారం కేడర్ తో సమావేశమయ్యే టిడిపి పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు. ముఖ్యంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అందరూ కలిసిమెలిసి పనిచేయాలని వారికి సూచించారు.

## పద్ధతులు మార్చుకోకుంటే లైసెన్స్ రద్దు చేస్తాం

**– సకాలంలో ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్ డెలివరీ కావాలి : జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



**పార్వతీపురం, డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) :** జిల్లాలోని వినియోగదారుల ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు స్పష్టం చేశారు. గ్యాస్ డెలివరీని ఉచితంగా చేయాల్సి ఉన్నప్పటికీ, చార్జీలను వసూలు చేస్తే ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. అటువంటి డీలర్లు ఉంటే పద్ధతులు మార్చుకోవాలని, లేదంటే లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్యాస్ డీలర్లతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల నిల్వ, పంపిణీలో జాప్యం లేకుండా చూడటం, ఉజ్వల లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందాలని అన్నారు. తనిఖీ సమయంలో రికార్డులు, నిల్వలు పక్కాగా ఉండాలని, లేదంటే చర్యలు తప్పవని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా గ్యాస్ డెలివరీ కావాలని, ఇందులో ఎటువంటి జాప్యం ఉండరాదని అన్నారు. ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా వినియోగదారుల నుంచి స్పందన తీసుకుంటుందని, అందులో ఎటువంటి ఫిర్యాదులు అందరాదని తెలిపారు. మీరందించే మంచి సేవలు వలనే అది సాధ్యమవుతుందని, అలాగే ప్రజా స్పందన సమయంలో సక్రమంగా సమాచారాన్ని అందించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బి.అశోక్, జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సెంచూరియన్ విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవ వేడుకలు

## – ఇద్దరికి గౌరవ డాక్టరేట్లు, 409 మందికి డిగ్రీలు ప్రదానం



**నెల్లిమర్ల, డిసెంబరు 12, మేజర్ న్యూస్ :** సెంచూరియన్ విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవ వేడుకలను ఈ నెల13న నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు చెప్పారు. శుక్రవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ కమిషన్ (యుపిఎస్ఎస్ఎస్సీ) బోర్డు చైర్మన్ డాక్టర్ సత్య నారాయణ్ సబాత్ విశిష్ట అతిథిగా పాల్గొంటారని వివరించారు. మరో విశిష్ట అతిథిగా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎంసి సిఐఒ (చీఫ్ ఇన్వెస్ట్ మెంట్ ఆఫీసర్) శంకరన్ నరేన్ పాల్గొంటారని తెలిపారు.

సెంచూరియన్ నైపుణ్య విశ్వవిద్యాలయంగా ప్రత్యేక గుర్తింపు పొందడమే గాకుండా దేశంలోనే మొదటి మూడో నైపుణ్య విశ్వవిద్యాలయాల సరసన అగ్రగామిగా నిలిచిందన్నారు. 2030 నాటికి సెంచూరియన్ ను మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో ఆరు ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది బి.టెక్‌లో ఏరోస్పేస్ డ్రోన్ టెక్నాలజీ ప్రవేశపెడుతున్నట్టు వివరించారు. అలాగే ఇంజనీరింగ్ విద్యార్థులకు అవసరమైన మరో 67 రకాల స్వల్పకాలిక అడ్వాన్స్ డ్ డిప్లమో కోర్సులు ప్రవేశపెట్టబోతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించనున్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి మాట్లాడుతూ ఈ వేడుకలలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, పారామెడికల్, ఫోరెన్సిక్ విభాగాలలో మొత్తం 409 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేస్తామన్నారు. వాటిలో ఆరుగురికి పిహెచ్ డిలను ప్రధానం చేయనున్నామన్నారు. ఇదిలా ఉండగా మరో ఇద్దరికి గౌరవ డాక్టరేట్లు ప్రధానం చేయనున్నామన్నారు. అలాగే వివిధ కేటగిరీలలో 14 బంగారు పతకాలు, మరో 8 మందికి నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఉద్యోగి బాధ్యతగా పని చేయాల్సిందే

## నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య దిశానిర్దేశం





**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) :** నగర పాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న ప్రతీ ఉద్యోగి బాధ్యతగా పని చేయాల్సిందేనని కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు.క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన నగరంలో అనేక ప్రాంతాల్లో పర్యటించారు. అన్న క్యాంటీన్ తనిఖీ చేసిన ఆయన క్యాంటీన్ కు వచ్చేవారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు.పారిశుద్ధ్య కార్మికుల పనితీరును పరిశీంచిన ఆయన రహదారులపై చెత్తాచెదారాలు నిల్వ ఉండరాదని సూచించారు. నిర్ణీత సమయానికి విధులకు హాజరై పనులు ముగించాలని చెప్పారు. దోమలు అధికంగా ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్ లను చేపట్టాలన్నారు. అయ్యన్నపేటలోని 51వ నెంబర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ ఆయన రికార్డులను పరిశీలించారు. పలు విషయాలపై కార్యదర్శులకు సూచనలు ఇచ్చారు.

# బాడంగి మండల ఇన్‌చార్జ్ ఎంపీపీగా సింగిరెడ్డి భాస్కరరావు బాధ్యతల స్వీకారం



**బాడంగి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** బాడంగి మండల ఇన్‌చార్జ్ ఎంపీపీగా వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు శుక్రవారం ఉదయం 10 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం సాదాసీదాగా సాగింది.వైకాపా ఎంపీపీ భోగి గౌరీ, వైస్ ఎంపీపీ బి. రమేష్‌లపై టిడిపి ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాస తీర్మానానికి ఇద్దరు వైకాపా ఎంపీటీసీలు మద్దతు ఇవ్వడంతో తీర్మానం ఆమోదం పొందింది. ఎంపీపీ పదవి ఎస్సీ రిజర్వేషన్ కావడంతో బొత్సవాని వలస ఎంపీటీసీ యజ్ఞలక్ష్మికి అవకాశం దక్కుతుందని ఊహించినప్పటికీ, ఇన్‌చార్జ్ ఎంపీపీని నియమించడం పట్ల మండల వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. వైస్ ఎంపీపీ పదవిపై తీవ్ర పోటీ నెలకొనడం, అలాగే రాబోయే నాలుగు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తుండటంతో తాత్కాలికంగా ఇన్‌చార్జ్ వ్యవస్థను కొనసాగించాలని నిర్ణయించినట్లు వర్గాల సమాచారం.

ఇదిలా ఉంటే, ఈ నెలాఖరులోనే ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు కొందరు ఆశావాహులు భావిస్తున్నారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి భాస్కరరావుకు మండల తెలుగుదేశం పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు తెంటు రవి బాబు, ప్రధాన కార్యదర్శి బొత్స ఆదినారాయణ తదితరులు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌చార్జ్ ఎంపీపీతో కలిసి మండల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

# దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి : జిల్లా ఎన్‌సిడి పిఓ డాక్టర్ తెర్లి జగన్మోహనరావు

## – నిర్దేశిత లక్ష్యాలు అధిగమించేలా ఆరోగ్య సర్వేలు చేపట్టాలి



**గరుగుబిల్లి, డిసెంబర్12, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యమే ధ్యేయంగా ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని జిల్లా ఎన్.సి.డి మరియు ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు స్పష్టం చేశారు.రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిలకాం గ్రామంలో శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి సంచార చికిత్సా వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు.ఎంత మందికి శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు, చికిత్సా వివరాలు రికార్డులో పరిశీలించారు. బిపి, షుగరు మొదలగు దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం ఏమేరకు ఉంటుందో వైద్య పరీక్షల నివేదికలు పరిశీలించి హెచ్చు,తగ్గులు ఉన్నవారిని,మందులు వేసుకున్న తీరు,ఆహార నియమా వళిపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలన్నారు.

గ్రామస్తులతో మాట్లాడి ఆరోగ్య సమాచారం,వైద్య సేవలపై డాక్టర్ తెర్లి జగన్మోహనరావు అడిగి తెలుసుకున్నారు.ఎన్.సి.డి,ఆర్.బి.ఎస్.కె సర్వే, స్క్రీనింగ్‌పై ఆరా తీసి ఆన్లైన్ నమోదు పరిశీలించారు. వ్యాధి లక్షణాలు గుర్తించి నిర్దేశిత లక్ష్యాలు చేరాలని ఆదేశించారు. గ్రామంలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ తీరు పరిశీలించి ఆవశ్యకతను తెలియజేశారు. మెరుగైన ఆరోగ్య సూత్రాలపై ప్రజల్లో ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈకార్యక్ర మంలో వైద్యాధికారి డాక్టర్ కె.కీర్తి, ఎపిడెమిక్ ఈ ఓ వాసుదేవ రావు, వైద్య సిబ్బంది దుర్గాభవాని, సోములమ్మ, కర్రియమ్మ,104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోవిందకు అండగా.. జనసైనికులు ఉండగా..

## – ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్థిక సాయం



**భోగాపురం, డిసెంబర్ 13 (మేజర్ న్యూస్) :** అనుకోని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జనసైనికుడు సుగ్గ గోవిందకు జన సైనికులు అండగా నిలిచారు. భోగాపురం మండలం రామచంద్రపేట గ్రామానికి చెందిన సుగ్గ గోవింద ఇటీవల తన విధి నిర్వహణలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయలై ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యాడు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆధ్వర్యంలో జన సైనికులంతా కలిసి రూ.20వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకుడు నొడగల రాము, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు వందనాల రమణ, క్లస్టర్ ఇంచార్జ్ పల్లంట్ల జగదీష్, మట్ట అయ్యప్పరెడ్డి, సుగ్గ పోలిరెడ్డి, కొంగరాని అప్పన్న, సమ్మంగి సూరి, బాకి గోవింద తదితర నాయకులు పాల్గొన్నారు.

# చందులూరులో స్నేహ స్వచ్ఛంద సేవ సంస్థ రగుల వితరణ



**లక్కవరపు కోట, డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎస్.కోటకు చెందిన స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ వారు శుక్రవారం ఉదయం పాఠశాల నైట్ వాచ్మేన్ రమణ, ఆయా పైడమ్మలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివ రామకృష్ణ చేతుల మీదుగా చలికాలం దృష్టిలో పెట్టుకుని వారికి రగ్గులను పంపిణీ చేశారు. వీరి గురించి చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు డాక్టర్ పొట్నూరు శ్రీరాములు స్నేహ సంస్థ అధ్యక్షులు అట్లూరి శ్రీ వెంకట్రావు కార్యదర్శి మంథ సుబ్బారావులకు వీరిగురించి తెలియజేసిన వెంటనే వారు స్పందించి ఈ రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శివరామకృష్ణ స్నేహ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులకు ధన్యవాదములు తెలియజేశారు.

## మూడోసారి శ్రీ ఆదిత్య విద్యాలయాన్ని

# వరించిన ఎక్సలెన్స్ అవార్డు



**నెల్లిమర్ల, డిసెంబరు 12, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి శ్రీ ఆదిత్య విద్యాలయాన్ని మూడోసారి నేషనల్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు వరించింది. హైదరాబాద్ కి చెందిన ఎడ్యు టెక్స్, బ్రెయిన్ ఫీడ్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించిన నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుకు శ్రీ ఆదిత్య విద్యాలయం ఎంపికైంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధుల నుంచి పాఠశాల కరస్పాండెంట్ వసాది సూరిబాబు శుక్రవారం అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వసాది సూరిబాబు, ప్రిన్సిపాల్ అమృత మాట్లాడుతూ మా పాఠశాలకు మూడోసారి నేషనల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని చెప్పారు. పాఠశాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తానని చెప్పారు. దీనికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చందులూరు మాజీ సర్పంచ్ మృతి

## – సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కోళ్ల ఇతర నాయకులు



**లక్కవరపు కోట డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) :** మండలం లోని చందులూరు గ్రామ మాజీ సర్పంచ్ కొల్లి దేముడమ్మ (85) శుక్రవారం ఉదయం అకాల మరణం చెందారు ఈమె టీడీపీ పార్టీ మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి తల్లి ఈమె రెండు సార్లు మొత్తం 10 ఏళ్ళు గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక అయ్యి చందు లూరు గ్రామ అభివృద్ధికి కృషి చేసి గ్రామస్థుల అభిమానం చొరగొన్నారు. అనారోగ్యం తో కొన్ని నెలలుగా మంచం పట్టిన దేముడమ్మ శుక్రవారం తెల్ల వారు జామున తుది శ్వాస విడిచారు ఈమె మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు పలువురు టీడీపీ నాయకులు ఆమె బౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు దేముడమ్మ మరణంతో గ్రామంలో విశాద ఛాయలు అలముకున్నాయి.

# హత్యా నేరం రుజువు కావడంతో ముద్దాయికి జీవిత ఖైదు

**చీపురుపల్లి, డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) :** హత్యా నేరం కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయికి జీవిత ఖైదు, రూ.2వేలు జరిమాన విధిస్తూ శుక్రవారం జిల్లా కోర్టు తీర్పు చెప్పినట్టు ఎస్ఐ ఎల్.దామోదర రావు తెలిపారు. కేసు వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని రామాంజనేయ కాలనీకి చెందిన బంగారు మోహన్‌పై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి గాయ పరిచి నట్టు మోహన్ తమ్ముడు వెంకటేష్ 2022 ఆగస్టు 18 ఫిర్యాదు చేయడంతో క్రైమ్ నెంబర్ 154/22 ఐపీసి 307 కింద అప్పటి ఎస్ఐ అరంగి సన్యాసి నాయుడు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం మోహన్ వైద్యం పొందుతూ మరుసటి రోజే మృతి చెందగా మృతుడి తల్లి బంగారు లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఐపీసి 302 కింద కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ జి సంజీవరావు కేసు విచారణ చేసి రాయిపల్లి మురళిని ముద్దాయిగా చేస్తూ చార్జిషీటు చీపురుపల్లి కోర్టులో దాఖలు చేశారని వివరించారు. అనంతరం జిల్లా కోర్టులో కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను డీఎస్పీ ఎస్ రాఘవులు, సిఐ జి.శంకరరావు, ఎస్ఐ ఎల్.దామోదర రావు, ఇతర పోలీసు సిబ్బంది కోర్టులో హాజరు పరచగా ఇరు వర్గాల వాదనలు తర్వాత శుక్ర వారం జిల్లా కోర్టు తీర్పుపై విధంగా వెల్లడించినట్టు ఎస్ఐ తెలిపారు.

# మరణానంతరం నేత్రాలు దానం





**చీపురుపల్లి డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) :** చీపురుపల్లి పట్టణానికి చెందిన కర్రోతు అప్పారావు (73) విశ్రాంత ఉద్యోగి శుక్రవారం గుండె పోటుతో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీక రించడంతో చీపురుపల్లి రెడ్ క్రాస్ డివిజన్ చైర్మన్ బివి గోవిందరాజులు ఆధ్వర్యంలో కార్నియాలను సేకరించారు. విజయనగరం డిస్ట్రిక్ట్ రెడ్ క్రాస్ బ్రాంచ్ నుంచి టెక్నీషియన్ రమణతో కార్నియాలను సేకరించి ఎల్వి ప్రసాద్ ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడు కుటుంబ సభ్యులు, మాజీ జెడ్పిటిసి వరహాల నాయుడు, గవిడి సురేష్, కర్రోతు రమణ పాల్గొన్నారు.

## రామతీర్థం కోవెల వీధి స్మశాన వాటికని అభివృద్ధి చేయాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 12, మేజర్ న్యూస్ :** మండలంలోని రామతీర్థం కోవెల వీధి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కార్య దర్శి శ్రీదేవికి శుక్రవారం స్థానికులు వినతిపత్రం అందించారు. స్మశాన వాటికలోకి మృతదేహాన్ని తీసుకు వెళ్లడానికి రహదారి లేక అవస్థలు పడుతున్నామని చెప్పారు. మార్గ మధ్యలో లోతైన కాలువ దాటి మృతదేహాన్ని తీసుకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని చెప్పారు. అలాగే మృతదేహాన్ని దహనం చేయడానికి క్రిమేషన్ స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రామతీర్థం బైపాస్ రహదారి నుంచి స్మశాన వాటిక వరకూ సీసీ రహదారి నిర్మాణం చేయాలని కోరారు. స్మశాన వాటికలో బెంచ్‌లు, ప్రహరీ నిర్మాణం చేయాలని కోరారు.

# పిట్ట కొంచెం... కూత ఘనం...!

## – అతిపిన్న వయసులో తాసిల్దార్ బాధ్యతలు స్వీకరణ



**తెర్లాం, డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) :** అతనొక సామాన్యమైన సంపన్న కుటుంబంలో పుట్టిన బిడ్డ. తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని అంచలంచెలుగా తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన కాగాం వెంకట వరప్రసాద్ కథనం ఇది. పిట్ట కొంచెం.. కూత ఘనం.. అన్న చందంగా ఆయన జీవిత పోరాట చరిత్రఇది. మండల పరిధిలోని కాగాం గ్రామానికి చెందిన కాగాం వెంకట వరప్రసాద్ ఉన్నత విద్య చదివి బాల్యంలోనే అన్ని రంగాలలో విశేషమైన ప్రతిభ చూపుతూ తండ్రి కీర్తిశేషులు స్వర్గీయ కాగాం వెంకట తిరుపతిరావు ముద్దుబిడ్డ వరప్రసాద్. తండ్రి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో కాగం గ్రామ రెవెన్యూ కరణంగా పని చేశారు. అతను కీర్తిశేషులు అయ్యాక వారసత్వం పునికి పుచ్చుకొని తనయుడు వరప్రసాద్ కాగాం వీఆర్వోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అలా అంచలంచలుగా ఎదుగుతూ పదోన్నతిపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్ఫోర్స్మెంట్ ఆర్.ఐగా బాధ్యతలు స్వీకరించి ఉన్నత అధికారులతో సహబాష్ అనిపించుకొని విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో కొన్నాళ్ల పాటు దత్తి రాజేరు మండలం రెవెన్యూ తాసిల్దారిగా ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించి ఇటీవల పదోన్నతిపై బాడంగి మండల తాసిల్దార్ పదవీ బాధ్యతలు చేపట్టారు.

అతను ఇంట గెలిచి రచ్చ గెలవాలన్నా నాటి సామెతను గుర్తు చేస్తూ కాగాం వెలసిన ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లమ్మ గుడి నిర్మాణానికి కంకణం కట్టుకొని శ్రీకారం చుట్టారు .ఎవరిని ఆశించకుండా ఆ గ్రామ ప్రజల ఆరాధ్య దేవత ఆ తల్లి ఆశీస్సులతో దైవారాధన కలిగి స్వయంకృషితో కోవెల శిఖరానికి చేరుకునే విధంగా కోవెల నిర్మాణాన్ని చురుగ్గా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు.

కాగాం గ్రామ పెద్దలు విశ్రాంతి విఆర్ఓ మరిపి శివుడున్నాయుడు మాజీ సర్పంచ్ ఆర్నెపల్లి శివుడు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు బంకపల్లి రామారావు బంకుపల్లి శివుని నాయుడు ప్రస్తుత సర్పంచ్ ప్రతినిధి మాదాసు శేషగిరిరావు మాజీ సర్పంచ్ అడపా శ్రీనివాసరావు మరి కొంతమంది గ్రామ పెద్దల సహాయ సహకారాలతో కోవెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల శ్రమదానాన్ని స్వీకరించి వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో కోవెల ప్రతిష్టా కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు నిర్మాణం శరవేగంతో పనులు జరుగుతున్నాయి. అయితే తండ్రి గౌరవాన్ని పునుకు పుచ్చుకున్న వరప్రసాద్ ఆబాల గోపాల నుంచి పెద్దల వరకు అందరు మన్ననలను గౌరవాన్ని పొందుతూ విధి నిర్వహణలో తన వంతు శక్తివంచన లేకుండా సేవలు అందించాలని ఆ దిశగా పయనిస్తున్న ఆ యువ తాసిల్దార్ కు భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించి పదిమందికి సాయపడాలన్న మంచి మనసును ఆ దేవుడు ప్రసాదించాలని మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిద్దాం..మరి..!

# బాపమ్మ అంతిమ సంస్కారాలకు కోట్ల ఆర్థిక సహాయం



**పూసపాటిరేగ, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** పలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తూ పేద ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచు కోట్ల రఘు మానవీయ కోణంలో కూడా ఆర్థిక సహకారాన్ని అందిస్తూనే ఉన్నారు. కొవ్వాడ గ్రామంలో ఉన్న ప్రతీ నిరుపేద కుటుంబానికి ఆపద సమయంలో నిరంతరం చేస్తున్న సేవల్లో భాగంగా, గ్రామానికి చెందిన బాపమ్మ అంతిమ సంస్కారాల నిర్వహణ కోసం రూ.10,000 వారి కుటుంబానికి ఆర్థిక సహాయంను జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు అందించారు. ఈ సందర్భంగా కోట్ల రఘు మాట్లా డుతూ "దేవుడు తీసుకు పోయిన వారిని నేను తిరిగి తీసుకురాలేను కానీ వారి కుటుంబానికి నా వంతు ఈ చిరు సహాయం," అని తెలియజేశారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన రఘు గారి ఈ సేవాభావాన్ని గ్రామస్తులు అభినందిస్తూ, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలిచే నాయకత్వం ఆయనది అని ప్రశంసిస్తున్నారు.

# రక్తదానం, అవయవ, నేత్ర దానంపై అవగాహన అవసరం




**చీపురుపల్లి డిసెంబర్ 12 మేజర్ న్యూస్ :** అందరికీ రక్తదానం, నేత్ర, అవయవదానంపై అవగాహన ఉండాలని మానవీయత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు బీవీ గోవిందరాజులు అన్నారు. మండలంలోని రావివలస గ్రామంలో సత్యరామ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో జరుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో శుక్రవారం మానవీయత సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు పాల్గొని రక్త, నేత్ర, అవయవ దానం యొక్క ప్రాధాన్యత వాలంటీర్లకు వివరించారు. ప్రతిఒక్కరు విద్యార్థి దశనుండే సేవా భావాన్ని అలవరుచుకోవాలని తెలియజేసారు. కార్యక్రమంలో పీఓ టి.ముకుందరావు, సత్యరామ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జగదీశ్, మూర్తి, రెడ్ క్రాస్ పీఆర్ఓ రాము తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కొబ్బరి ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమల శిక్షణా కార్యక్రమం



**పూసపాటిరేగ, డిసెంబరు 12, మేజర్ న్యూస్ :** కొబ్బరి ఆధారిత పరిశ్రమలపై వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. రాజమండ్రికి చెందిన క్వాయిర్ బోర్డ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగా 150 మంది వరకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరి పీచు ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. కొబ్బరి పీచుతో తయారయ్యే కొబ్బరి తాళ్ళు, వివిధ రకాల అలంకరణ వస్తువులు, కొబ్బరి ఆకుల ద్వారా కూడా స్ట్రాలను తయారు చేసే విధానాన్ని అవగాహన కల్పించారు.

శిక్షణ పూర్తయిన వారు ముందుకు వచ్చే ఔత్సాహకులకు పరిశ్రమలు పెట్టుకునేందుకు బ్యాంకర్ల ఆర్థిక సహకారం పై కూడా శిక్షణ కార్యక్రమంలో తర్ఫీదునిచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు స్వయం సహాయక గ్రూపుల ద్వారా పరిశ్రమలు పెట్టుకుంటారన్న ఆశాభావాన్ని కొబ్బరి బోర్డు అధికారులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొబ్బరిబోర్డు ప్రాంతీయ అధికారి వినోద్, కొబ్బరి ఉత్పత్తుల జిల్లా ఫెడరేషన్ అధ్యక్షుడు మంగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 15న కోటి సంతకాలు జిల్లా కేంద్రానికి తరలింపును విజయవంతం చేయాలి



గుర్ల,(గరివిడి), సెంబర్ 12 (మేజర్ న్యూస్) : 15న కోటి సంతకాలు జిల్లా కేంద్రానికి తరలింపును విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నేతలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాలు సేకరించిన పత్రాలను జిల్లా కార్యాలయానికి నియోజవర్గాల నుండి తరలివచ్చిన పత్రాలను మాజీ మంత్రి శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయానికి పంపే కార్యక్రమం లో భాగంగా విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు,జడ్పీ చైర్మన్,చీపురుపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తనయులు యువ నాయకులు డాక్టర్ బొత్స సందీప్, డాక్టర్ బొత్స అనూష కలిసి గరివిడి వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గంలో గల గరివిడి, గుర్ల మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, రెండు మండలాల ముఖ్య నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్స్, కార్యకర్తలు,అభిమానులకు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ అనేది ప్రజా ఉద్యమం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రాలు నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి నియోజవర్గాల నుండి తరలివచ్చిన సంతకాల పత్రాలను ఈనెల 15వ తేదీ అనగ సోమవారం నాడు ఉదయం10 గంటలకు విజయనగరం సిఎంఆర్ జంక్షన్ దగ్గర ఉన్న వైయస్సార్ గారి విగ్రహానికి నివాళులర్పించి అక్కడినుండి కన్యకా పరమేశ్వరి ఆలయం మీదగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకులు కెవి సూర్యనారాయణ రాజు,రెండు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు,రెండు మండలాల ముఖ్య నాయకులు, సర్పంచ్లు, వార్డ్ మెంబెర్స్,ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు,

ఏపి ఎన్జీవో ఉద్యోగుల సంఘం

## అధ్యక్షుడుగా బలరాం నాయుడు ఎన్నిక



బొబ్బిలి, డిసెంబర్ 12: మేజర్ న్యూస్ : ఎ.పి.ఎన్.జి.జి.ఒ. తాలూకా యూనిట్ బొబ్బిలి ఎన్నికల నామినేషన్ కార్యక్రమం ఎన్జిఓ హోమ్లో శుక్రవారం జరిగింది. ఈ ఎన్నికలకు సంబంధించి ఆర్.పి.ఎన్.జి.జి.ఒ. తాలూక యూనిట్ బొబ్బిలి పరిధి లో గల బొబ్బిలి అర్బన్ మరియు రూరల్ మరియు రామభద్రపురం మండలములలో గల గజిటెడ్ మరియు నాన్-గజిటెడ్ ఉద్యోగులు అందరూ కూడా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. అధ్యక్షుడిగా మెడికల్ డిపార్ట్మెంట్ కు చెందిన బి బలరాం నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా బొబ్బిలి పంచాయతీరాజ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ చుక్క శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 13 మంది కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అనంతరం కొత్త కార్యవర్గ సభ్యులందరూ కలసి, మిగిలిన సభ్యులతో బొబ్బిలి-పార్వతీపురం రోడ్లో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కొత్త సభ్యులందరి చేత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు.

## చందులూరు మాజీ సర్పంచ్ మృతి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కోళ్ల ఇతర నాయకులు

లక్కవరపు కోట, డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) : మండలంలోని చందులూరు గ్రామ మాజీ సర్పంచ్ కొల్లి దేముడమ్మ (85) శుక్రవారం ఉదయం అకాల మరణం చెందారు ఈమె టీడీపీ పార్టీ మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి తల్లి ఈమె రెండు సార్లు మొత్తం 10 ఏళ్ళు గ్రామ సర్పంచ్గా ఎన్నిక అయ్యి చందులూరు గ్రామ అభివృద్ధికి కృషి చేసి గ్రామస్తుల అభిమానం చొరగొన్నారు. అనారోగ్యంతో కొన్ని నెలలు గా మంచం పట్టిన దేముడమ్మ శుక్రవారం తెల్ల వారు జామున తుది శ్వాస విడిచారు ఈమె మరణ వార్త తెలుసు కున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు పలువురు టీడీపీ నాయకులు ఆమె భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు దేముడమ్మ మరణంతో గ్రామంలో విశాద ఛాయలు అలముకున్నాయి.

నెల్లిమర్ల నియోజకవర్గంలో

## రూ.2.20 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి

- ఎమ్మెల్యే లోకం నాగమాధవి



నెల్లిమర్ల, డిసెంబరు 12, మేజర్ న్యూస్ : నెల్లిమర్ల నియోజకవర్గంలో రూ.2.20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే లోకం నాగమాధవి వెల్లడించారు. మండలంలో సీతారామునిపేటలో శుక్రవారం మన ప్రజలతో మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకి గ్రామస్తులు సమస్యలు విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చుదిద్దుతానని చెప్పారు. గ్రామంలో ఇనాం భూముల సమస్య పరిష్కారానికి రెవిన్యూ అధికారులు దృష్టిసారించాలని ఆదేశించారు. రైతులకు ఆన్లైన్ అడంగల్, ఒన్బి రికార్డ లను అందించాలని సూచించారు. గ్రామంలో ఉపాధిహామీ పథకం వేతన దారులకు 93 పనులకు గాను రూ.1.71 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. అలాగే గ్రామంలో 642 మంది లబ్దిదారులకు రూ.83.46 లక్షలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో సీసీ రహదారి, డ్రైనేజీలు నిర్మాణం చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, అంబల్ల అప్పలనాయుడు, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, ఎంఇఓ సూర్యనారాయణ మూర్తి, సర్పంచి రామారావు పాల్గొన్నారు.

## మత్తుతో జీవితాలు చిత్తు : జిల్లా ఎస్పీ




చీపురుపల్లి డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) : మత్తు జీవితాలను చిత్తు చేస్తుందని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. పిఠాపురం నుండి ఇచ్ఛాపురం వరకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అభ్యుదయం సైకిల్ యాత్ర ప్రారంభమై 500 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తూ శుక్రవారం గరివిడికి చేరుకుంది. గత నెల 21న 25 మంది పోలీసు సిబ్బంది ప్రారంభించిన ఈ యాత్రకు గరివిడి ఎస్డీఎస్ కాలేజ్ వద్ద విద్యార్థులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంపై పోలీసులు అత్యంత కఠినంగా



వ్యవహరిస్తున్నారని, గంజాయితో పట్టుబడిన వారికి 20 ఏళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్పై అవగాహన కల్పిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తల్లిదండ్రులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరిస్తున్నారో లేదో వారే చూసుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం వలన జీవితం ఏవిధంగా నాశనమవుతుంది, కుటుంబంపై ఎటువంటి చెడు ప్రభావం చూపుతుంది, సమాజంలో ఏవిధమైన చెడ్డ పేరు వస్తుందో ప్రజలు గుర్తించాలన్నారు. యువత తెలిసీ తెలియని వయస్సులో కుతూహలంతో డ్రగ్స్కు బానిసలవుతున్నారన్నారు. రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో పోలీసులు సైకిళ్ళ మీద ప్రయాణించి, యువతను, ప్రజలను చైతన్యపర్చేందుకు 'అభ్యుదయం సైకిలు యాత్ర'ను చేపట్టడం జరిగిందన్నారు. గంజాయి వాడిన, రవాణ చేసిన, కలిగి వున్నా, విక్రయించినా ఏదో ఒక రోజు జైలుకు పోక తప్పదన్న వాస్తవాన్ని ప్రజలు గుర్తించి, వాటికి దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ కేసుల్లో ఒక్కసారి అరెస్టు అయితే జీవితం నాశనమైనట్టేనన్నారు. మాదక ద్రవ్యాల పట్ల యువతకు విద్యార్థి దశలోనే సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సంకల్పం మిషన్, కమ్యూనిటీ అవుట్ రీచ్ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అలవాటు కావడం వలన యువత నేరాలకు పాల్పడుతూ క్రిమినల్ కేసుల్లో నిందితులుగా మారుతున్నారన్నారు. కావున, డ్రగ్స్ను వినియోగించడం, అమ్మడం, రవాణ చేయడం, కలిగి ఉండకూడదని యువతకు జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, గంజాయికి సంబంధించిన సమాచారాన్ని డయల్ 100/112 లేదా టోల్ ఫ్రీ నంబరు 1972కు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. అనంతరం అక్కడ విద్యార్థులతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో చీపురుపల్లి డీఎస్పీ ఎస్ రాఘవులు, సీఐ జి శంకరరావు, గరివిడి ఎస్సై బి లోకేశ్వరరావు, గుర్ల ఎస్సై నారాయణరావు, మెరక ముడిదాం ఎస్సై లోకేష్ కుమార్, రెడ్క్రాస్ ఆర్గనైజర్ బీవీ గోవిందరావు, కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యా సంస్థల సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు



పాలకొండ, మేజర్ న్యూస్ : పాలకొండలో ప్రైవేట్ విద్యాసంస్థలు సుమారు 15, 20 ఏళ్ల నుండి పనిచేస్తున్న సిబ్బందికి ముందస్తు సమాచారం లేకుంటే సిబ్బంది తొలగింపుపై సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇటీవల కాలంలో ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న సిబ్బందిని ముందస్తు సమాచారం ఇవ్వకుండా వారిని విధుల నుంచి తప్పిస్తున్నారని, దానిని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు ఖండిచారు. పాలకొండ ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనాలు లేవు 15 ,20 సంవత్సరాలు నుంచి పని చేస్తున్న సిబ్బందిని అక్రమంగా తొలగించినట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో తరగతుల వారీగా పిల్లలనుండి వసూలు చేస్తున్న ఫీజులు విద్యాసంస్థల ముందు నోటీసు బోర్డులో పెట్టాలని ,అధిక ఫీజులు నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది ఏ సంస్థలో ఎంతమంది ఎప్పటి నుండి పని చేస్తున్నారు వాళ్లకి చెల్లిస్తున్న వేతనాలు పెరుగుతున్నదారులకు అనుగుణంగా వేతనాలు పెంచే విధంగా ఎంఈఓ జోక్యం చేసుకొని ప్రైవేటు విద్యాసంస్థలు సిబ్బంది సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు పనిచేస్తున్న సిబ్బంది సమస్యలతో పాటు అధిక ఫీజులు నియంత్రణ చేయాలని లేకుంటే సిఐటియు ఆందోళన కార్యక్రమం చేపడుతుందని హెచ్చరించారు.

## ఐటిడిఏ పీజీఆర్ఎస్‌కు 15 వినతులు



**సీతంపేట డిసెంబర్ 12 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 15 మంది గిరిజన ప్రజలు హాజరై తమ సమస్యలపై వినతులు సమర్పించారు. ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. మెలియాపుట్టి మండలం హీరాపురం గ్రామానికి చెందిన ఉమాశంకరరావు వ్యవసాయం నిమిత్తం చెక్ డ్యాం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. పాతపట్నం మండలం రంకిణి గ్రామానికి చెందిన జలారి సౌమ్య నర్సింగ్ కోర్స్ చదవడానికి ఆర్థిక సహాయం చేయాలని వినతి పత్రం సమర్పించారు. వీరఘట్టం మండలం పెద్దూరు గ్రామానికి చెందిన నిమ్మక నగేష్ పెద్దూరు, సింధునగరం, అచ్చుపువలస, గోపాలపురం మరియు సవర గోపాలపురం గిరిజన గ్రామాలను ప్రత్యేక గిరిజన పంచాయితీగా చేయాలని వినతిపత్రం సమర్పించారు. వీరఘట్టంకి చెందిన శ్రీలత అన్నవరం పిహెచ్ సీ నుండి మర్రిగూడ సచివాలయానికి డిప్యూటేషన్ వేయాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం బర్నగూడ గ్రామానికి చెందిన బిడ్డిక మోసే కిరాణా షాప్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. భామిని మండలం సన్నాయిగూడ గ్రామానికి చెందిన సవర సూరన్న కరెంటు స్తంభాలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. చింతలగూడ గ్రామానికి చెందిన ఊయక బుజ్జిబాబు పేపర్ ప్లేట్ మిషన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొత్తూరు మండలం పుల్లగూడ గ్రామానికి చెందిన నిమ్మక నీలమ్మ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ పోస్ట్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. కుసుమూరు గ్రామానికి చెందిన బిడ్డిక దేవి ఏఎన్ఎం పోస్ట్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం మెట్టుగూడ గ్రామానికి చెందిన సవర సుజాత వితంతు పింఛను మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఎస్.వి.గణేష్, ఈఈ రమాదేవి, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, ఆర్డీడబ్ల్యుఎస్ డీఈ ఈ రాధారాణి తదితర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంపీపీ రామారావు

**- గొల్లవానివలస పాఠశాలలోని విద్యార్థులకు దుప్పట్లు**

**- దాతలను అభినందించిన ఎంపీపీ రామారావు**



**గరుగుబిల్లి, డిసెం బర్ 12, మేజర్ న్యూస్ :** పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు దాతల సహకారంతో దుప్పట్లను అంద జేయడం అభినంద నీయమని మండల పరిషత్తు అధ్య క్షులు ఉరిటి రామారావు అన్నారు. మండలం లోని మరుపెంట పంచాయ తీ పరిధిలోని గొల్లవానివలస గ్రామం లోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతల అందజేసిన దుప్పట్లను ఎంపీపీ ఉరిటి రామా రావు శుక్రవారం శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీపీ రామారావు మాట్లాడుతూ గొల్లవానివలస గ్రామం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థు లకు దుప్పట్లు అందజేసిన దాతలను అభినందించారు. అదే విధంగా పాఠ శాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఈసందర్భంగా ఎంపీపీ రామారావు పేర్కొన్నారు. పాఠశాల లో బాత్ రూమ్ లు నిర్మాణంకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ రామారావును ప్రధానోపాధ్యాయులు బొత్స రవి కుమార్ కోరారు. ఈవిషయముపై ఎంపీపీ రామారావు మాట్లాడుతూ గొల్లవానివలస గ్రామంలోని పాఠ శాలలో బాత్ రూమ్‌లు నిర్మాణంకు అవసరమైన నిధులు మంజూరు చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, గ్రామస్తులు తూముల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో నూతన పద్ధతులు పాటించాలి

**- నార్త్ కోస్టల్ రీజనల్ థీమోటిక్ లీడ్ (ఆర్‌టిఎల్) కె.ప్రకాష్ - జి.హేమసుందర్, శ్రావణ్ కుమార్ నాయుడులు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంలో రైతులు నూతన పద్ధతులు పాటిం చాలని నార్త్ కోస్టల్ రీజనల్ థీమో టిక్ లీడ్ కె.ప్రకాష్ అన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నార్త్ కొస్టల్ రీజనల్ థీమోటిక్ లీడ్ కె ప్రకాష్ మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో రైతులకు పెట్టుబడులు పెరిగి దిగుబడులు తగ్గిపోవడానికి కారణం అవసరం ఉన్నా లేకపోయినా రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడం మాత్ర మేనని పేర్కొన్నారు. సహజ వనరులు అయిన పెంటగత్తం,గొర్రెల మందలు, కోళ్ళ గత్తం,ఎండిన ఆకులు, మొదలగునవి వినియోగించకపోవ డం వలన భూమిలో సేంద్రీయ కర్బనం శాతం తగ్గిపోయిందని, నేల నిస్సారంగా తయారయ్యిందన్నారు. పంటలలో జీవ వైవిధ్యం తగ్గిపోయిం దని,దీనికి కారణం మళ్ళీ పూర్వ వైభవం పూర్వీకులు చేసే సాంప్రదా య వ్యవసాయ విధానాలు పాటిం చాలన్నారు. ఈమేరకు ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతుందని, అందరూ రైతులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. నార్త్ కోస్టల్ టెక్నికల్ ఆఫీసర్ జి హేమ సుందర్ మాట్లాడుతూ భూమిని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించి ప్రతి రైతు అధిక దిగుబడులు సాధించి ,ఆర్థిక అభి వృద్ధి సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ప్రబంధుకులు(డి పియం)యం శ్రావణ్ కుమార్ నాయు డు మాట్లాడుతూ కమ్యూనిటీ రిసో ర్స్ పర్సన్ లు ప్రకృతి వ్యవసాయం లో నూతన సాంకేతిక పద్ధతుల పైన అవగాహన కలిగి ఉండాలని, 365రోజులు భూమిని కప్పి ఉంచే విధానం మరియు లాభాల గురించి తెలుసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూడా ప్రతి రోజు ఆదాయం పొందే విధంగా ప్రణాళి కలు చేసుకుని పంటలు పండించు కోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎఫ్ఏలు గొల్లు అన్నపూర్ణ, మాస్టర్ ట్రైనర్‌లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలు వ్యాపార వేత్తలు కావాలన్నదే లక్ష్యం

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పి డి ఎం సుధారాణి వెల్లడి - సంస్థాగత నిర్మాణంపై ముగిసిన శిక్షణా కార్యక్రమం**

**- ఏపిఎం అప్పలనాయుడు,సిసిలు తిరుపతిరావు,రామినాయుడు, చంద్రమోహన్**





**గరుగుబిల్లి, డిసెంబర్ 12 (మేజర్ న్యూస్) :** డ్వాక్రా మహిళలను లక్షాధి కారులుగా, వ్యాపార వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా సంస్థాగత నిర్మాణంపై వెలుగు సిబ్బందితో పాటు వివోఏలు, గ్రామైక్య సంఘాలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యా లయంలో సంస్థాగత నిర్మాణంపై వెలుగు సిబ్బందితోపాటు వివోఏలకు గ్రామైక్య సంఘాలకు నాలుగు రోజులు పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి పాల్గొన్నారు. ఈసందర్భంగా డిఆర్‌డి ఏపిడి ఎం.సుధారాణి మాట్లా డుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేయడం జరుగుతోందని, ఈనేపథ్యంలో డ్వాక్రా మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందితే తద్వారా కుటుంబ పరంగానే కాకుం డా. గ్రామం అభివృద్ధి చెందుతుం దన్న ఉద్దేశంతో సంస్థాగత నిర్మాణం పై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. రాబోయే ఐదు సంవత్స రాలలో వ్యక్తిగతంగా,కుటుంబ పరంగా,గ్రామం పరంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంస్థాగత నిర్మాణముపై తొలి విడత వెలుగు అధికారులకు శిక్షణా కార్యక్రమము నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. దీంతో మొదటి విడతగా సంస్థాగత నిర్మా ణంపై వెలుగు అధికారులకు శిక్షణ కార్యక్రమము పూర్తయిందన్నారు. డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్త లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని జీవనోపాధి యూనిట్లు ఏర్పాటుకు బ్యాంకు లింకేజీతో రుణాలు మంజూరు అయ్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నా మన్నారు. డ్వాక్రా మహిళలను కేవలం పొదుపు సంఘాల సభ్యులు గానే పరిమితం చేయకుండా వారిని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిది ద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు,కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి,కొప్పర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు"సముచిత"స్థానం





**"డొంకాడ"కు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టిన అధిష్టానం**

**పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న రామకృష్ణ**

**అభినందనలు తెలిపిన ఎంపీపీ రామారావు తదితరులు**

**అధిష్ఠానంకు కృతజ్ఞతలు తెలిపిన డొంకాడ రామకృష్ణ**

గరుగుబిల్లి, నవంబర్ 14, మేజర్ న్యూస్:పార్టీకి అందిస్తున్న సేవలకు గాను అరకు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి మరి యు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు డొంకాడ రామకృష్ణకు సముచిత స్థానం దక్కింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన.. అదే విధంగా డొంకాడ రామకృష్ణ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. తెలుగుదేశం పార్టీ అధి ష్టానం ఆదేశాలను తూచ తప్ప కుండా పాటిస్తూ జియ్యమ్మవలస మండలంలో పార్టీని మరింత బలో పేతం చేసేందుకు తన వంతు కృషి చేయడంతో పాటు పార్టీ కార్యక్రమా లను విజయవంతంగా నిర్వహించ డంలో తనదైన ప్రతిభ కనబరచడం తో డొంకాడ రామకృష్ణకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి వరించింది. పార్టీ అమలు చేస్తున్న కార్యక్రమాలతో పాటు పార్టీని ముందుకు నడిపించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో పార్టీ అధిష్టానం గుర్తించి అరకు పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డొంకాడ రామకృష్ణకు ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ పదవిని ఇవ్వాలని అధిష్టానం భావించి పదవిని కట్టబెట్టడంతో డొంకాడ రామకృష్ణపై మరింత బాధ్య త పెరిగింది. గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన తోయక జగదీశ్వరి విజ యంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేశారు. పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి కట్టబెట్టడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడుతో పాటు, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖమంత్రి నారా లోకేష్ స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఈసందర్భంగా డొంకాడ రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియమితులైన డొంకాడ రామకృష్ణకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం పురుషోత్త%శీ%నా యుడు,మరడాన తవిటినాయుడు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడ మీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), కోట భరత్ కుమార్ తో పాటు, రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ తదితరులు అభినందనలు తెలియ జేశారు.

# సరికొత్త షోలు, ఎపిసోడ్‌లు తో వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ప్రత్యేక కార్యక్రమాలు

**విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రముఖ టెలివిజన్ నెట్వర్క్ ఛానల్ వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ కార్టూన్ నెట్‌వర్క్ మరియు పీఓజీఓ ఛానల్స్ అద్భుతమైన కథనాలు ప్రత్యేక షో లు, ఎపిసోడ్ తదితర విభిన్న కార్యక్రమాలతో 2025 సంవత్సరంలో వీక్షకుల ముందుకు వచ్చినట్టు వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ప్రతినిధి తెలిపారు. ఏడాది ముగియున్న సందర్భంలో మాట్లాడుతూ క్రిస్మస్ సహా వరుసగా పండుగ వాతావరణం నెలకొనడంతో పిల్లలు మరియు కుటుంబాలు కోసం డిస్కవరీ కిడ్స్ లోని అభిమానుల అభిమానాల యొక్క తాజా ఎపిసోడ్‌లతో పాటు కొత్త షోలను విడుదల చేస్తున్నాయన్నారు. కార్టూన్ నెట్‌వర్క్ లో ఓం నోమ్ స్టోరీస్ అరంగేట్రం క్రిస్మస్ ఉత్సాహానికి తోడు, కార్టూన్ నెట్‌వర్క్ తన కొత్త షో ఓం నోమ్ స్టోరీస్‌ను ప్రారంభించడంతో అభిమానులందరికీ వినోద సీజన్‌ను ప్రారంభించనుందన్నారు. ఇది డిసెంబర్ 15న ప్రీమియర్ అవుతుందన్నారు. అదేవిధంగా పెయిజీఓ లో సూపర్ చార్జ్ ఫన్ సీజన్ పీఓజీఓ కొత్త కామెడీ షో ఓమి నంబర్ వన్ ప్రారంభంతో సంవత్సరాంతపు ఉత్సాహాన్ని తెస్తుందన్నారు. ఓమి నెంబర్ వన్ వీక్షకులకు హిందీ, తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడ భాషలలో అందుబాటులో ఉంటుందన్నారు. డిస్కవరీ కిడ్స్ టిటూతో పండుగ వినోదాన్ని అందిస్తుందని డిసెంబర్ 25 నుండి డిసెంబర్ 31 వరకు ప్రతిరోజూ ఉంటుందన్నారు. కార్టూన్ నెట్‌వర్క్ మరియు పీఓజీఓ తో క్రిస్మస్ వీక్ అద్భుతంగా ఉండబోతుందని, పండుగ ఉత్సాహానికి తోడు, కార్టూన్ నెట్‌వర్క్ డిసెంబర్ 25 నుండి జనవరి 2 వరకు ఉదయం 11:30 గంటలకు టీన్ టైటాన్స్ గో యొక్క సరికొత్త ఎపిసోడ్‌లను విడుదల చేస్తోందన్నారు. మరోవైపు పీఓజీఓ ప్రత్యేక టెలిఫీచర్లు మరియు క్రాస్‌ఓవర్ల శ్రేణిని ప్రదర్శిస్తోందని చెప్పారు. కార్టూన్ నెట్‌వర్క్, మరియు డిస్కవరీ కిడ్స్ లోని ఈ ఉత్తేజకరమైన కొత్త రిలీజ్ లు.




## టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్



**ఆమదాలవలస, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రతి వారం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలసలో టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించి, సంబంధిత శాఖ అధికారులకు పరిష్కరించాలని అందజేశారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజల నుంచి అధికంగా నూతన గృహాలు మంజూరుకు, నూతన పింఛన్లు మంజూరు కోసం దరఖాస్తులు వస్తున్నట్లు తెలిపారు. వీటికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో దృష్టికి గిరిజనుల సమస్యలు




**మెలియాపుట్టి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం లో గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల జనసేన నాయకులు లక్ష్మీపురం కిరణ్ కుమార్ కోరారు. ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో డి ఆర్ డిపోలు భవనాలు శిథిలావస్థకు చేరాయని వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని కోరారు. అలాగే గిరిజన రైతులకు ఉపయోగపడే చెక్ డ్యాములు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన గ్రామాలకు రహదారులు, విద్యుత్తు ,వైద్యం తో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ మేరకు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజా ధర్బార్ లో సీతంపేట ఐటీడీఏ పి.వో స్వప్నిల్ జగన్నాథ్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఆయనతోపాటు సవర. రాజు, సింహాద్రి, గణేష్ ఉన్నారు.

## పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయం

### – పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, డిసెంబరు 12, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌత శిరీష స్పష్టం చేశారు.పురపాలక సంఘ పరిధి 20 వ వార్డు నేతాజీ నగర్ లో శుక్రవారం సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలోగల ప్రతి వార్డును సమాన ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.అలాగే నాలుగవ వార్డు పద్మనాభపురం కాలనీ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద సుమారు 9.5 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే సమీప ప్రాంతంలో గల వెంకటేశ్వర కాలనీలో సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజీ కు శంకుస్థాపన చేశారు. కాలనీవాసులు ఎమ్మెల్యే శిరీష పనితనానికి మెచ్చుకొని ప్రతి వీధిలో గల ఆడపడుచులు ఆప్యాయంగా పలకరించి ఆమెకు స్వాగతం పలికారు.కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు స్థానిక తెదేపా నేతలు పీరికట్ల.విఠల్ రావు, బడ్డ నాగరాజు, లొడగల. కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, దువ్వాడ శ్రీకాంత్, పైల. చక్రధర్, గోళ్ళ చందర్రావు, సప్ప నవీన్, ఎం. నరేంద్ర కుమార్ తో పాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్పిసిలో జోనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన

### : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

### – పారిశ్రామిక ప్రమాదాల నివారణకు, త్వరితగతిన స్పందించేందుకు వినూత్న వ్యవస్థ

### – పోలీసు పెట్రోలింగ్ నిర్వహణ కోసం ఎం ఏ ఎస్ ఆర్ ఎమ్ వారిచే బొలెరో వాహనం అందజేత



**పరవాడ, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఈరోజు జేఎన్పిసి లోని ఎం ఏ ఎస్ ఆర్ ఎమ్ భవనంలో అత్యాధునిక జోనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించారు. ఫార్మా కంపెనీలలో ప్రమాదాలను సమన్వయంతో నివారించడానికి, అత్యవసర సమయాల్లో సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈ వినూత్న వ్యవస్థను ఏర్పాటు చేశారు.వ్యవస్థ పనితీరు – మాక్ డ్రిల్ ఈ కేంద్రం ద్వారా ఫైర్ బ్రిగేడ్, అంబులెన్సులు, క్రేన్స్, మరియు పోలీస్ బందోబస్తు వాహనాలు వంటి అత్యవసర సేవలు రియల్ టైమ్ పర్యవేక్షణలో ఉంటాయి. ఈ సందర్భంగా నిర్వహించిన గ్యాస్ లీకేజీ మాక్ డ్రిల్ విజయవంతమైంది. సమాచార పంపిణీ, ఇన్సిడెంట్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు, ఫైర్ బ్రిగేడ్ రాక, గ్యాస్ న్యూట్రలైజేషన్, క్షతగాత్రుల తరలింపు మరియు ఉద్యోగుల ఎవాక్యుయేషన్ వంటి అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ. పరిశ్రమల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే పరిశ్రమలు స్పష్టమైన సమాచారాన్ని అందిస్తే, ఫ్యాక్టరీస్ మరియు పోలీస్ శాఖల ద్వారా నిజమైన సమాచారం ప్రజలకు చేరి, అనవసర భయాందోళనలు కలగకుండా చూడవచ్చని తెలిపారు. జై ఎన్ పి సి లో పనిచేస్తున్న మైగ్రెంట్ లేబర్ వివరాలను పరిశ్రమలు సక్రమంగా నమోదు చేసుకోవాలని, అవసరమైతే పోలీస్ సహాయంతో బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ చేపట్టాలని ఆదేశించారు. ఇండస్ట్రీ ప్రతినిధులు కోరిన ట్రాఫిక్, పెట్రోలింగ్ సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసులకు పెట్రోలింగ్ వాహనం అందజేత శాంతి భద్రల పరిరక్షణలో భాగంగా, జిల్లా పోలీసులకు పెట్రోలింగ్ విధులు నిర్వహించేందుకు వారు వితరణగా ఒక బొలెరో వాహనాన్ని అందజేశారు. ఈ వాహనాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. పోలీసుల పనితీరుకు సహకారం అందించినందుకు ఎం ఏ ఎస్ ఆర్ ఎమ్ ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. పర్యవేక్షణ మరియు పాల్గొన్నవారు ఎస్పీ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ జోనల్ కమాండ్ సెంటర్, పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో అమలు చేయబడింది. క్లిష్ట సమయాల్లో ఈ వ్యవస్థ పనితీరును డీఎస్పీ వివరించారు. పరవాడ సీఐ ఆర్.మల్లికార్జున రావు మాక్ డ్రిల్ మరియు ఇతర ఏర్పాట్లను సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, బాయిలర్ ఇన్‌స్పెక్టర్ వీరభద్ర రావు, జేఎన్టీసీ ఎంఏ వైస్ ప్రెసిడెంట్ ఎన్.సూర్యప్రకాశ్ రావు, సెక్రటరీ జెట్టి సుబ్బారావు, విశాఖ ఫార్మా సిటీ ఎండీ డా. పి.పి.లాల్‌కృష్ణ, అచ్యుతాపురం సీఐ చంద్రశేఖర్, రాంబిల్లి సీఐ నర్సింగరావు, మరియు ఎంఏ ఎస్ఆర్ఎం ప్రతినిధి మునిరత్నం పాల్గొన్నారు.

## ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత



**నక్కపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర హోం శాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజవర్గ కన్వీనర్ శ్రీ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుఅందజేసారు. శుక్రవారంనక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజయ్యపేట, కారే లోవరాజు కు 32492 రూపాయల చెక్కు ను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, పిక్కి తాతీలు, మైలపల్లి ప్రసాద్, పిక్కి గోపి, చోడిపల్లి అప్పలరాజు,చోడిపల్లి కోదండరావు, యజ్జల లోవరాజు,పిక్కి కాశి, కారే పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో ఉంటూ కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వస్తున్న వారిపై చర్యలు తప్పవు




**మునగపాక, డిసెంబర్ 13 , మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ శు క్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మండలం లోని కొంతమంది వ్యక్తులు తమ స్వార్ధ ప్రయోజనాలు ప్రాబల్యం కోసం కూట మి నియమ నిబంధనలకు విరుద్ధంగా కూటమి లోని తెలుగుదేశం పార్టీ లోని కొంతమందిని ఇబ్బంది పెట్టడమే ధ్యేయంగా పని చేస్తూ స్థానిక శాసన సభ్యులు సుందరపు విజకుమార్ ప్రతిష్ట కు భంగం కలిగిస్తూ కూటమి ఐక్యత దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని,వారు తెలుగు దేశం పార్టీ కి పని చేయకుండా కూటమి అధికారం మొత్తం తమదే అన్నట్టు ప్రవర్తిస్తున్నారని,అటువంటి వ్యక్తులు తెలుగుదేశం పార్టీకి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగించే లాగా వ్యవహరిస్తున్నారని వారిని పార్టీ అధిష్టానం దూరంగా పెట్టడం జరిగింది. కానీ వాళ్లు అధికారులను బెదిరిస్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇబ్బందులు పెడుతూ కార్యకలాపాలు చేస్తున్నారు అలాంటి వారిని దూరంగా పెట్టాలని కూటమి అది నాయకులు కూడా వారి మీద చర్యలు తీసుకోవాలని మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ గా కోరుచున్నాను. అలా కాని పక్షంలో వారి మీద తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము ఇప్పటివరకు ఎంతో ఓపికతో సహనంతో మేము ఉండడం జరిగింది. ఇటుపైనఆలా ఊరు కోవద్దు అని మాకు మా పార్టీ అది నాయకత్వం సూచనలు చేసింది. కావున ఒక అధికార పార్టీ నాయకులుగా కార్యకర్తలుగా కూట మి ఐక్యత కు నష్టం కలిగించే వారిని మరియు కూటమి పేరుతో సంఘ వ్యతిరేక కార్య కలాపాలుచేసే వారిని క్షమించేది లేదని ఘాటుగా హెచ్చరిక జారీ చేస్తున్నామని పెంటకోట విజయ్ తెలిపారు.

## బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం




**పాయకరావుపేట, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** బాల్య వివాహ ముక్తి భారత్ బాల్యవివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ వందరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ కే.లలిత ఆధ్వర్యంలో బాలబాలికులకు బాల్యవివాహాల వల్ల అనర్ధాలు మొదలగు విషయాల పై అవగాహన కల్పించారు.సరైన వయసు వచ్చేంతవరకు వివాహం చేసుకోకుండా ఉండడమే కాకుండా తమ చుట్టుపక్కల వారిని కూడా చైతన్య పరుస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం,సిబ్బంది పాల్గొన్నారు.

## స్కిల్ హబ్ ఫ్యాకల్టీ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం

**నర్సీపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సీపట్నం స్కిల్ హబ్ యందు లిఅప్లికేషన్ డెవలపర్ - మొబైల్ & వెబ్ కోర్స్ బోధించుటకు ట్రైనర్స్ కావలెను. అప్లికేషన్ డెవలపర్ కోర్సు బోధించుటకుగాను ట్రైనర్ కావలెను. దీనికిగాను ఏదయినాకంప్యూటర్ డిగ్రీలో కనీసం 60% పర్సంటేజ్ తో పాటుగా అప్లికేషన్ డెవలపర్ లో 5 సంవత్సరాల అనుభవం ఉన్నవారికి మొదటిగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. కావున అర్హత కలిగిన అభ్యర్థులందరూ డిసెంబర్ 16 వ తేదీ అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో స్కిల్ హబ్ నందు హాజరు కాగలరు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాజు తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ వితరణ



**దేవరాపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు డివిఎస్ వి ప్రసాద్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. 2026 మార్చిలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ ను హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ మరియు రాజ్యసభ సభ్యులు డా. బండి పార్థసారథి రెడ్డి సహకారంతో అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రసాద్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని అందిపుచ్చుకొన్న విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు పెద్దాడ వెంకట రమణ, శ్రీనివాసరావు, మహేశ్వరరావు, మాధవరావు, త్రినాధ్, పద్మావతి, కొండమ్మ, శ్యామల తదితరు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో తెల్లవారుజామున కారు దగ్ధం



**నర్సీపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలోని ఎనిమిదవ వార్డు రామారావుపేటలో వీఆర్వో బొంతు కుమార్ కు చెందిన కారు పార్కు చేసి ఉండగా శుక్రవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా మంటలు అంటుకొని దగ్ధమైంది. స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న పట్టణ సీఐ షేక్ గఫూర్ సంఘటన స్థలానికి చేరుకొని దగ్ధమైన కారును పరిశీలించారు. స్థానికులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఘటనపై విచారణ చేస్తున్నామని పట్టణ సీఐ తెలిపారు. ఇంటి ముందు రోడ్డుపై పార్కు చేసి ఉన్న కారు అకస్మాత్తుగా ఎలా దగ్ధమైందో కారణం తెలియలేదని, పోలీసులు విచారణ చేపడుతున్నారని కారు యజమాని బొంతు కుమార్ తెలిపారు.

## టిడిపి కార్యకర్తలపై వేధింపులను మంత్రి నారా లోకేష్‌కు ఫిర్యాదు

**మునగపాక, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు కలిశారు . ఈ సందర్భంగా యలమంచిలి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పడుతున్న కష్టాలు మరియు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక నివేదిక రూపంలో అందజేయడం జరిగింది. ముఖ్యంగా మునగపాక మండలంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పై జరుగుతున్న అన్యాయాలు మరియు అక్రమ కేసులు కోసం మండల నాయకులు చేసిన తీర్మానంను మా యువ నాయకులు నారా లోకేష్ కి అందించడం జరిగింది. దీనిపై నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలోనే దీనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని భీమర శెట్టి శ్రీనివాసరావు తెలిపారు.



## ఘనంగా ప్రముఖ వైద్యులు డా.రాజశేఖర్ 68వ జన్మదిన వేడుకలు



**నర్సీపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో నాలుగు దశాబ్దాలుగా వైద్య సేవలు అందిస్తున్న సుప్రసిద్ధ సీనియర్ వైద్యులు డాక్టర్ పి ఎస్ వి రాజశేఖర్ జన్మదిన వేడుకలు పట్టణ ప్రముఖుల సమక్షంలో శు క్రవారం అట్టహాసంగా నిర్వహించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలలో పార్టీలకు అతీతంగా పట్టణ ప్రముఖులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి ఆయన అభిమానులు తరలి రావడంతో ఆసుపత్రి ప్రాంగణం సందడి నెలకొంది. నాలుగు దశాబ్దాలుగా నర్సీపట్నంలో వైద్య సేవలు అందిస్తున్న ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో తన వంతు కృషి చేశారు. ఒక వైద్యుడిగా కాక మంచి వ్యక్తిగా అందరికీ ఆయన అభిమాన పాత్రుడయ్యారు. ఆయనకు శు భాకాంక్షలు తెలిపిన ప్రముఖులలో అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహామూర్తి, సీనియర్ నాయకులు గుడబండి నాగేశ్వరరావు (జి ఎన్ ఆర్ ), ధనిమిరెడ్డి నాగు, భాషా, వెంకటరెడ్డి, కర్రి గోవింద్, సిద్ద, లెక్కల నూకరాజు, నాతవరం మండలం నుండి వై సందీప్, లాలం వామాల నాయుడు, మర్రి నరేష్, ముత్తా మహేష్ తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక ఆఫర్లను ప్రకటించిన ఏసీటీ ఫైబర్‌నెట్

**విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** భారతదేశంలో అగ్రగామి ఇంటర్నెట్ సేవలందించే సంస్థల్లో ఒకటైన ఏసీటీ ఫైబర్‌నెట్, ఆంధ్రప్రదేశ్ అంతటా తన నెట్ వర్క్ అనుసంధానాలను మెరుగుపరుస్తూ ప్రత్యేక హై స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ ఆఫర్లు తీసుకొచ్చింది. ఇప్పుడు వినియోదారులకు దీర్ఘకాలిక ప్లాన్లపై ప్రత్యేక డిస్కౌంట్‌లు పొందొచ్చు. ఈ ఆఫర్ల ద్వారా రాష్ట్రంలోని గృహాలు, వ్యాపారాలకు ఏఐ ఆధారిత స్మార్ట్ వైఫై మరింత సులభంగా, ప్రయోజనకరంగా అందుబాటులోకి రానుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కస్టమర్లు 6 నెలల ప్లాన్లపై 5 శాతం డిస్కౌంట్, 12 నెలల ప్లాన్లపై 10 శాతం డిస్కౌంట్ ఇది అన్ని బ్రాడ్‌బ్యాండ్ స్పీడ్‌లకు వర్తిస్తుంది. ఏసీటీ ఫైబర్‌నెట్ యొక్క ఏఐ ఆధారిత స్మార్ట్ వైఫై, ఇంటెలిజెంట్ డేటా పరిమాణం, మేనేజ్‌మెంట్, విస్తృత కవరేజ్, మరియు అనేక పరికరాల మధ్య సులభమైన అనుసంధానాన్ని (కనెక్టివిటీని) అందిస్తుంది. దీని ద్వారా ఇళ్లకు, వ్యాపార సంస్థలకు మరింత స్మార్ట్ మరియు నమ్మకమైన ఇంటర్నెట్ సేవలు లభిస్తుంది. ఏట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రవి కార్తిక్ మాట్లాడుతూ"ఏసీటీ ఫైబర్‌నెట్ మా ఏఐ ఆధారిత స్మార్ట్ వైఫై ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటికి పండుగ ఉత్సాహాన్ని తీసుకురావడంలో ఆనందంగా ఉంది. ఈ స్పెషల్ ఆఫర్లు అందరికీ అధిక వేగం గల, నిరంతరాయమైన ఇంటర్నెట్‌ను మరింత సులభంగా మరియు చవకగా అందించడానికి రూపొందించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమం గృహాలు, వ్యాపారాలు పరస్పరం అనుసంధానంగా ఉండేందుకు, కలిసి సంబరాలు జరుపుకునేందుకు, మరియు నిజమైన స్మార్ట్ ఇంటర్నెట్ అనుభవాన్ని పొందేందుకు తోడ్పడుతుందని చెప్పారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**- సత్వర పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి**

**- ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి పి.అంబేద్కర్**

**- పిజిఆర్ఎస్ కు 127 అర్జీలు**



**పాడేరు, డిసెంబరు 12, మేజర్‌న్యూస్:** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 127 వినతులు వచ్చాయి. శుక్రవారం ఉదయం ఐటీడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు ఐటీడిఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు వచ్చిన అర్జీదారులు. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి తో పాటు.. పాడేరు ఆర్డివో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి సేవా అభ్యర్ధనకు ప్రతిస్పందన ఎంత సమయం పడుతుందో ఆ గడువు లోపు పూర్తి చేయాలని , త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు. అర్జీదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని , అర్జీలు నేటికి పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కి కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap. gov. in ( మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ ) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని హుకుంపేట మండలం మఠం పంచాయతీ బొందల మామిడి గ్రామానికి చెందిన తమర్బ . శైలజ , టి . చిలకమ్మ గ్రామంలో బోరు పాడైనందున కొత్త బోరు వేయాలని, కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయనీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు డుంబ్రిగుడ మండలం సాగర పంచాయతీ సాగర గ్రామానికి చెందిన కొర్ర. తౌడమ్మ , సర్పంచ్ , సిహెచ్. నాగేశ్వరరావు పంచాయతీ కి చెందిన ఏడు గ్రామాలు వన బంధ , కుసుమ గూడ , బల్లి గెడ్డ , గద్య గూడ , పొడ్డ గూడ, బల్య గూడ లలో చెక్ డ్యామ్ ల నిర్మాణాలు చేపట్టాలనీ వినతి పత్రం సమర్పించారు పాడేరు మండలం పాడేరు పంచాయతీ పి. గొందూరు గ్రామానికి చెందిన వి. మూర్తి గ్రామంలో లో వోల్టేజి సమస్య ఉందని కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయవలసిందిగా విన్నవించారు పెదబయలు మండలం గంపరాయి పంచాయతీ కాగుల , గలగండ పంచాయతీ సిరసపల్లి గ్రామాలకి మత్స్య గెడ్డ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలనీ సుసాగ్ చిరు ధాన్యాల చెల్లెళ్ళ సంఘం(ఎఫ్ పి వో ) సభ్యులు కోరారు జి . మాడుగుల మండలం గెమ్మలి పంచాయతీ భూం బొడ్డు గ్రామానికి చెందిన కొర్ర . చిన్నారి , పుట్టె . కొండమ్మ కుట్టు మిషన్ లో తర్ఫీదు పొందామని ఇతరులకు నేర్పించడానికి బృతి పొందడానికి చేయూతనివ్వాలనీ అర్జీ సమర్పించారు పెదబయలు మండలం లక్ష్మి పేట పంచాయతీ చద్ది మామిడి గ్రామానికి చెందిన వడ్డే.నాగేంద్ర కుమార్ గ్రామంలో సి సి రోడ్ల నిర్మాణం చేపట్టమని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.బి.కె.పరిమళ , జిల్లా విద్యా శాఖాదికారి కె.రామకృష్ణారావు, డిఆర్డిఎ పిడి వి.మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బిఎస్ నంద్, జిల్లా ఖజానా లెక్కల శాఖ అధికారి ఆర్ ప్రసాద్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్మోహనరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి. రమణ రావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి దేవేంద్రుడు, జిల్లా పంచాయతీ అధికారి కె.పి. చంద్ర శేఖర్ మరియు ఇతర జిల్లా అధికారులు, పలు మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు. జారీ: జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, అల్లూరిసీతారామరాజు జిల్లా (పాడేరు)

# దివ్యాంగులకు సకల సౌకర్యాలు



**అరకులోయ, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు(దివ్యాంగులు) సకల సౌకర్యాలు కల్పిస్తుందని మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాధరావు తెలిపారు.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు(దివ్యాంగులు) శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు.అల్లూరి జిల్లా సహిత విద్యా విభాగం, అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఇక్కడ మెడికల్ అసెస్మెంట్ క్యాంపు ఏర్పాటు చేశారు. అరకులోయ నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 250 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రత్యేక వైద్య శిబిరానికి వారి తల్లిదండ్రులు,బంధువులు తీసుకువచ్చి వైద్య పరీక్షలు జరిపించారు.వైద్య పరీక్షల అనంతరం దివ్యాంగులకు రసీదులు అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల ఆదుకుంటుందన్నారు.వైద్య పరీక్షలు జరిపించుకొని రసీదు పొందిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రానున్న రోజుల్లో ఉపకరణాలు అందజేస్తామని ఆయన చెప్పారు.ఈ మేరకు రసీదులను భద్రపరిచి ఉండాలన్నారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం భవిత పేరుతో పలు మండల కేంద్రాల్లో పాఠశాలలు నెలకొల్పినట్టు మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సహిత విద్యాధికారి కె. భాస్కరరావు,స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. మోహన్ రావు, స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వాసుదేవ్,రమేష్, పద్మ, మాణిక్యం(మేరీ)శ్యాంసుందర్, బలరాం,ఐదు మండలాల భవిత రిసోర్స్ పర్సన్లు అజయ్, కిరణ్, శ్రీనివాసు, కళ్యాణి, సునీత, భవాని, ఫిజయోథెరపిస్ట్ పద్మకుమారి, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన పోలీస్ కానిస్టేబుల్స్‌కు సన్మానం




**అరకులోయ, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** నూతన పోలీస్ కానిస్టేబుల్స్ ను అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల కొత్తగా పోలీస్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగాలు సాధించిన వారికి స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సాలువా కప్పి సత్కరించారు. అరకులోయ పోలీస్ స్టేషన్లో 12 మంది, డుంబ్రిగుడ పోలీస్ స్టేషన్ లో 8 మంది,అనంతగిరి పోలీస్ స్టేషన్లో నలుగురు కొత్తగా పోలీస్ కానిస్టేబుల్స్ గా నియమితులయ్యారు.సన్మాన కార్యక్రమం అనంతరం కొత్త పోలీస్ కానిస్టేబుల్స్ కు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి విధులు, బాధ్యతల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. మోహన్ రావు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు కిండంగి.రామారావు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలు పిపిపి విధానాన్ని తీసుకువచ్చి కార్పొరేట్లకు కట్టబెడితే సహించం

**- సిపిఐ పార్టీ జాతీయ నాయకులు : జేవి సత్యనారాయణమూర్తి**



**పాడేరు, డిసెంబరు 12, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఐ పార్టీ జిల్లా సమితి సమావేశం మోదకొండమ్మ గుడి వద్ద సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ పార్టీ జాతీయ సమితి నాయకులు జెవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి పి పి పేరుతో ప్రైవేటు కంపెనీల కార్పొరేట్లకు అప్పచెపితే సహించబోమని పి పి పి పేరుతో జరుగుతున్న ప్రైవేటీకరణను ఆపాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతుంటే వాటిపై మాట్లాడకుండా పార్లమెంటులో అనవసరమైన చర్చ జరుగుతుందని, ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగము మారుస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తున్నారని, భారత రాజ్యాంగం మార్చి మనుధర్మం ప్రజలకు రుద్దే కుటీలో ప్రయత్నాలు చేస్తున్నారని వారన్నారు. అదేవిధంగా ఇండిగో విమానాయ సంస్థ రద్దు చేస్తూ సామాన్య ప్రజానీకానికి అనేక ఇబ్బందులు పెడుతున్నారని, మరియు ఆదివాసీ ప్రాంతంలో ఖనిజ సంపద దోచుకొని పోవడానికి, మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసులను చంపుతున్నారని, మావోయిస్టు అగ్రనేత హిడ్మా ను కూడా పట్టుకొని హత్య చేశారని ఇది కేవలం ఆదివాసి ప్రాంతం అడవులన్నీ అంబానీ, అదానికి కట్టబెట్టడం కోసమే ఇలాంటి అత్యలు కొనసాగిస్తున్నారని, ఈ దేశంలో నిరుద్యోగ సమస్య, పేదవాడికి విద్య వైద్యం అందించాలని ఒక డెడ్ లైన్ పేరుతో ప్రభుత్వ పాలన సాగిస్తే మంచిది తప్ప ఆదివాసులను అడవుల నుండి గెంటివేయాలనే కుటిల ప్రయత్నాలు మానుకోవాలి ఏ ప్రభుత్వమైనా ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి నాయకులు బాలేంపల్లి వెంకటరమణ, సిపిఐ సీనియర్ నాయకులు పోతురాజు, కుంజ రామ్మోహన్, కూడా రాధాకృష్ణ, కుమార్, సింహాచలం,రాజు బాబు, అమర్. వివిధ మండలాల నుండి పాల్గొన్న సిపిఐ పార్టీ నాయకులు.

# ముగిసిన నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీలు



**నరసన్నపేట, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలలో ఓవరాల్ ఛాంపియన్గా మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలిచింది. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ పోటీలలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల మండల స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఏపీ మోడల్ పాఠశాల ఈదులవలస విద్యార్థులు జూనియర్స్ విభాగము నుండి 7వ తరగతి చదువుతున్న ఎం. జ్ఞాన సాయి 400 మీటర్స్ ఫస్ట్ ప్లేస్, 800 మీటర్స్ సెకండ్ ప్లేస్, 1500 మీటర్స్ సెకండ్ ప్లేస్ తో ప్రజలు చాటాడు. సీనియర్ విభాగం నుండి 9వ తరగతి చదువుతున్న కె.భరత్ కుమార్ 800 మీటర్స్ సెకండ్ ప్లేస్,1500 మీటర్స్ సెకండ్ ప్లేస్ సాధించారు. 10వ తరగతి చదువుతున్న డి. మణికంఠ 400 మీటర్స్ సెకండ్ ప్లేస్, 3000 మీటర్స్ సెకండ్ ప్లేస్ లో నిలిచి ప్రతిభ చాటారు. వీరిని మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పిడి ఎమ్. నీలం అభినందించారు.

# మునగపాకలో రిలే నిరాహార దీక్షలు



**మునగపాక, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని శుక్రవారం నాడు ఉమ్మలాడ, కుమార్ పురం, పల్లపు ఆనందపురం పంచాయతీల ప్రజలు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు, వీరిని పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ,జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, వీరందరికీ పూలదండలు వేసి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తూ, రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు, ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా, నిరంకుశంగా, పాలన సాగిస్తుందని,ప్రజల అభిప్రాయం, ప్రజా సేకరణ,గ్రామసభలో పంచాయతీ తీర్మానంలేకుండానే మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో చేర్చడం అన్యాయమని, కూటమి ప్రభుత్వం పునరాలోచనా చేసి ఈ చర్యను విరమించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు దిమ్మల అప్పారావు, బి శెట్టి గంగప్పలనాయుడు, కర్రీ పెద్దబ్బాయి, కాండ్రేగుల నూకరాజు, బొడ్డేడ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మొల్లేటి నారాయణరావు, బొడ్డేడ బుజ్జి,ఇల్లా నాగేశ్వరరావు, పెతకం శెట్టి రామ జోగినాయుడు, మల్ల సంజీవరావు,పిట్ట చిన్న మంగారెడ్డి, మండల వైసిపి యువజన అధ్యక్షులు,, మొల్లేటి వినోద్, మొల్లేటి అచ్చం నాయుడు, పల్లి అప్పలనాయుడు, సత్తిబాబు, ఉప సర్పంచ్ మందా రాము,మండల వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు,,తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే బాల్య వివాహాలను అరికట్టడం సాధ్యపడుతుందని

**– స్థానిక స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిని జి .ఎర్రయ్యమ్మ**



**వి మాడుగుల, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** శుక్రవారం మాడుగుల బ్రాహ్మణ వీధిలో గల విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి జి ఎర్రయ్యమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలను చేయడం చట్టరీత్యా నేరమని, అంతేకాకుండా, వివాహం చేసుకున్న వారి జీవితాలు అధోగతి పాలు కాక తప్పదని, గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాలు, పట్టుదల కారణంగా ఈ బాల్యవివాహాల పై కొంతమంది మక్కువ చూపిస్తున్నారని, ఇటువంటి విషయాలను మీలో ఎవరికైనా తెలిస్తే తమ సమీపంలో గల పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వగలరని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రిన్సిపల్ పి. కొండలరావు, ఈశ్వరరావు, ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు షేక్ హసీనా, వి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాలంపల్లి ఎంపీపీ స్కూల్లో దాట్ల వెంకట కృష్ణంరాజు ఆర్థిక సాయంతో పిల్లలకు ప్లేట్లు పంపిణీ



**వి మాడుగుల, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** వి మాడుగుల మండలం లో జాలంపల్లి పంచాయతీ జాలం పల్లి గ్రామంలో దాట్ల వెంకట కృష్ణంరాజు, దంపతులు మెహెర్ కుమారి ఆర్థిక సహాయంతో జాలంపల్లి ఎంపీపీ స్కూల్లో సుమారుగా 70 స్టీలు ప్లేట్లు పంపిణీ చేశారు వీరు వివరాల్లోకి వెళితే కాకినాడ నుండి జాలంపల్లి గ్రామంలోకి వ్యవసాయం మీద ఇష్టంతో సుమారుగా 10 సంవత్సరాల క్రితం ఈయన కాకినాడలో లెక్చలర్ గా రిటైర్మెంట్ అయి వ్యవసాయం మీద మక్కువతో జాలంపల్లిలో వ్యవసాయం చేస్తూ ఎవరు ఏ అవసరానికి వచ్చిన నేనున్నానంటూ ఆర్థిక సహాయం చేస్తూ కరోనా లో కూడా ఈయన 100 మంది కి పైగా ఉపాధి కల్పిస్తూ వారికి ఎనలేని సేవలు అందించారు ఎవరికి ఏ అవసరం వచ్చినా మాకు అవసరం ఉందని ఆయన దగ్గరికి వస్తే వెంటనే అవసరాన్ని తీర్చి సంతోషంగా పంపించేవారు ఈయన కు జాలంపల్లి స్కూల్ లో స్కూల్ పిల్లలకు కంచాలు బాగో పోవడం చూసి ఇబ్బందిగా ఉందని ఒక రిపోర్టర్ ద్వారా ఆయన దృష్టికి రాగా వెంటనే ఆయన వాళ్లకి నేను కంచాలు ఇస్తానని మాట ఇచ్చి ఈరోజు పిల్లలు అందరికీ కంచాలు ఇచ్చి పిల్లలకు ఇలా ఉండాలని ఆయన రెండు నిమిషాలు పిల్లలతో మాట్లాడారు నేను తాటాకులు పాకలో చదువుకొని ఉన్న త స్థాయికి ఎదిగి లెక్చరర్ అయ్యానని నా పిల్లలు అమెరికాలో ఉన్నారని నేను రిటైర్మెంట్ అయి నిరుపేదలకు నా వంతు సహాయం నేను చేస్తున్నానని మీరు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదిగి మన గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకొస్తార ని ఆయన అన్నారు ఓ లక్ష్యంతో చదువుకొని లక్ష్యం చేరుకునే వరకు పట్టుదలతో చదువుకోవాలని పిల్లలకు ఉపన్యాసించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వి మాడుగుల ఎస్టీ సెల్ అధ్యక్షులు గనుతూరి శ్రీహరి పడాల్ (చిన్ని)జాలంపల్లి పంచాయతీ టిడిపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాణం భీమన్న దొర స్కూల్. హెచ్ఎం పాలవెల్లి. గోవింద మాస్టర్. ఆనంద మాస్టర్ లక్ష్మీ టీచర్ స్కూల్ కమిటీ చైర్మన్ పల్లా సత్తిబాబు. కోన చంటి నాయకులు స్కూల్ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ హబ్ ఫ్యాకల్టీ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం




**నర్సీపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సీపట్నం స్కిల్ హబ్ యందు లిఅప్లికేషన్ డెవలపర్ –మొబైల్ & వెబ్ కోర్స్ బోధించుటకు ట్రైనర్స్ కావలెను. అప్లికేషన్ డెవలపర్ కోర్సును బోధించుటకుగాను ట్రైనర్ కావలెను. దీనికిగాను ఏదయినాకంప్యూటర్ డిగ్రీలో కనీసం 60% పర్సంటేజ్ తో పాటుగా అప్లికేషన్ డెవలపర్ లో 5 సంవత్సరాల అనుభవం ఉన్నవారికి మొదటిగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. కావున అర్హత కలిగిన అభ్యర్థులందరూ డిసెంబర్ 16 వ తేదీ అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో స్కిల్ హబ్ నందు హాజరు కాగలరు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాజు తెలియజేశారు.

# ఆసుపత్రి కార్మికులు కనీస వేతనం అములు చేయాలి

**– జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ డిమాండ్**



**అనకాపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** జిల్లాలోగల జిల్లా, ఏరియా,సామాజిక ఆసుపత్రిలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం జీవో ప్రకారం కనీస వేతనం అములు చేయాలనీ ఎ.పి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ %ఉ% వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించి డీసీహెచ్ శ్రీనివాసరావు, సూపరడెంట్ కృష్ణరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ జీవో 138 ప్రకారం శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి రూ.16000/- వేతనంలో కార్మికుని పిఎఫ్, ఈఎస్ఐ వాటగా రూ.2040లు మినహాయించి రూ.13960/- ప్రతినెలా ఏడవ తేదీ లోపు చెల్లించాల్సి ఉంది. అలాగే సూపర్వైజర్లకు రూ. 21వేలు వేతనం చెల్లించాల్సి ఉంది. కానీ ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంగించి వేతనాలు చెల్లిస్తున్నారు అని తెలిపారు. కార్మికులకు చట్టప్రకారం ఉద్యోగ నియామక పత్రం ఇవ్వాలి. అలాగే సం.కి 3 జతల యూనిఫామ్, నెలకు 4 వారాంతపు విశ్రాంతి దినములతో పాటు సం.కి 15 సాధారణ మరియు 15 రోజులు వేతనంతో కూడిన సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య సంస్థలలో రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా షిఫ్ట్ విధానం అమలు చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బి. రవికుమార్, ఆసుపత్రి కార్మికులు వడ్డాది పోలరావు, వడ్డాది అప్పలరాజు, నూకరాజు, ఎర్రం శెట్టి వెంకట లక్ష్మి, వర లక్ష్మి, జ్యోతి, నాగమణి, పద్మావతి, జగన్నాధం రావు, స్వాతి దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ మార్పుపై పంచాయతీల్లో తీర్మానించాలి



**మునగపాక, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 13 మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో ఎం ఉషారాణిని, అనకాపల్లి వైసిపి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచులు, కలిసి మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో చేర్చవద్దని, యధావిధిగా అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే ఉంచాలని పంచాయతీల్లో గ్రామసభల ద్వారా తీర్మానం చేయుటకు కొన్ని పంచాయతీల సెక్రటరీలు సహకరించలేదని ఎంపీడీవో ఎం ఉషారాణి దృష్టికి తీసుకువచ్చారు, ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ మార్పు ఒక్క వైసీపీ పార్టీకే సమస్య కాదని, అన్ని పార్టీల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజలకు, ఇబ్బంది అని అన్నారు, జిల్లా పంచాయతీ అధికారి ఈ సందీప్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎంపీడీవో ఏం ఉషారాణి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు కాండ్రేగుల నూకరాజు, ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగ అప్పలనాయుడు, సుందరపు తాతాజీ, కారుకొండ రాజు, చదరం నాయుడు, ఉప సర్పంచ్ మందా రాము, తదితరులు పాల్గొన్నారు

## ఐతం లో ముగిసిన ఎఐసిఈఎమ్‌టిఏ-2025 కార్యక్రమం



**టెక్కలి, డిసెంబరు 12, మేజర్‌న్యూస్:** 12 సమీపంలోని ఐతం లో నిర్వహించిన ఎమ్ టి ఎ-2025 రెండవ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ మెటీరియల్స్ ఫర్ టెక్నాలజికల్ అప్లికేషన్స్ ఇంటిగ్రేటింగ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విజయవంతంగా ముగిసిందని డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సుకు వివిధ దేశాల నుండి పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామిక నిపుణులు పాల్గొని తాజా పరిశోధనలు, అభివృద్ధి చెందుతున్న పదార్థాలు, ఎ.ఐ డేటా సైన్స్ అన్వయాలు వంటి అంశాలపై188పేపర్లు అందగా,110 పేపర్లు ను ఎంపిక జరిగాయి. పరిశోధనా పత్రాలను సమర్పించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ విశ్వవిద్యాలయం జె ఎన్ టి యు విజయనగరం డైరెక్టర్ ఆర్ అండ్ బి డా. జి. స్వామినాయుడు హాజరై విద్యార్థులు, పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్ టి ఎ-2025 వంటి అంతర్జాతీయ సదస్సులు ఇంజినీరింగ్ విద్యకు నూతన దిశలను చూపుతున్నాయన్నారు. ఎమర్జింగ్ మెటీరియల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు భవిష్యత్తు టెక్నాలజీలకు బాటలు వేస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు పరిశోధనాభిముఖంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకార్యదర్శి ఎల్ ఎల్ నాయుడు, ప్రిన్సిపాల్ డా. ఎ. ఎస్. శ్రీనివాసరావు, డీన్ డా. డి. శ్రీరాములు, డా బి వి రమణ, డా నరేష్ తంగుడు, డా రత్నమణి, డా ఎమ్ రమణయ్య,డా జయంతి, డా సంతోషకుమార్ లు సమన్వయ ము చేశారు.అన్ని విభాగా లు కు చెందిన హెచ్ ఒ డి లు, బోధన సిబ్బంది,పరిశోధకులు పాల్గొన్నారు. సదస్సును విజయవంతం చేయడంలో అన్ని విభాగాల సహకారం లభించిందని నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడా స్ఫూర్తి, స్నేహభావాన్ని పెంపొందించుకోవాలి

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, డిసెంబరు 12, మేజర్‌న్యూస్:** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పాటు స్నేహ భావాన్ని పెంపొందించుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న 76వ పలాస నియోజకవర్గ అంతర పాఠశాలల బాల బాలికల ఆటల పోటీలలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు.రెండవ రోజు బాలురకు కబడ్డీ,వాలీబాల్,కోకో,బాల్ బ్యాట్మెంటన్, టెన్నికాయిట్,బ్యాడ్మింటన్,అలాగే బాలికలకు అథలిటిక్స్ సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో పోటీలు జరిగాయి.నేటితో క్రీడలు ముగిసిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి హేమారావు,ఎంపీడీవో ఎన్ రమేష్ నాయుడు, ఎస్ఎంసి చైర్మన్ బి లక్ష్మీపతి, సర్పంచ్ డి పద్మావతి,ఎంపీటీసీ డి మోహన్ రావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ హేంబాబు చౌదరి,ఎంఈఓ బి.వెంకటరమణ,గ్రామ పెద్దలు జయరాం చౌదరి, చక్రవర్తి,ఉపేంద్రరావు, నీలారావు, అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య,కె హరిబాబు,పి గజేంద్ర,జె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక భారం లేకుండా అందరికీ ఆరోగ్య సంరక్షణ



**శ్రీకాకుళం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రతి ఒక్కరూ నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా చూడటమే విశ్వజనీన ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం ప్రధాన లక్ష్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ కె. హరిబాబు స్పష్టం చేశారు. ఆరోగ్యం కోసం చేసే ఖర్చుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో ప్రజలు తీవ్ర పేదరికంలోకి నెట్టబడుతున్నారని, కనీసం సగం మందికి ఇప్పటికీ అవసరమైన వైద్య సేవలు అందడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సింగపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఎన్ఎంలకు, ఇతర సిబ్బందికి శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ జి. ఇందిరాప్రసాద్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ లిల్లీ పాల్గొన్నారు.

# కాంప్రమైజ్ కాలేము



సంతబొమ్మాలి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్: సేఫ్టీ విషయంలో కాంప్రమైజ్ అయితే ప్రమాదం బారిన పడతామని ,ఈ విషయంలో కాంప్రమైజ్ కాలేమని పోర్టు అధికారులు తేల్చి చెప్పేశారు. సముద్రంలో డ్రీజిగింగ్ అయ్యే సమయంలో బోట్లు వస్తే ప్రమాదం జరుగుతుందని దీంతో ఇద్దరం బాధపడవలసి వస్తుందని పోర్ట్ అధికారులు తెలియజేశారు.డ్రీజిగింగ్ చేసే ప్రాంతంలో కాకుండా మిగతా సముద్రంలో వేట చేసుకోండి అని అన్నారు.డ్రీజిగింగ్ జరిగే సమయంలో ఆ ప్రాంతానికి బోట్లు వస్తే క్షణాల్లో ముక్కలు ముక్కలు అయిపోతాయని అన్నారు. మీ సమస్యను పోర్టు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని మత్స్యకారులకు తెలియజేశారు. చేపలు పడే సీజనని ఈ సమయంలో చేపలు వేటాడకూడదు అంటే ఎలా అంటూ మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. వేటాడే సమయంలో డ్రీజిగింగ్ మీరు ఆపాలని యాజమాన్యాన్ని కోరారు. చేపల వేట కోసం చావు రేవుకైనా సిద్ధమని మత్స్యకారులు తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్కర నాయకులు అడ్ల రాజేష్, ఏ పోతయ్య, కారాడ చిన్నబాబు, కారడ పోతయ్య, కారాడి చిన్నయ్య, జిల్లా మత్స శాఖ జెడి సత్యనారాయణ, ధర్మరాజు పాత్ర, మెరైన్ సీఐ రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి సందేశాన్ని ఇచ్చిన అఖండ 2..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** అఖండ 2 సినిమా ప్రపంచానికి ఒక సందేశాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్థానిక శ్రీదేవి సినిమా థియేటర్లో శుక్రవారం సినిమా తిలకించిన ఆయన మాట్లాడుతూ ధర్మం గతి తప్పినప్పుడు పరమశివుడు మానవుని రూపంలో అవతరించి హైందవ ధర్మాన్ని కాపాడుతారనే సందేశం ఈ చిత్రం ద్వారా నిరూపితమైందని బాలకృష్ణ అపురూప నటనతో సినిమా ఆధ్యాంతము రతి కట్టించిందని, దర్శకులు అత్యంత ప్రతిభతో మంచి సినిమాలు ప్రజలకు అందించారని ఎమ్మెల్యే అన్నారు. దైవభక్తి దేశభక్తి, హైందవ ధర్మం కోసం దేశ ధర్మం కోసం సనాతన ధర్మాన్ని నిలబెట్టడం కోసం దర్శకుడు అత్యంత ప్రతిభతో నిర్మించిన చిత్రంలో బాలకృష్ణ పాత్ర పోషించిన విధానము అమోఘము అద్భుతం అని ఎంతటి మంచి చిత్రాన్ని అందించిన దర్శక నిర్మాతలకు హీరో బాలకృష్ణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి లో ఆత్మనిర్భర భారత్

**- స్వదేశీ వస్తువులనే వాడుదాం**



**సంతబొమ్మాళి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆత్మనిర్భర భారత్ (స్వయం సమృద్ధి) అభియాన్ లో భాగంగా సంతబొమ్మాళి మండలం బీజేపీ అధ్యక్షులు దేపల్లి కామయ్య ఆధ్వర్యంలో స్వదేశీ వస్తువులు వాడదాం అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల బీజేపీ నాయకులతో కలిసి "ప్రతి - ఇంటింటా స్వదేశీ" నినాదంతో ఇంటింటికి మలగాం పంచాయతీ గ్రామాలో ఉన్న గ్రామస్తులతో కలిసి స్వదేశీ లోగో స్టిక్కర్లు అంటించి, స్వదేశీ వస్తువులను ప్రతి ఒక్కరు కొనుగోలు చేసే విధానాన్ని అలవర్చుకుని, వినియోగించాలని గ్రామస్తులకు వివరించారు. చారిత్రక స్వదేశీ శక్తిని నేటి స్వయం సమృద్ధి-భారత్‌గా మారుద్దాం! మనమంతా కలిసికట్టుగా స్వావలంబనతో కూడిన దేశాన్ని నిర్మిద్దాం! ఈ కార్యక్రమంలో మండల యువత నాయకుడు దేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి దేపల్లి పాపారావు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొని ప్రతి ఇంటికి స్వదేశీ వస్తువుల్ని వినియోగించాలని సూచించారు.

## నేడు జవహర్ నవోదయ పరీక్ష

**- ఏర్పాట్లను పరిశీలించిన ఎంఈఓ గోవిందరావు**



**కోటబొమ్మాళి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆరో తరగతికి ప్రవేశానికి గాను శనివారం జరగనున్న జవహర్ నవోదయ పరీక్ష ఎంపిక పరీక్షకు మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలో రెండు పరీక్ష కేంద్రాల్లో, సుమారు 537 మంది హాజరుకానున్నారు. కేంద్రాల్లోనూ ఏర్పాట్లను మండల విద్యాశాఖ అధికారి, బ్లాక్ లెవెల్ అధికారి డి. గోవిందరావు, ఛీఫ్ సూపరింటెండెంట్లు ఎం. కృష్ణారావు, సిహెచ్ రమాదేవితో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 12 గదుల్లో 288 మంది విద్యార్థులు, అలాగే స్థానిక జెడ్పి బాలికోన్నత పాఠశాలలో 11 గదుల్లో 249 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. రెండు చోట్ల సిఎల్ఓ లుగా మెట్ట వేణు, మల్లికార్జున్ లు వ్యవహరిస్తున్నారు. పరీక్ష సమయం దాటితే అనుమతించేది లేదు, పరీక్షలు కు హాజరయ్యే విద్యార్థులకు 11:30 గంటలకు పరీక్షా పేపర్ ఇవ్వనున్నందున, ప్రతి ఒక్క విద్యార్థులు శనివారం ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సమయం దాటితే ఎవరిని అనుమతించేది లేదని గోవిందరావు తెలిపారు. అలాగే న్యాజిలేటర్లు కూడా 10 గంటలకు వచ్చి ఛీఫ్ సూపరింటెండెంట్ ని కలవాలని అన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరపాలని కోరారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**మునగపాక, డిసెంబరు 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం అధ్యక్షురాలు వసంతలక్ష్మి ఆధ్వర్యంలో మండలంలో గల గ్రామ సంఘాల సహాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది , ఈ సమావేశానికి డి.ఆర్.డి.ఎ జిల్లా అదనపు ప్రాజక్ట్ డైరెక్టర్ డైజీ హాజరై మాట్లాడుతూ, సహాయకులకు మండలం లో అన్ని మహిళా సంఘాలు బలోపేతం కావాలని ప్రతి సంఘానికి బ్యాంకు లింకేజీ,స్త్రీనిది లోన్స్, ఎస్సీ, ఎస్ టి లకు ,0 % వడ్డీ తో ఇచ్చే ఉన్నతి ఋణాలు , సిఐఎఫ్ ఋణాలు, సకాలంలో ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన విదంగా ప్రతి మహిళా లక్షాదికారులు కావాలని, అలాగే మహిళా పారిశ్రామిక వెలను తయారు చెయ్యాలని, అలాగే ప్రతి మహిళా జీవనోపాది కార్యక్రమాలు చేపట్టి వారి కుటుంబాలను ఆర్దికంగా తీర్చి దిద్దుకునే విదంగా తయారు చెయ్యాలని గ్రామ సంఘం సహాయకులకు నిర్దేశించారు ఈ సమావేశానికి జిల్లా ప్రాజక్ట్ మేనేజర్ క్షుమారస్వామీ, జిల్లా స్త్రీనిధి జనరల్ మేనేజర్, సుదీర్, ఏపీఎం బాలరాజు, సిసిలు మ్షైదినాయుడు, శ్రీను, వేణు, అనురాధ, నాగమణి, అకౌంటెంట్స్ వెంకటలక్ష్మి, త్రివేణి మరియు వివిద గ్రామ సంఘాల నుండి వచ్చిన వివో ఏలు పాల్గొన్నారు.

## భగవద్గీత 12వ అధ్యాయంలో గల 20 శ్లోకాలను కంఠస్తా పోటీలు



**వి మాడుగుల, డిసెంబరు 12, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం లో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు రాపేటి రామ కొండలరావు ఆధ్వర్యంలో మాడుగుల కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మండలంలోని 6 నుండి 10 తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు పుట్ట మురళీకృష్ణ తెలుగుదేశం టౌన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి తాళ్లపరెడ్డి త్రినాథ్, కరణం లక్ష్మి, వాలంకి శ్రీను మాస్టర్, మండలంలో గల అన్ని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మాజీ జెడ్పిటిసి భీమరశెట్టి భవాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ అందరి భాధ్యత

**- విక్టరీ విద్యార్థుల నేచర్ క్యాంప్**

**పాతపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో ఈరోజు విక్టరీ హైస్కూల్ విద్యార్థులకు నేచర్ క్యాంప్ కార్యక్రమాన్ని తెంబూరు రిజర్వ్ ఫారెస్ట్ నందు జరిగింది.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్స్, విద్యార్థులకు క్షేత్ర స్థాయి పరిశీలన చేయించి,అడవులు,అందులో జీవ జాతులు, అవి మానవ మనుగడకు తరతరాలుగా ఎలా సహాయ పడుతున్నాయో వివరించారు. పిల్లలు విద్యార్థి దశ నుండే మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. పచ్చటి ప్రకృతి నడుమ విహరించిన విద్యార్థులు పలు అంశాలు పరిశీలించారు. ఆద్యంతం ఆసక్తికరంగా,వినోదభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్స్, ఇతర సిబ్బంది మరియు స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వాడ్రాపల్లి గ్రామాన్ని హరిపురం బీసీటీ దత్తత



**మునగపాక, డిసెంబరు 12, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో హరిపురం బీసీటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ రైతులతో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర్సింగరావు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మల్ల శేషు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు, బీసీటీ కేవీకే శాస్త్రవేత్త శ్రీకాంత్ మాట్లాడుతూ వాడ్రాపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని వరి పంటలో, సాగు చేసేందుకు, సరైన సాంకేతిక సహాయం అందజేస్తామని తెలిపారు, బీసీటీ ద్వారా రైతులకు అవసరమయ్యే విత్తనాలు,సామాన్లు,అందజేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వి ఎల్ సింధుజ, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆడారి బాలాజీ, మల్ల శంకరు, మద్దాల నర్సింగరావు, మల్ల నాయుడు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కాలువపై వంతెన నిర్మాణ పనుల కోసం పరిశీలన



**దేవరాపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** వేచలం - మామిడిపల్లి గ్రామాలకు నీరు పారే కాలువపై వంతెన నిర్మాణం చేయాలని ఇటీవల దేవరాపల్లిలో జరిగిన ప్రజా దర్బార్ లో తారువ గ్రామ టిడిపి అధ్యక్షుడు అల్లు సరోజ శ్రీనివాసరావు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు ఇరిగేషన్ ఏఈ నందకిషోర్ వచ్చి కాలువ పారే వంతెనకు కొలతలు వేసి చుట్టుపక్కల పరిశీలించారు. ఈ నివేదికను ప్రభుత్వానికి పంపించి త్వరలోనే మంజూరు చేసి నిర్మాణం జరిగేటట్లు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ వంతెన నిర్మాణ పనులు పూర్తయితే సుమారు 200 ఎకరాల పంట భూములు ఆధారపడిన రైతన్నల కష్టాలను తీరుతాయని ఆయన అన్నారు.

## సిఎమ్ సహాయ నిధి చెక్కులు అందజేత




**నక్కపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** పాయకారవు పెట నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను హెూం మంత్రి ఆదేసాలు మేరకు లబ్దిదారులకు పాయకరవుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిసెట్టి వెంకటేష్ అందజేసారు.శుక్ర వారం 27మంది లబ్ది దారులకు సుమారు 25 లక్షల సిఎమ్ సహాయనిధి చెక్కులను అందించారు.ఈ కార్యక్రమ%శీ% లో నక్కపల్లి మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు,పద్దు,చిట్టిబాబు,దార్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## మామిడిపల్లి సచివాలయాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారి

**- వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన**



**దేవరాపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలోని మామిడిపల్లి గ్రామ సచివాలయాన్ని జిల్లా డివిజనల్ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ మంజులవాణి జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీఓ అలివేలు మంగ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కె వై సి కొంతమంది చిన్నారులకు ఆధార్ అప్డేట్ కాకపోవడం వలన వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే తప్పనిసరిగా అప్డేట్ ఈ కె వై సి చేయాల్సిందిగా తెలిపారు. వాట్సఅప్ గవర్నెన్స్ సర్వీస్ దీనిలో భాగంగా ప్రతి సిటిజన్ తమ స్మార్ట్ మొబైల్ ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ ( మనమిత్ర, ప్రజల చేతులో ప్రభుత్వ సేవలు, (గవర్నమెంట్ అట్ ఫింగర్టిప్స్), 9552300009 ఫోన్ నెంబర్ కు హాయ్ అని పెడితే, 200 ప్రభుత్వ సేవలు పొందవచ్చుని, ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి ఇంటింటికి వాట్సఅప్ గవర్నెన్స్ సేవలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి పంచాయతీ కార్యదర్శి రేబాక శివ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పని దినాలు పెంపుపై హర్షం

**రావికమతం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం పని దినాలు పెంపుపై మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గూటాల చిన్న హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంత వరకు 100 రోజుల పని దినాలు కల్పిస్తున్న పథకంలో 120 రోజులు పని దినాలు కల్పించడం వలన గ్రామీణ ప్రాంత ఉపాధి పథకం వేతనదారులకు మేలు చేకూరుతుందని తెలిపారు.. ఉపాధి పథకం పని దినాలు పెంచి బిజెపి ప్రభుత్వం నిరుపేదల పక్షపాతని మరొక మారు నరేంద్ర మోడీ రుజువు చేశారన్నారు.



## సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం మొత్తం ఖాళీ



**రావికమతం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** కోతులు కు భయపడి మండల కేంద్రం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థినిలు మొత్తం శుక్రవారం ఖాళీ చేశారు. ఈ వసతి గృహనికి చెందిన 96 మంది విద్యార్థులు విడతల వారీగా హాస్టల్ కాళీ చేసి వెళుతున్నారు. శుక్రవారం నాటికి హాస్టల్ మొత్తం ఖాళీ అయింది. ఈ విషయమై ఏ ఎస్ డబ్ల్యూ బాబురావును వివరణ కోరగా వసతి గృహం విద్యార్థులు మొత్తం వారి ఇళ్ళకు వెళ్లడం వాస్తవమేనని తెలిపారు. హాస్టల్ లో పేరుకుపోయిన పనికిరాని మొక్కలను శని ఆదివారాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి తొలగిస్తామన్నారు. అదనంగా మరొక వార్డెన్ నియమించమని తెలిపారు. సోమవారం నాటికి విద్యార్థులు మొత్తం హాస్టల్ కు చేరుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

# డిశంబరు 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం

**- 18 నుంచి జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాలు**

**- జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు**



**అనకాపల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 18 నుంచి 24 వరకు జాతీయ వినియోగదారుల వారోత్సవ వేడుకలు జరగనున్నాయని జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు తెలిపారు. ఈ నెల 24వ తేదిన జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అదికారులతో కలెక్టరు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ 2025 సంవత్సరానికి 'డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం' అనే థీమ్ తో ఈ వేడుకలను రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న జాతీయ వినియోగదారుల వారోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 'డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం' అంశంపై విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. పది వేలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.7,500, రూ.5 వేలు నగదు, ప్రశంసా పత్రాలను విశాఖపట్నం లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో విజేతలకు అందజేస్తారని, జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.3 వేలు, రూ. 2 వేలు నగదు, ప్రశంసా పత్రాలను జిల్లా స్థాయి కార్యక్రమంలో విజేతలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు, కన్స్యూమర్ క్లబ్ విద్యార్థులతో వినియోగదారుల ప్రవర్తన, బాధ్యతాయుతమైన వినియోగదారునిగా వ్యవహరించడం మొదలగు అంశాలపై ప్రతిజ్ఞ ఉంటుందన్నారు. అదే విధంగా వారం రోజులపాటు జరగనున్న జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకల సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐఇసి (సమాచారం, విద్య, కమ్యూనికేషన్) సామగ్రితో ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలలో నిర్వహించే అన్ని కార్యక్రమాల ఫోటోలు ఎల్ ఈ ఏ పి(పాఠశాల విద్య) మరియు జ్ఞానభూమి (ఇంటర్మీడియట్ విద్య) డిజిటల్ ప్లాట్ఫారమ్లలో అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సివిల్ సప్లయి, వాణిజ్య పన్నులు, లీగల్ మెట్రాలజీ, ఆరోగ్యం, విద్య, రవాణా, వినియోగదారుల సంఘాలు, ఆహార భద్రత మొదలగు వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జాతీయ వినియోగదారుల వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సప్లయి అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాఅధికారి ఎం. వినోద్ కుమార్, తూనికల కొలతలశాఖ సహాయ కంట్రోలర్ బి.రామచంద్రయ్య, ఫుడ్ ఇనస్పెక్టరు కె.సతీష్ కుమార్, వినియోగదారుల సంఘాల అద్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ, ఎన్. సంజీవరావు, బి.త్రినాధరాజు, రెడ్డి సత్యనారాయణ, పి. భువనేశ్వరరావు, ఆర్. రాంబాబు, ఆర్. శివసత్యనారాయణ, ఎం. యల్లారావు, పి.రాజు, ఇ.ఎస్.ఎన్. మూర్తి, డి.ఎన్.ఎస్.భవాని, కె.వి. సత్యనారాయణ పాల్గొని కార్యక్రమం నిర్వహణపై సలహాలు అందజేసారు.

# కత్తిరి ని ప్రశంసించిన టిడిపి నాయకత్వం

**- పార్టీ కార్యక్రమాల్లో నియోజకవర్గ మొదటి స్థానం**



**సారవకోట, డిసెంబర్ 12 , మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ మన టిడిపి యాప్, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీ ప్రచార మాధ్యమాలలో ప్రజలకు సమాచారం చేరవేయడంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో వినూత్నంగా అందిస్తున్న సేవలు గాను పార్టీ అధినాయకత్వం ప్రశంసించింది. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనను పార్టీ పెద్దలు ప్రశంసించారు. నరసన్నపేట నియోజకవర్గంలో మొదటి స్థానాన్ని, రాష్ట్రస్థాయిలో 26వ ర్యాంక్ ను కైవసం చేసుకుని తనదైన శైలిలో టిడిపి పార్టీకి, ప్రభుత్వానికి సేవ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి నియోజకవర్గంలో శాసనసభ్యుల గెలుపుకు కృషి చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రభుత్వం పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వెంకటరమణ చేస్తున్న కృషిని టిడిపి సెంట్రల్ ఆఫీసులో పలువురు నాయకులు అభినందించారు. పార్టీ అభివృద్ధికి తన వంతు నిరంతర కృషి చేస్తానని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనమే తనకు ముఖ్యమని కత్తిరి వెంకటరమణ అన్నారు.

# పాత్రికేయుల సమస్యలు పరిష్కారానికి కృషి



**ఆమదాలవలస, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** పాత్రికేయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం విలేకరులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తామన్నారు. ఇల్లు లేని జర్నలిస్టులకు ఇల్లు నిర్మించేస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని, చిన్న పెద్ద పత్రికలు తేడా లేకుండా ప్రభుత్వం పాత్రికేయులు అందరికీ అక్రిడేషన్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పాత్రికేయులు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కె.వి.రమణ టి. అప్పలనాయుడు బి. అప్పలనాయుడు జి.రమణారావు ఎల్. దుర్గారావు ఎస్. చంద్ర శేఖర్ తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్



**జలుమూరు, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** జడ్.పి.హెచ్.ఎస్, యలమంచిలి 10వ తరగతి విద్యార్థులకు రాము మాస్టారు ఉచితముగా స్టడీ మెటీరియల్ అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు రఘు మాస్టారు పేర్కొన్నారు. పాఠశాలలోని చదువుతున్న 29 మంది విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ డైరెక్టర్ జుత్తు సింహాచలం ముందుగా పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రతి సంవత్సరము ఈ ఇరువురు విద్యార్థులకు ఉచితముగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. వీరికి పాఠశాల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు రఘు మాస్టర్ పేర్కొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని దద్దరిల్లిన కలెక్టరేట్



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 12, మేజర్ న్యూస్:** అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ అనకాపల్లి కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున వేలాదిగా ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ .నర్సింగరావు హాజరై ప్రసంగించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, అంగన్వాడీలకి వేతనాల పెంపు, సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిశెంబర్ 42 రోజుల పాటు సమ్మె సందర్భంగా జూలై 2024 న అంగన్వాడీల వేతనాలు పెంచుతామని, ఇతర సమ్మలు పరిష్కారం చేస్తామని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు వేతనాలు పెంచలేదనీ అన్నారు. కష్టపడుతున్న కార్మికులకు వేతనాలు ఇవ్వటానికి చేతులు రాని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలను ధారా దత్తం చేస్తున్నారన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు ఇవ్వని ప్రభుత్వం బడా కార్పొరేట్లకు భూములు, వనరులను కారు చౌకగా కట్టబడుతుందని అన్నారు. దేశంలో లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను విడిచి పెట్టుబడిదారులకు ఊడిగం చేయటానికి బిజెపి, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పన్నాగం పన్నిందని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ ,కార్మిక వ్యతిరేక విధానాలు, అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఈనెల 31న జరుగుతున్న సిఐటియు అఖిలభారత చర్చించనున్నామని ఫిబ్రవరి నెలలో దేశవ్యాప్త సమ్మె కూడా సన్నద్ధం అవుతున్నామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .నాగశేషు మాట్లాడుతూ అంగన్వాడీలకు గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెరగలేదని 42 రోజులు సమ్మె సందర్భంగా సమ్మె శిబిరాలకు తెలుగుదేశం నాయకులు వచ్చి మేము అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేష్ వాగ్దానం చేశారని అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న నేటికీ వేతనాలు పెంపు పై మాట్లాడటం లేదని, అంగన్వాడీలకు నష్టం కలిగించే చర్యలు చేపడుతున్నారని, ఫ్రీ స్కూలు జరగకుండా ఆన్లైన్ పనులు ఒత్తిడి చేస్తున్నారని ప్రైవేటు స్కూళ్లకు అనుమతి లేకపోయినా ఫ్రీ స్కూల్ నడుపుతున్నారని దీనివల్ల అంగన్వాడి సెంటర్లో పిల్లల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు.గ్రాడ్యుటి అమలు కోసం గైడ్లైన్స్ వెంటనే విడుదల చేయాలని, హెల్పర్లకు ప్రమోషన్లు కల్పించాలని, ప్రీస్కూల్ను బలోపేతం చేయాలని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం అత్యంత దుర్మార్గమని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు లోకేష్ బాబులు ఇచ్చిన హామీని అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ భారీ ధర్నాలకు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి దుర్గారాణి అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం జగ్గునాయుడు,జిల్లా అధ్యక్షులు వివి. శ్రీనివాసరావు అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.కుమారి. కోశాధికారి రమణమ్మ జిల్లా కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి, రామలక్ష్మి, సత్యవేణి, మంగ, సామ్రాజ్యం, మహాలక్ష్మి, తనుజ, కృష్ణవేణి, తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

# కొత్తమ్మ తల్లి నిత్య అన్నదానంకు 20,000 విరాళం



**కోటబొమ్మాళి, డిసెంబరు 12, మేజర్‌న్యూస్:** స్థానికంగా కొలువైయున్న శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానం పథకంకు మండలంలోని కన్నెవలస గ్రామానికి చెందిన రావాడ రామ్మూర్తి మాస్టర్ 20000 రూపాయలు విరాళంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వాగచర్ల రాధాకృష్ణకు అందించారు. ఈ సందర్భంగా ఈవో మాస్టారుకు పట్టమ్మ తల్లి ప్రతిమను అందించారు.రాంపురం గ్రామ యువకులు ఔదార్యం.

# క్రీడల్లో ప్రతిభా వంతులకు మంచి గుర్తింపు

## • ప్రిన్సిపల్ ఆచార్య కె. సీతామాణిక్యం





**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** క్రీడల్లో ప్రతిభా వంతులకు మంచి గుర్తింపు ఉంటుందని. ఏయూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపల్ ఆచార్య కె.సీతామాణిక్యం వెల్లడించారు. శుక్రవారం ఏయూ న్యూ జిమ్నాజియంలో బ్యాట్మెంటన్ పురుషులు, మహిళలు ఇంటర్ కాలేజిట్ పోటీల్లో వివిధ కళాశాలల విజేతలకు ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతి ప్రధానం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహం ఇస్తుందని, ఉద్యోగాల్లో కూడా ప్రతిభ గల క్రీడాకారులకు రిజర్వేషన్ కల్పించిందన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ యూనివర్శిటీ బ్యాట్మెంటన్ ఎంపికలు పురుషులు విభాగంలో మహిళలు విభాగంలో ఎంపికలు కొనసాగుతున్నాయన్నారు. ఈసందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ క్రీడాకారులు అందరికీ భోజన సదుపాయం, కల్పించడం జరుగుతుందని తెలిపారు. యూనివర్శిటీ జట్టుకు ఎంపికయిన క్రీడాకారులు, మేనేజర్కు కోచ్ లకు కూడా డి.ఎ ను యూనివర్శిటి అధికార్లు పెంచారని 3 ఈసందర్భంగా అభినందనలు తెలిపారు. విజేతలకు ప్రిన్సిపాల్ ఆచార్య కె. సీతామాణిక్యం చేతులు మీదుగా బహుమతి ప్రధానం చేసారు. పురుషులు విభాగం ఇంటర్ కాలిజియట్ లో ప్రధమ స్ధానంలో యలమంచిలి. గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల, ద్వితీయ స్ధానంలో విశాఖపట్నం డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల. తృతీయ స్ధానంలో తగరపు వలస అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నిల్చాయన్నారు. మహిళలు విభాగంలో విశాఖపట్నం ఏ.వి.ఎన్. కళాశాల, ద్వితీయ స్ధానంలో తగరపవలన అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, తృతీయ స్ధానంలో వాసవి కాలేజ్ ఆఫ్ ఫార్మశీ నిల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ శివ, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల వ్యాయామ విద్యావిభాగం హెడ్ డాక్టర్ వై శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్లు, తోపాటు క్రీడాకారులు, గాపాల్గొన్నారు.

# యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## గీతం "స్మార్ట్ ఐడియాథాన్"లో నిపుణుల సందేశం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసంతో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో శుక్రవారం తేది:12-12-2025న జరిగిన స్మార్ట్ ఐడియాథాన్ కార్యక్రమంలో దేశ విదేశాల నుంచి వచ్చిన విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు, సామాజిక నిపుణులు పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తు ఉద్యోగాల కోసం ఎదురుచూసేవారి కంటే ఉద్యోగాలు సృష్టించే వారి చేతుల్లోనే ఉందని అభిప్రాయపడ్డారు. నార్త్ ఈస్టన్ యూనివర్సిటీ (అమెరికా) సెంటర్ ఫర్ ఎమర్జింగ్ మార్కెట్స్ ఫౌండిరగ్ డైరక్టర్ డాక్టర్.రవిరామమూర్తి ప్రధాన వక్తగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారీ పరిశ్రమల కంటే చిన్న మరియు మధ్య తరహ పరిశ్రమలే అనేక ఉద్యోగాలను సృష్టింస్తున్నాయని, ఈ నేపద్యంలో యువత ఉద్యోగాలు కోసం కాకుండా ఉద్యోగాలు సృష్టించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. నార్త్ ఈస్టన్ యూనివర్సిటీలో అమలు చేస్తున్న ఎక్స్‌పీరియెన్సియల్ లెర్నింగ్ మోడల్ గురించి వివరించారు. ఇది తరగతి గదిలోని పాఠాలను వాస్తవ ప్రపంచ సమస్యలతో అనుసంధానించి, పారిశ్రామిక అనుభవం ఉన్న అధ్యాపకుల ద్వారా విద్యార్ధులకు ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తుందని అన్నారు. అదే యూనివర్సిటీకి చెందిన ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరక్టర్ గ్రేగ్ కాలియర్ మాట్లాడుతూ కేంపస్ ప్లేస్‌మెంట్స్‌పై అధారపడటం చాలా సార్లు నిరాశకు దారితీస్తుందని, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయల్లో కూడా కంప్యూటర్ సైన్స్ విద్యార్ధులు ఉద్యోగావకాశల కోసం ఎదురుచూస్తున్నారని ఉధాహరణగా చెప్పారు. స్టార్టప్‌లు ప్రాంరభించడానికి యువత ముందడుగు వేయాలని, మొదటి సారి విఫలమైతే అది కూడా భవిష్యత్తు విజయానికి అనుభవం అవుతుందని ప్రోత్సహించారు. మానవ హక్కుల కార్యకర్త, సామాజిక నిపుణుడు కిరణ్ చుక్కపల్లి మాట్లాడుతూ వ్యాపార ప్రారంభానికి ధైర్యం, దృఢమైన మనస్తత్వం అవసరమని అన్నారు. ఇండియా పాక్ సరిహద్దు శరణార్ధ శిబిరాల్లో తాను నిర్మించిన వ్యాపార మోడళ్ళను వివరించారు. సమాజానికి సేవ చేయడం అంటే కేవలం ఆర్ధిక సహాయం కాదు, జ్ఞానం పెంచడం, మార్గనిర్దేశనం చేయడం, అట్టడుగు ప్రజలను వారి కాళ్ళపై వారు నిలబెట్టడం ముఖ్యమని చెప్పారు. ఏటికొప్పాక హస్త కళాకారుడు డాక్టర్ సి.వి.రాజు ఎటికొప్పాక బొమ్మలను అంతర్జాతీయ మార్కెట్లకు ఎలా తీసుకువెళ్లారో వివరించారు. పురాతన నైపుణ్యాలు, నాణ్యతపట్ల కట్టుబాటు, ఉత్పత్తుల వైవిధ్యీకరణ వంటి అంశాలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడానికి దోహదపడ్డాయని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ సైన్స్ ఆధారిత ఇన్నోవేషన్స్ ఫర్ న్యూ ఇండియా పై ప్రసంగించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు స్మార్ట్ ఐడియాథాన్ కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రముఖ సంగీత దర్శకుడు గాయకుడు మరియు వెంచర్ క్యాపిటిలిస్ట్ రమణగోగుల టెక్నాలజి, కళలు, స్టోరిటెల్లింగ్ కలయకలో నూతన ఆవిష్కరణలు ఏవిధంగా సాధించవచ్చో వివరించారు. ప్యాడ్ మాన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందిన డాక్టర్ అరుణాచలం మురుగనంతం తన స్ఫూర్తి దాయక ప్రయాణాన్ని వివరించారు. వివిధ కళాశాల నుంచి హజరైన విద్యార్ధులు తమ ఆవిష్కరణలను తెలియజేశారు.

# టాలెంట్ టెస్ట్ లొ ప్రతిభ చాటిన సెయింత అలోసియస్ విద్యార్థులు

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)



ఉమే ఆశ వితము చారిటబుల్ ట్రస్టు గుంటూరు వారిచే నిర్వహించబడిన ప్రతిభ పరిక్షలో సెయింట్ అలోసియస్ ఆంగ్లో ఇండియన్ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు కుప్పు జయరాహన్ రాష్ట్ర స్థాయి లో ద్వితీయ స్థానాన్ని పొందాడు. సంస్థ నిర్వాహుకులు జమరాహనకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక తో పాటు పదివేలు రూపాయలు నగదు బహుమతిని ఇచ్చారు.ఇదే తరగతికి చెందిన కూరాకుల ప్రణన్ కంటే జిల్లా స్థాయి ప్రథమ స్థానాన్ని పొందాడు. ఇరువురుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుశ్రీ దేవుపల్లి జయ ప్రకాష్ మరియు సంస్థం నిర్వాహుకులు, విద్యార్థులకు జ్ఞాపికను ప్రశంసా పత్రాన్ని నగదును అందజేశారు. ఈ సందర్భముగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులును అభినందిస్తూ ప్రతీ విద్యార్థి, తనలో దాగి ఉన్న ప్రతిభను వ్యక్త పరిచి ఉన్నతులుగా తయారవుతూ పాఠశాలకు మరియు వారి తల్లి దండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని కోరారు.

# 'గుండె దడ' ను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలికే ముప్పు కావొచ్చు...

## – మెడికవర్ కార్డియాలజిస్ట్ డా. ఎ. సురేష్




**ఆరిలోవ, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** గుండె దడను చిన్న సమస్య గా నిర్లక్ష్యం చేయకూడదని, ఇది ప్రాణాంతకమైన హృదయ సంబంధిత కీలక సమస్యలకు ముందస్తు హెచ్చరిక కావచ్చని మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెంషనల్ కార్డియాలజిస్ట్, ఎలక్ట్రాఫీజిలోజిస్ట్ డాక్టర్ ఎ. సురేష్ విలేకరుల సమావేశంలో తెలిపారు.గుండె ఒక్కసారిగా వేగంగా, బలంగా, అసమానంగా లేదా గ్యాప్ ఇచ్చి కొట్టుకున్నట్లు అనిపించే పరిస్థితిని పాల్పిటేషన్స్‌గా పేర్కొన్నారు.గుండె దడ కొన్ని సెకన్ల నుంచి కొన్ని నిమిషాల స్వల్ప వ్యవది వరకు కొనసాగితే ఇది ఎక్కువుగా హానికరం కానప్పటికీ, కొన్నిసార్లు అరిథ్మియా, అట్రియల్ ఫిబ్రిలేషన్, వెంట్రిక్యులర్ టాకీకార్డియా వంటి తీవ్రమైన హృదయ రుగ్మతలకు సంకేతం కావచ్చున్నారు.గుండె దడతో పాటు,ఛాతి నొప్పి,శ్వాసలోపంతీవ్రమైన అలసట లేదా మూర్ఛ గుండె వేగం అధికంగా లేదా అసమానంగా ఉండటం,హృదయ స్పందన 120 కంటే ఎక్కువగా కొనసాగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవలన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన 3గంటలు వ్యవధి లో అవసరమైన చికిత్స తీసుకోవాలని లేని పక్షం లో గుండె లో కండరాలు పక్షికంగా దెబ్బతిని తద్వారా భవిష్యత్ లో 'గుండె దడ 'వ్యాధికి దారితీయ డానికిఅవకాశలు అధికమన్నారు.తరచూ వచ్చే దడ, శ్వాసలోపం, తల తిరుగుడు, ఛాతి నొప్పితో వచ్చే దడలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కార్డియాలజీ నిపుణుని సంప్రదించాలని మెడికవర్ యూనిట్ హెడ్ డాక్టర్. అరుణ్ కుమార్ సూచించారు.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 19 వినతులు

## – జీవీఎంసీ సీసీపీ ఎ.ప్రభాకారరావు



**విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్: విశాఖపట్న** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 19 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 19 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 02, 3వ జోన్ కు 08, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 02, 6వ జోన్ కు 03, 8వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# న్యూ పోర్టు పోలీసు స్టేషన్లో సీపీ ఆకస్మిక తనిఖీలు

- మళ్ళీ మొదలు పెట్టిన రెండో విడత
- ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత అంటూ అధికారులు,సిబ్బంది కి తెలుయజేశారు









(విశాఖ క్రైం :మేజర్ న్యూస్)

విశాఖ పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చి అధికారుల్లో హడల్ ఎక్కిస్తున్నారు.ఏ రోజు ఏ స్టేషన్ను ఆకస్మిక తనిఖీలు చేస్తారో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తాజాగా శుక్రవారం రాత్రి న్యూ పోర్టు పోలీసు స్టేషన్ (లా అండ్ ఆర్డర్ ను సందర్శించారు.ఇన్ స్పెక్షన్ చేపడుతున్న నగర పోలీసు కమీషనర్ లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల నందు సిపి రెండవ విడత తనిఖీలు మొదలు పెట్టారు.రెండవ విడత ఇన్స్పెక్షన్ లో భాగముగా సిపి శుక్రవారం రాత్రి న్యూ పోర్టు పోలీసు స్టేషన్ నందు ఇన్ స్పెక్షన్ నిర్వహించారు. పోలీసు స్టేషన్ అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, స్టేషన్ పరిసరాలు మొత్తం పరిశీలించి పలు అదేశాలు జారీచేసారు, స్టేషన్ పరిధిలో గల సమస్యల పై చర్చించారు, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్న సీపీ స్టేషన్ రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.

# ఉపాధి,పరిశ్రమల పేరుతో చంద్రబాబు భూదోపిడీ...!

- ఊరూ పేరు లేని సంస్థకు కారుచౌకగా భూములు అప్పగింత
- రూ.1, 50 పైసలకే రియల్ సంస్థలకు భూపందేరం
- ఆపై అడ్డగోలుగా అదనపు రాయితీలు ?ఏం ఉద్యోగాలిస్తాయని రియల్ సంస్థలకు భూకేటాయింపులు
- లులూ మాల్ కు చంద్రబాబు అడ్డగోలు దోపిడీ
- 13.50 ఎకరాలు భూమి, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, రూ.250 కోట్లు రాయితీలు?

: సూటిగా ప్రశ్నించిన గుడివాడ అమర్నాథ్

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

విశాఖ విజన్ డాక్యుమెంటు రూపొందించిన ఘనత వైయస్.జగన్ దేనని.. అందులో భాగంగానే

వైజాగే రాష్ట్రానికి ఎకనమిక్ గ్రోత్ ఇంజన్ అన్న విషయాన్ని ఆనాడే చెప్పారని వైయస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... నాటి వైయస్సార్సీపీ ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళికే... నేడు చంద్రబాబు నోట వినిపిస్తుందన్న ఆయన... మా విజన్ డాక్యుమెంటులో భాగమే విశాఖలో ఇన్ఫోసిస్ ఏర్పాటైందన్నారు. తద్వారా ఇతర పరిశ్రమల రాకకూ మార్గం సుగమం అయిందన్న అమర్... ఎవరది విజన్? ఎవరు విజనరీ? ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉపాధి, పరిశ్రమల పేరుతో కూటమి భూదోపిడీ పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం... ఊరూ పేరు లేని సంస్థకు కారుచౌకగా భూములు అప్పగిస్తోందని మండిపడ్డారు. ఏం ఉద్యోగాలిస్తాయని రియల్ సంస్థలకు కారుచౌకగా భూకేటాయింపులు చేస్తున్నారని ప్రశ్నించారు. మరోవైపు 13.50 ఎకరాలు భూమి, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, రూ.250 కోట్లు రాయితీలు కల్పిస్తూ... లులూ మాల్ కు చంద్రబాబు అడ్డగోలుగా కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ ప్రమోషన్ కోసం ప్రభుత్వ ధనంతో ప్రచారం చేస్తూ, ఆత్మస్తుతి పరనింద తప్ప... చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని తేల్చి చెప్పారు. ఇంకా ఏమన్నారంటే...



### విశాఖ విజన్ వైయస్.జగన్ దే...

విశాఖ నగరానికి ఉన్న అవకాశాలు, ఇక్కడ ఉన్న వనరులు, వైయస్.జగన్ హయాంలో విశాఖ నగరానికి ఇచ్చిన విజన్ డాక్యుమెంట్లు, ఈ ప్రాంత భవిష్యత్తు గురించి మేం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికే.. ఇవాళ సీఎం చంద్రబాబు నోటి నుంచి వస్తున్నాయి. రాష్ట్రంలో నాలుగోదఫా ముఖ్యమంత్రిగా చేస్తున్న చంద్రబాబు గతంలో 2014-19 మధ్యలో విశాఖపట్నం వనరులు, ఇక్కడున్న అవకాశాలను మీలాంటి విజనరీ ఎందుకు గుర్తించలేకపోయారు? అమరావతి అని చెబుతూ నాటి నుంచి నేటి వరకూ అదే పాట ఎందుకు పాడుతున్నారు? ఇవాళ విశాఖలో కాగ్నిజెంట్ వంటి సంస్థలతో పాటు మరికొన్ని కంపెనీలకు శంకుస్థాపన చేశారు. పరిశ్రమలు, కొత్త కంపెనీలు రావడం ఒక నిరంతర ప్రక్రియ. కోవిడ్ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను బేరీజు వేసుకుని, దేశంలో కొన్ని నగరాలకే ఐటీ కంపెనీలు అనుబంధమై ఉన్న తరుణంలో, టయర్ టూ సిటీల వైపు పెద్ద సంస్థలను అడుగులు వేస్తున్న తరుణంలో వాటిని మా హాయాంలో అవకాశంగా తీసుకున్నాం. పెద్ద కంపెనీలను విశాఖ వస్తే.. మిగిలినవి కూడా ఇక్కడకి రావడానికి ఆసక్తి చూపుతాయన్న ఆలోచనతోనే ఆ రోజు ఇన్ఫోసిస్ కంపెనీని విశాఖపట్నం తీసుకొచ్చాం.

### చంద్రబాబు అడ్డగోలు భూకేటాయింపులు...

ఆ రోజు ఏ సంస్థకూ రూపాయికే భూములిచ్చిన పరిస్థితులు లేవు. ప్రభుత్వం మీద నమ్మకం, ఆ ప్రాంతంలో ఉన్న వనరులు సౌలభ్యం మేరకు ఏ కంపెనీ అయినా పెట్టుబడి పెడుతుంది. ఇన్ఫోసిస్ ను విశాఖలో నెలకొల్పాలని చెప్పినప్పుడు.. విశాఖ చుట్టుపక్కల ప్రాంతాలకు చెంది, దేశంలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్నవాళ్లు ఎంతమంది విశాఖపట్నం రీలొకేట్ కావడానికి సిద్ధంగా ఉన్నారని ఇన్ఫోసిస్ సర్వే చేస్తే... దాదాపు 3000-3500 మంది ఆసక్తి చూపారు. అప్పుడే దాదాపు 1000 మందితో డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభిస్తే... ఇవాళ అది కాస్తా రెండువేలకు చేరింది. తర్వాత టీసీఎస్ తో మాట్లాడం. ఇవాళ మంత్రిగారు మాట్లాడుతూ.. కాగ్నిజెంట్ చేసిన సర్వేలో ఈ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 3వేల మంది విశాఖ రీలొకేట్ అవ్వడానికి ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. కానీ టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ వంటి మేజర్ కంపెనీలు పేరిట వీటిని ముందుపెట్టి.. ఆయా సంస్దల పేరుతో పెద్ద ఎత్తున భూపందేరం జరుగుతుందని ప్రజలు గమనించారు. పెద్ద సంస్థలకు భూములివ్వడంలో తప్పులేదు.వారిని తీసుకువచ్చి భూములివ్వడంలో తప్పులేదు. వారిని మేము కూడా ఆహ్వానిస్తాం. కానీ రియల్ ఎస్టేట్ సంస్థలకు మీరు ఎందుకు రూ.1, 50 పైసలకే భూములు కేటాయిస్తున్నారు. ఇందులో ఉన్న మీ స్వలాభం ఏమిటి? ఎందుకు ఈ పెద్ద కంపెనీల పేరిట ఈ రకమైన భూపందేరాలు చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సత్వా గ్రూపు, కపిల్ గ్రూపు అని రకరకాల పేర్లతో రూ.20, రూ.25 కోట్ల ఖరీదు చేసే భూములను కేవలం రూ.50 లక్షలు, రూ.1 కోటికి కేటాయిస్తుంటే.. దీని వెనుక ఉన్న మీ లాలూచీ ఏమిటి? ఇవే గ్రూపులకు పక్కనున్న తెలంగాణా, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తుంటే.. మనం కూడా ఇస్తున్నామని చెప్పడంలో ఓ అర్థం ఉంటుంది. ప్రజలు కూడా అంగీకరిస్తారు. కానీ ఇవే సంస్థలు పక్కరాష్ట్ర ప్రభుత్వాలు భూములుకు వేలం నిర్వహిస్తే.. రూ.100, రూ.150 కోట్లకు భూములు కొంటుంటే.. ఇక్కడ ఎందుకు ఇంత తక్కువ ధరకు ఇస్తున్నారు? అవేవీ ఐటీ సంస్థలు కావే? అవన్నీ రియల్ ఎస్టేట్ సంస్థలు. వాటికి రూ.1, 50 పైసలకే ఎలా భూములు కట్టబెడతారు? విశాఖలో ఉన్న ప్రభుత్వ భూములే తక్కువ, ఇక్కడున్న ప్రతి సెంటు భూమీ విలువైనది, దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ ఈ మధ్య కాలంలో ప్రభుత్వం 400-500 ఎకరాల భూములి కట్టబెట్టింది. ఏదీ కూడా మార్కెట్ లో ఎకరా రూ.10 నుంచి రూ.20 కోట్లు తక్కువ లేని భూములను రూ.1, 50 పైసలకే కట్టబెడుతున్నారు. ప్రజలకు, ప్రభుత్వ ఆస్తులకు కస్టోడియన్ గా ఉండాల్సిన ప్రభుత్వం .. కంచే చేను మేసిన చందంగా వ్యవహరిస్తుంటే ఈ ప్రభుత్వం ఎందుకు?

### రియల్ ఎస్టేట్ సంస్థలకూ దోపిడీ...

ఈ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు చూస్తే... సత్వా, కపిల్ సంస్థలకిచ్చిన భూముల్లో 50 శాతం రెసిడెన్షియల్ కింద వాడుకోవాలని జీవో ఇచ్చారు. అంటే విల్లాలు, ఆపార్టమెంట్లు కట్టుకోవాలని జీవో ఇచ్చారు. విల్లాలు, అపార్ట్ మెంట్లు కట్టుకుంటే ఉద్యోగాల కల్పన జరుగుతుందా? భూములను తక్కువకే కట్టబెట్టడంతో పాటు వారి నిర్మాణఖర్చులో ఎస్ ఎఫ్ టి కి రూ.2వేల వరకు క్యాపిటల్ సబ్సిడీ ఇన్సెంటివ్ గా ఇస్తామని చెబుతున్నారు. భూములు చౌకగా ఇవ్వడంతోపాటు వారు భవనాలు కట్టడానికి డబ్బులు కూడా ప్రభుత్వం ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ప్రయోజనం ఏమిటి? పైగా కంపెనీలకు ఇచ్చిన జీవోల్లో మీరు మీకిచ్చిన లక్ష్యాలు సాధిస్తేనే రిజిస్టర్ చేస్తామని ఎక్కడా నిబంధన లేదు. సాధారణంగా ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వాలు భూమిలిచ్చిన తర్వాత... వారు ఏడాదో, రెండేళ్ల తర్వాతే మీ నిర్మాణాలు ఎందుకు పూర్తిచేయలేదు అని అడిగితే కోర్టులనాశ్రయిస్తున్నారు. అలా ఈ రాష్ట్రంలో ఏపీఐఐసీకి సంబంధించి 17వేల ఎకరాలు లీగల్ ఇష్యూష్ లో ఉన్నాయి. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఇవాళ భూములిచ్చిన సంస్థలు మార్కెట్ లేదన్న సాకుతో నిర్మాణాలు చేయకపోతే.. రెండేళ్ల తర్వాత మీరు నోటీసులిస్తే కోర్టుకు వెళతారు. అప్పుడు ఆ భూములన్నీ నిరుపయోగంగా పడి ఉంటాయి. ఎవరికీ ఉపయోగం లేదు.ఇవాళ లులూ మాల్ నే తీసుకుంటే 13.50 ఎకరాలు, 99 సంవత్సరాల లీజు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, రూ.250 కోట్లు ఇన్సెంటివ్స్ ఇచ్చినా.. 14 ఏళ్లుగా లులూ మాల్ విశాఖలో కడతామని చెబుతున్నారు. ఇదే లులూ మాల్ గుజరాత్ లో తమ మాల్స్ నిర్మాణం కోసం భూమి కొనుగోలు చేస్తుంది. ఏపీకి, గుజరాజ్ తి ఏంటి తేడా అని చూస్తే... అక్కడ చంద్రబాబు లేడు, ఇక్కడ చంద్రబాబు ఉన్నాడన్నదే తేడా. ఇదే లులూ సంస్థ హైదరాబాద్ లో అద్దెకు భవనాలు లీజుకు తీసుకుంటుంది. సొంత రాష్ట్రం కేరళలో కూడా భూములు కొంటుంది. ఇక్కడ మాత్రం చంద్రబాబు సంతర్పణ చేస్తారు. ఉచితంగా ఇవ్వడానికి చంద్రబాబు ఉన్నాడు కాబట్టి తీసుకుంటున్నారు. ఇదంతా కొడుకు పబ్లిసిటీ, ప్రమోషన్ కోసమే. ప్రభుత్వ పెయిడ్ ప్రచారాన్ని, తన కొడుకు ప్రమోషన్ కోసం వాడుకుంటున్న ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉండడం బాధాకరం.